**"ఈ లోకములో మీకు శ్రమ కలుగును అయినను ధైర్యము తెచ్చుకొనుడి"** ఈ మాటలు ప్రభువైన యేసుక్రీస్తు శిష్యులను ఆదరిస్తూ చెప్పారు. ప్రభువు జీవితాన్ని గమనిస్తే ఆయన ఎన్నో శ్రమలను అనుభవించినట్లు చూస్తాము. మానవ జీవితంలో కలిగే శ్రమలు భూమికి సత్తువనిచ్చే ఎరువులువంటివి. కాబట్టి శ్రమ కలిగినప్పుడు భయపడకూడదు. శ్రమల్లో ఉన్న విశ్వాసికి ప్రభువు తన శాంతిని వాగ్దానం చేశాడు. శ్రమల్లో మనకు నిజమైన ఆత్మీయ జ్ఞానము లభిస్తుంది. శ్రమలు విశ్వాసిని బలపరుస్తాయి, శ్రమలు మనలను దగ్గరగా చేరుస్తాయి.




ఈ పుస్తకాన్ని రచయిత సోదరి గ్రేస్ విజయగారు తన పెద్దకుమారుణ్ణి కోల్పోయిన పుట్టెడు దుఃఖములో వుండి కూడ సిద్ధపరచడం ఎంతో ప్రశంసనీయం.

**'బాధలు తప్పవు-ధైర్యము తెచ్చుకో'** అనే ఈ శ్రేష్ఠమైన ఆధ్యాత్మిక గ్రంథం శ్రీమతి గ్రేస్ విజయగారి మరో అద్భుత రచన.

క్రీస్తునందు ప్రియులు శ్రీ సుందరరావు గారు, శ్రీమతి గ్రేస్ విజయగారు ఆయా ప్రాంతాలు, సంఘాలు పర్యటిస్తూ ప్రభువు సేవలో సమయాన్ని వెచ్చిస్తున్నారు. శ్రీమతి గ్రేస్ విజయగారి కలం నుండి వెలువడిన పదకొండవ పుస్తకమిది.

పాప బంధకాలనుండి విడిపించబడిన ఒక వ్యక్తి ఇచ్చే సాక్ష్యం ఎంతో ప్రభావం కలిగి వుంటుంది. బాప్తీస్మమిచ్చు యోహాను గూర్చి చెబుతూ ప్రభువు ఇలా అన్నాడు – అతడు సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చెను. నేను మనుష్యుల వలన సాక్ష్యమంగీకరించను గాని మీరు రక్షింపబడవలెనని ఈ మాటలు చెబుతున్నాను. ఒక వ్యక్తిని మనం అతనితో వాదము పెట్టుకోవడం వలన రక్షించలేము గాని సాక్ష్యమిచ్చుట వలన రక్షించగలం. ఈ పుస్తకము వ్రాయబడిన సాక్ష్యాలు చదువుతుండగా మీరూ సాక్ష్యమిచ్చుటకు ప్రేరేపించబడతారు.

ఈ పుస్తకం అనేకులకు రక్షణార్థముగా ప్రభువు చేయాలని ప్రార్థిస్తున్నాను. రచయిత సోదరి గ్రేస్ విజయగారి కలంనుడి మరెన్నో అద్భుత రచనలు వెలువడాలని ప్రార్థిద్దాం. దైవాశీస్సులు

**డా॥ దేవసహాయం దండల**
ఎడిటర్, స్పందన
విజయవాడ

# బాధలు తప్పవు ధైర్యము తెచ్చుకో!



శ్రీమతి బార్బరా జాన్సన్ (అమెరికా)



అద్భుత దేవుని పాదాల చెంత చేరిన
అతి ప్రియమైన నా ప్రథమ పుత్రుడు డేవిడ్ రవికుమార్
జ్ఞాపకాలలో... శ్రీమతి గ్రేస్ విజయ



శ్రీమతి కొప్పల సుశీలక్క
ప్రథమ వర్ధంతి సందర్భంగా

# బాధలు తప్పవు
# ధైర్యముగా జీవించు

రచయిత:

**శ్రీమతి బార్బరా జాన్సన్**
అమెరికా

సేకరణ

**శ్రీమతి గ్రేస్ విజయ టి.యస్.**

# Badalu tappavu Dhairyanga Jeevinchu

by
Mrs. Barbara Johnson

Transilated into Telugu by
Mrs. Grace Vijaya Ts
email : gantagrace@gmail.com

For Copies
Philips Publications,
D.No.47-2-7, Lourdu nagar,
Gunadala,
Vijayawada - 520 004.

Spandana Spiritual Monthly Magazine,
E.S.I.Hospital Road,
Gunadala,
Vijayawada - 520 004.

Printed at
Spandana Offset Printers,
Vijayawada 2, Ph 2430148

# విషయసూచిక


అశృతాంజలి.

అంకితము

1. ముందు మాట   కృతజ్ఞతలు
2. మంచి మాట (శ్రీ రవీంద్రగారు)
3. మంచిమాటలు
   (అన్నయ్య డాక్టరు డేవిడ్ చిగురుపాటి గారు)
4. మాటకు పాట నిచ్చిన          జాన్ బిల్ మోరియా రాపాక
5. డాక్టరు సుశీల రచించిన మొదటి మూడు పాటలు
6. డా॥ యస్.సుశీల గారు స్వహస్తాలతో వ్రాసిన చివరిపాట
7. నా మనస్సులో మాట
8. బాధలు తప్పవు ధైర్యం తెచ్చుకో
   బార్బరా జాన్సన్ గారి పుస్తకంలో ముఖ్యంశాలు



# అశృతాంజలి - అంకితము

నాకు అత్యంత ప్రీతి పాత్రురాలుగా ఆత్మీయత నందించిన డాక్టరు సుశీలక్క ప్రత్యేక తలాంతులు దేవుని నుండి పొంది క్రీస్తును సేవించిన ధన్య జీవి. నా హృదయాంత రంగాల్లో దాగిన ప్రేమనంతా కలబోసి కన్నీటితో ఈ పుస్తకాన్ని అంకిత మిస్తున్నాను. అక్కతో జ్ఞాపకాలన్నీ నిత్యమూ వెన్నంటి వున్నాయి.

నా అనామక పుస్తకాల ద్వారా ప్రతి అక్షర సత్యాన్ని అవగాహన చేసికొనేది. నాకు కావలసిన ప్రోత్సాహమును స్ఫూర్తి నిచ్చి ప్రశంసించేది. నాకు అక్కతో గల అతి సన్నిహిత సాహచర్యము చాలా గుప్తంగా దాగివుండగా నేడు ఈ ముఖ్యభావాలు కృతజ్ఞతగా తెల్పుచూ, ఆమె సంతానము సర్వదా సుఖ శాంతులతో వర్ధిల్లాలని నా దేవుని ప్రార్థిస్తూ

మీ సోదరి

**విజయ**

# అంకితము

**మొదటి స్థానంలో డాక్టరు సుశీల కొప్పల అంకింతం**

**రెండవ స్థానంలో ప్రథమ వర్ధింతి సందర్భంగా అంకితం చేస్తున్నాము**

**కన్నీటిలోయలో కష్టాలలో కీర్తించి పాడిన గొప్ప తల్లి**

**బార్బారా జాన్‌సన్    గార్కి**

**అట్టి తల్లులకు ప్రేమతో ఈ పుస్తకాన్ని అంకితము చేస్తున్నాను. తల్లి అనగా...**

M, Messenger relying God's word

O, Out pouring genuine love

T, Trust in God

H, Heart set on things above

E, Earthly Saint

R, Restore of the way word

**తల్లి దేవుని వాక్యాధారంగా సందేశాలందించునది.**

**అజేయమైన ప్రేమ పొంగిపొరలేలా ప్రేమించ గల్గినది.**

**దేవునిపై అచంచల నమ్మకము కలది.**

**దేవునిపై ధ్యానమున్న హృదయము గలది.**

**భూలోకంలో పవిత్ర దైవదూత, సమానురాలు.**

**దారితప్ప బిడ్డలను సంరక్షించేది తల్లి.**

శ్రమలో నున్న తల్లులందరికీ అభినందనలు, దైవాశీస్సులు నిరంతరం



# ముందు మాట

ప్రభువు నామంలో మీకు నా శుభములు. డాక్టరు సుశీల అక్కయ్య అకాల మరణము ద్వారా నా బాల్యము నుండి ఆమెలో బంధువుగా అనుబంధమంతా సినిమా రీళ్ల వలె నా ముందుండి కలత కల్గించసాగింది. ఆమెను గూర్చిన ఉత్తమ భావాలు పుస్తక రూపంలో తెలియ చేస్తూ ఆ జ్ఞాపకాలు ద్వారా నా గుండెల్లో బెంగ, గుబులు తీర్చు కొనే తపనలోనే నీ ముందు మాట నా హృదయాంత రంగ లోతుల్లో నుండి ఊరే జ్ఞాపకాల పరంపరను మీ ముందుంచుకో గల్గుట ప్రభువు కృపగా స్తుతిస్తున్నారు.

అక్కయ్య జన్మించింది 1943లో కాగా మా స్వంత అక్క డాక్టరు వసంత 1941లో జన్మించింది. నేను 1945లో జన్మించాను. మా అక్క, సుశీలక్క గుంటూరు మెడికల్ కాలేజీలో చదివే రోజుల్లో ప్రాణ స్నేహితులుగా వుండేవారు.

డాక్టరు దేవిడ్ చిగురుపాటి అన్నయ్య సుశీలక్క తమ్ముడు కుమార్ ముగ్గురు వైద్య వృత్తిలో గణనీయమైన గుర్తింపుగల వారిగా దేవుడు దీవించారు. చెల్లెలు కుమారి ఆప్యాయత పంచేది కేవలము వారి తల్లిదండ్రులైన శ్రీ ప్రేమనందము గారు, శ్రీమతి సంతోషమ్మ గారి, అచంచల విశ్వాసముగా నేను నమ్ముతాను. నా విద్యా భ్యాసము గుంటూరు ఎ.సి. కాలేజి గనుక వీరి కుటుంబంలో అతి సన్నిహిత అనుబంధముండ ేది. మా అమ్మ పేరు సంతోషమ్మ. శ్రీ కాలిభాస్కరు గారి తల్లి సౌధామణి గారు వీరు ముగ్గురు కొల్లేరు ప్రాంతీయులు. ఒకే హాస్టల్‌లో చదివారని చెప్తారు.

వీరి మాటలు పాటలు తినే కూరల రుచులు ఒకే రీతిగా వుండేవని మేము బంధువులుగా ముచ్చటగా ముచ్చటించుకొని ఆనందిస్తాము.

కాలేజీలో చదివే రోజుల్లో ఆమె దర్జా, ఠీవి, ఆ గంభీరమైన చిరు మందహాసం, నా కింకా గుర్తు. మా అక్కయ్య వసంతక్కను హాస్టలులో దర్శించిన రోజుల్లో వారి మెస్ డైయినింగు హాలులో నా ప్రక్కనే కూర్చుని సిగ్గు బిడియంతో

డాక్టర్ల మధ్య తిరుగుటకు జంకేదాన్ని. నన్ను చాలా ధైర్య పర్చి ప్రేమగా చూచేది.

సుశీలక్క గొప్ప ప్రతిభ గల డాక్టరు. అవివాహితగా నుండగా అమెరికన్స్ ఆస్పత్రిలో కొన్ని సంవత్సరాలు పని చేశారు. విజయవాడలో అతిపెద్ద ఆస్పత్రి. డాక్టర్ల క్వార్టర్సులో ఒంటరిగా వుండేది. నేను పెండ్లయిన తరువాత పెద్దబ్బాయి, రవి, కుమార్తె బ్యూలా, అక్క చేతుల మీదుగా సిజేరియన్ ఆపరేషన్ చేయునప్పుడు ప్రముఖ సర్జన్ డాక్టరు భర్గాల్ గారికి అసిస్ట్ చేస్తూ నా బిడ్డల్ని పై విధముగా స్పర్శించిన మాతృమూర్తి. ఈ అనుభవాన్ని బట్టి పదే పదే అక్కను పొగిడేదాన్ని.

సుశీలక్కతో వైద్య వృత్తి చేసిన డాక్టర్లంతా అక్కయ్య వివాహం ద్వారా ఆస్పత్రి వదిలినప్పుడు చాలా విచారించారు. నేను ఆస్పత్రి దర్శించిన వెంటనే ఆమె క్షేమము గూర్చి ఆత్రంగా తపనతో అడిగేవారు.

డాక్టరు సుశీల గడ్డు రోగాలతో వచ్చిన వారి వ్యాధులను అల్లంత దూరంలో నడిచి వస్తుండగానే ఆ రోగం పేరు చెప్పగల్గిన ప్రతిభ ఆమెకే దక్కిందని ప్రశంసించుటను బట్టి నేనెంతో సంతోష పడేదాన్ని. సుశీలక్క ప్రేమనిండిన హృదయముతో నన్ను నా బిడ్డలను చాలా ప్రేమించి మా యిల్లు దర్శించి చిన్న చొక్కాలు బహూకరించి ఆ రోజుల్లో నా బాధల్లో చాలా ధైర్యం చెప్పి ఆదరించేది. ఇక అక్కయ్య అమెరికా చేరడం మాకు కొన్ని సంవత్సరాలుగా అనుబంధాలన్ని కరువయ్యాయి. మా డాక్టరు అక్క వసంతమ్మ అమెరికా రెండుసార్లు దర్శించగా సుశీలక్కతో చాలాకాలం గడిపి తీయని జ్ఞాపకాలను నా అక్క తెల్పగా నేను చాలా ఆనందించాను. అక్కను చూడాలని తపించే దాన్ని. దేవుని కృప ఎంత గొప్పది. నేను నా బిడ్డలు ముగ్గురు అమెరికా ప్రవేశించుట ద్వారా మా బంధుత్వం తిరిగి ఆప్యాయతలు పునరావృత్త మయ్యాయి. డాక్టర్ దేవిడ్ చిగురుపాటి అన్నయ్య చాలా మౌనంగా సౌమ్యంగా వంచిన తల ఎత్తని అన్నయ్యగా నాకు తెలుసు. కానీ ప్రభువు ఆయనలో ప్రతిభను వెలికి తెచ్చి, గ్లోబాల్ సేవలలో గొప్ప గుర్తింపులో దైవ సేవ చేయుట చూచి ఆశ్చర్య పడ్డాను.

సుశీలక్కను చెల్లి కుమారి పిట్టాను ఫ్యామిలో కాన్ఫరెన్సు సమయాల్లో పదే పదే గత జ్ఞాపకాలను నెమరు వేసి కుంటూ ఆనందించే వారం.

ఇక అక్కయ్యలో రచనాశైలి తుఫానులా చెలరేగింది. ఫ్యామిలీ కాన్ఫరెన్సు థీమ్ సాంగ్స్ వ్రాసి పదానికి అర్ధము బోధించి పరవశించేవారు.

నా పుస్తకాలు చదివి ప్రతి లైనులో వ్రాయబడిన గూఢర్ధాలన్నీ సంప్రదించు నేర్పును బట్టి, ఎంతో ఆశ్చర్య పడేదాన్ని. నా మొదటి బుక్‌లో క్రీస్తు సాక్ష్యము అక్కను చాలా ఆకర్షించింది.

నేను సాత్వీకుడను. నా దగ్గర నేర్చుకోండి. క్రీస్తు యేసుకు కలిగిన ఈ మనస్సు మాట నచ్చింది. నా పుస్తకాలకు ఆర్ధికంగా తన వంతు స్వల్ప సొమ్ము అందించి నన్ను ప్రోత్సహించేవారు. వారు నా పనుల్లో చూపిన వివిధ రూపాల ప్రేమ మరువలేను.

గత సంవత్సరము క్యాన్సరు వ్యాధిగా నిర్ధారణ చేయని రోజుల్లో అమ్మా విజ్జీ, నాకు చాలా నీసరంగా వుంటుంది కీళ్లవాతం ఆరంభమయిందని తెలుస్తుంది. నిన్ను కలసి హత్తు కొని నీవు ఇండియా వెళ్తున్నావని వీడ్కోలు చెప్తూ, నీకు గిఫ్ట యివ్వాలని ఆశ వుందిరా అని విచారాన్ని వ్యక్తం చేశారు. తీరా నేను ఇండియా చేరిన కోద్ది రోజుల్లో మంచము పాలయ్యారు. చాలా దుఃఖించాను. తెలిసి వచ్చాక దర్శించాను.

నీరసంగా నున్న స్థితిలో చూచాక కన్నీరు ఆగలేదు. ఆమె కుమార్తె ఏడ్వవద్దు ఆంటీ. అమ్మ బ్రతుకుతారు. అంటూ దేవిడన్నయ్య సుశీలక్క భర్త, బిడ్డలతో రోజూ మంచి వాక్యం ద్వారా ప్రార్ధన చేసేవారు.

అక్కా, ప్రార్ధన చేయనా అని అడిగాను. విజ్జీ, చిన్న ప్రార్ధన చేయి, ఈ మాట చెప్తూ, అల్లరిగా నవ్వింది. చాలా హాస్య ధోరణిలో మంచి జోకులు వేస్తూ మాట్లాడుట నేర్చుకుంది. అన్నయ్యతో అక్కకు ఎంత తీయని అనుబంధం వుండేది. రోజు కోకసారయినా పలుకరిస్తూ అన్యయ్య కార్యక్రమాలన్నీ గమనించేది. నాతో చెప్పుకుంటూ సరదా పడేది.

కొన్నిసార్లు కొన్ని జంతువులు కలలోకి వచ్చాయి అని నాతో చెప్పగా ప్రభువు అందించిన అవగాహనలో వాక్యాధారంగా కలను వివరించాను. అవాక్కయిన అక్కయ్య, అన్నయ్యకు చెల్లి కుమారికి, స్నేహితులకు ఆ కల నెరవేర్పు చెప్పింది. ఆత్మీయులను చాలా ఎదిగి పోయి గొప్ప అర్ధవంతమైన భావాలు పాటలతో నింపింది

అక్కా, నా రచనలు 5 పుస్తకాలు బదులు నీ పాట ఒక్కటి. చాలు గొప్ప గుర్తింపు జనాదరణ పొందే గొప్ప భావయుక్తమైన భావాలు, చదవరులలో ఆసక్తి ఆలోచనా రేపుతున్నాయి అని ప్రశంసించేదాన్ని.

డేవిడ్ అన్నయ్య వ్రాసిన మాటలు యింపుగా నుండగా, బిల్‌మోరియా గారి ప్రశంసలు నాకు చాలా నచ్చాయి. అందుకే నేను యీ పుస్తకంలో మరలా ముద్రించే సాహసం చేస్తున్నాను.

మొదటి పాటలో అక్కయ్య హృదయాలలో క్రీస్తు పలు కృతజ్ఞతలతో నిండినవై ఏ రకంగా స్తుతించ గలను అనే భావం వ్యక్తం చేశాను. అనుదినం అనుక్షణం ఆరాధన చేయాలని నేర్పించారు నీవున్న చోటుననే ఫలించాలని హెచ్చరిస్తున్నారు. ప్రతిపదం తేలికగా ఓపిగ్గా చదివి ధ్యానించాలని నా విన్నపం.

రెండవ పాట ద్వారా ఇచ్చిన అమూల్య సందేశమేమనగా ప్రతి దినము దేవుడిచ్చిన బహుమానమే. తోట్రిల్లు నపుడు దారి చూపు దీపమైన క్రీస్తే మన వెలుగుగా గుర్తించాలన్నారు. మూడవ పాట అక్కకు చాలా చాలా యిష్టం. నేను అక్కను స్వయంగా కోరి 3సార్లు పాట పాడించుకొని విని, ప్రతి పదాన్ని ప్రశంసించే అక్క పరవశించేది. నీకు బరువైన బెంగగల గుండెతో కన్నీటి లోయలో శాంతి లోపించిన సమయాల్లో దేవుని మెల్లని స్వరం విన్పించి, బాష్ప బింధువులు తుడిచే క్రీస్తు దు:ఖం నిట్టూర్పు విసిగి పోవు ధన్యత నిస్తారు. సుమా అని అభయము చెప్పి, గొప్ప సాక్ష్యము దాగి వుందని నమ్మాను. ఎంత గొప్ప భావయుక్తమైన మాటల్ని ఒక డాక్టరుగా అతి సున్నిత కవిత్వ భావాలున్న సుశీలక్క చిరస్మరణీయురాలు. అమర జీవి. ఆమె హృదయం వనంతో పోల్చింది. ఆత్మీయ కుసుమాలు విరబూయాలని సుగంధమనే నీతిక్రియలు మనలో వుండాలని గొప్ప సందేశముంది అక్క ప్రవక్త వలె తన మరణాన్ని ముందుగా దేవుడు నిర్ణయించి తనలో సలికించిన మా యిల్లు పరలోక ధ్యానం యిమిడి వుంది ఎంత గొప్ప మాట.

పరలోక వారసత్వం దక్కనీయి. నిజమే అక్కతో పాటు ప్రతి విశ్వాసి ఆవేదన నివేదన కావాలి. విశ్వసించెడి వారిని పరము చేరుస్తావని దేవుని పట్ల ప్రగాఢ విశ్వాసం కలిగిన సాక్ష్యము అతి సున్నితంగా వివరించారు అది గుర్తించాలి.

సరిగ్గా గమనిస్తే అక్క వ్రాతలో ఎంత పొందిక అందముంది. నా జీవితంలో

అక్క వలె వ్రాయలేను. చివరి పాటలో ఆత్మల భారం కలిగి ప్రతి విశ్వాసి కృషి చేయాలన్న తపనతో హెచ్చరిక దాగి వుంది. విరిగి నలిగిన హృదయం కావాలన్నారు. చివరిగా సుశీలక్క సందేశముతో నీ జీవితంలో దైవ పాత్ర గ్రహించి, సాగించు నీ యాత్ర నీ పాత్ర సరిగా వహించు అహ. ఎంత మధురమైన తీయని యతి ప్రాస, మాటల పొందిక గ్రహించారా. యింత గొప్ప కవిత్వ భావాలున్న డాక్టరును చూచారా నిజముగా అక్క దేవుని వరపుత్రిక. ధన్య జీవి. సుశీలక్కను నేను మరువలేను. అక్కను ప్రేమించిన వారందరినీ దేవుడు దీవించాలని ప్రార్థిస్తూ అక్క పిలిచే.

## కృతజ్ఞతలు

ప్రభువు కొరకు నేను రాస్తున్న పుస్తకాలలోని భావాన్ని గుర్తించి ప్రోత్సాహమిస్తున్న గౌరవనీయులైన సహోదరుడు శ్రీ రవీంద్రగార్కి కృతజ్ఞతలు.

ఈ పుస్తకానికి మంచి మాట వ్రాయుటకు సంతోషముతో అంగీకరించారు. వీరికుటుంబము మాపై చూపు ప్రేమ మరువలేనిది. ఆమెరికాలో డేవిడ్ అన్నయ్యగారు, కాలి భాస్కర్ అన్నయ్యగారు వారి సతీమణి గారు, చెల్లి లలితగారు, రత్న, స్నేహితులు కనకవల్లి గారు గ్రేసక్కగారు సుశీలక్కపై చూపిన ప్రేమ మరువలేము. డేవిడ్ అన్నయ్య వ్రాసిన మాటలు ముత్యాల మూటలు వారికి నా నిండు కృతజ్ఞతలు.

w w w .uecf . net ద్వారా నా పుస్తకాలను పరిచయం చేసి నా కెంతో ప్రోత్సాహాన్నిచ్చిన సభ్యులకు నా కృతజ్ఞతలు. నా ఈ పుస్తక ముద్రణకు సహకరించిన దండల సోదరులకు ముఖ్యంగా ఎఫ్రాయిము గారు, వారి సతీమణి పుష్ప గార్లకు నా కృతజ్ఞతలు. నా కుడిభుజంగా సేవలో సహకరిస్తున్న కుమార్తె యస్.కె. ఇవాంజిలిన్ (యస్.కె. మస్తాన్‌బి) కు కృతజ్ఞతలు.

ఈ పుస్తకముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందించిన నా ఏకైక కుమార్తె బ్యూలా కుటుంబమునకు. డి.ఆర్. ప్రభాకర్ మరియు వారి కుమార్తె హవీలాకు నా కృతజ్ఞతలు. అన్నింటికన్నా మిన్నగా నా ప్రభువు నా ఈ పుస్తకపరిచర్యకు స్ఫూర్తినిచ్చి నడిపిస్తున్న రీతిని బట్టి వినయముగా ఆయన పాదములకు నమస్కరిస్తూ

సదా ఆయన సేవలో

**(గ్రేస్‌విజయ)**



# మంచిమాట

ఈ పుస్తక విడుదల సందర్భముగా శ్రీమతి గ్రేస్ విజయగార్కి నా అభినందనలు. ఇది చాలా వ్యయప్రయాస, ఓర్పులతో కూడినది. మరియు ఎన్నో శ్రమలు, శోదనలు, వేదనలు సహితం లెక్కచేయక నిస్వార్థముగా ఈ పని చేయుచున్నారు. క్రీస్తు ప్రేమ ఒకరిలో నున్న యెడల ఇతరులకు ఆ ప్రేమను పంచుటకై ఎంత మూల్యమైనా చెల్లిస్తారు. నిజవిశ్వాసులు ఒక వెలుగు కలిగియుందురు. వారు ఆ వెలుగులో ప్రకాశిస్తూ ఇతరులను వెలిగిస్తారు. గ్రేస్ విజయగారు ఈ కోవకు చెందిన వారనుటలో సందేహంలేదు.

దేవుడు చేసిన సృష్టిలో ఈ భూమిపై చేసిన అద్భుతములలో కెల్లా అద్భుతమైనది. ఆశ్చర్యమైనది మానవుడె. మరి ఈ మానవులలో విజయులు ఎవరు? దేవుని అన్వేషించి కనుగొని, ఆయన మార్గములో నడచుచు ఆయనతో సంబంధము కలవారే. నరుడు ఎంత ఘనత వహించిననూ నిలువజాలడు అని వ్రాయబడినట్లు ఈ లోకంలో ఒకడు ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించి దేవుని నెరుగ కుంటే వ్యర్థమే.

ఒకరు దేవుని కనుగొనినచో అట్టివారి సాక్ష్యము సత్యాన్వేషణలో ఉన్నవారికి ఎంతో ఉపయోగకరం, ప్రేరణ. అటువంటి సాక్ష్యములు లెక్కలేనని ప్రచురించి ప్రపంచ మంతట నున్న తెలుగు విశ్వాసుకు అందిస్తున్నారు. సమాజములో వివిధ వర్గములకు చెందిన వ్యక్తులు వేము క్రీస్తును కనుగొని ఆయనకు సమర్పించుకున్నామని సాక్ష్యము చెప్పుట అంత తేలికైన విషయమా ? ఇదివరకు క్రీస్తును గూర్చి తెలియని వారు సత్యమును గ్రహించి ఎన్ని శ్రమలైనా సహించి ఆయన మార్గములో ఉన్నామని చెప్పే సాక్ష్యం, క్రీస్తు నెరిగి యున్నామని చెప్పి ఆయన

మార్గములో లేని వారికి చెంపపెట్టు అయితే క్రీస్తును గూర్చి తెలియని వారికి ఒక ప్రేరణ.

శిష్యుడు యెహోను దర్శనములో పరలోక పెద్దలు క్రీస్తులో "నీవు వధింపబడిన వాడవై, నీ రక్తమిచ్చి ప్రతిజాతిలోను, ఆయా భాషలు మాటలాడు వారిలోను, ప్రతిజనము లోను దేవుని కొరకు ప్రజలను కొన్నావు". ఎంత అద్భుతమైన మాటలు రెండువేల సం॥ల క్రితం వ్రాయబడిన వాక్యం ఎలా నెరవేరుతుందో మనం కనులారా చూస్తున్నాము. గ్రేస్ విజయగారి సాక్షులు కూడా ప్రపంచవ్యాప్తంగా వివిధ భాషలు మాట్లాడే వారే. క్రీస్తుకు ఈ లోకంలో ఒక మతం లేదు గాని ఒక సంఘం ఉంది. ఆ సంఘమునకు రక్త, మాంస వారసత్వం లేదు గాని ఆత్మలో ఆయనను ఎరిగినవారే ఆయన వారసులు.

నేను కూడా 2008 సం॥లో వారి పుస్తకములు నెట్‌లో చదివి ప్రభావితుడనై రచయితతో పరిచయం చేసుకున్నాను. యు.యి.సి.యఫ్ వారికి ధన్యవాదములు. దేవుని నామమునకు మహిమ కల్గునుగాక. ఆమెన్.

క్రీస్తు ప్రేమతో



## డా॥ సుశీల అన్నయ్యగారు

## డాక్టర్ చిగురుపాటి గారి మంచిమాటలు

క్రీస్తునందు ప్రియులారా ! తండ్రియైన దేవుని నుండియు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు నుండియు కృప, కనికరము, సమాధానము మీకు కలుగును గాక !

నా సహోదరియైన డా॥ సుశీల ప్రేమచంద్ర కొప్పుల గారిని గూర్చియు తను రచించిన క్రైస్తవ భక్తి గీతాలకు పరిచయ వాక్కులు నేను వ్రాయడం ధన్యతగా భావిస్తున్నాను. బాల్యం నుండి చదువులోను, ఆటపాట లలోను, చిత్ర లేఖనం లోను ఎంతో ప్రావీణ్యము సంపాదించింది. అమెరికా దేశంలో ప్రఖ్యాతిగాంచిన హాస్పిటల్స్‌లో పనిచేసి నిపుణురాలైన వైద్యురాలిగా పేరుపొందింది. ముఖ్యంగా తెలుగుభాష యందు తనకున్న మక్కువను బట్టి చక్కని భావంతో నిండిన ఆధ్యాత్మికమైన సత్యాలతో క్రైస్తవ భక్తి గీతాలను రచించడం గొప్ప విషయం.

1994 నుండి నేను అమెరికా దేశములో క్రైస్తవ కుటుంబ సదస్సులు నిర్వహిస్తున్న సందర్భంలో అనేక సదస్సులకు ముఖ్యాంశముపై వ్రాసిన పాటలకు సహో జాన్ బిల్ మోరియా గారు స్వరకల్పన చేసి సదస్సులలో పాడుట ద్వారా మరియు ప్రతి ఆదివారం ఉదయం 7గం॥ నుండి 7.30 వరకు వస్తున్న ఇండియాలోని శుభవార్త టి.వి. ఛానల్లో " యేసు గానలహరి " అనే సువార్త సంగీత కార్యక్రమంలో ప్రసారం చేసారు. దేవునికి మహిమ. ప్రభువు పరిచర్యలో చెల్లి నాకెంతో సహాయకరంగా వుండేది. ఎంతో ఉదారస్వభావంతో ఆర్థికంగా సేవను బలపరిచేది. నేను నా కుటుంబం తాను విడిచి వెళ్ళిన తన భర్త రవి, పిల్లలు శ్యామ్ మరియు షారోను తనులేని లోటును కలిగి యున్నాము, కానీ తన మధురస్మృతులు ఎల్లప్పుడు మా జీవితాలలో వుంటూ ప్రేరణ గా వున్నవి.

తన జీవితంలో జరిగిన కొన్ని సంఘటనలు మీకు తెలియ చేయాలి. 5 సం॥రముల వయసు వున్నప్పుడు కొందరు పోకిరి పిల్లలు ఒక నీటి మడుగు యొద్ద నుండగా మా చెల్లిని అందులో త్రోసి వేశారు. అదే సమయంలో నేను అటు వెళ్తూ చూసాను దేవుని కృపన బట్టి నీటిమడుగులో పడిన తనను రక్షించ గలిగాను. ఇలా

ఎన్నో అద్భుతాలు తన జీవితంలో ప్రభువు చేశారు. తను వ్రాసిన ప్రతిపాట ఆత్మీయ సందేశముతో నిండి, అందమైన భాష, రమ్యమైన పదజాలము కలిగి వుంటాయి. నిస్సందేహంగా దేవుని చేత ప్రేరేపింపబడిన పాటలుగా నిలిచి యున్నవి. దేవునికి ప్రధమ స్థానం ఇస్తూ సంపూర్ణ సేవ చేయాలని ఆశిస్తువుండేది. కాని మధ్యలోనే దేవుడు తన యొద్దకు చేర్చు కొనుటకు యిష్టపడి తీసుకున్నాడు.

క్యాన్సర్ వ్యాధి పీడుతులైన చిన్న బిడ్డలకు చికిత్స చేస్తూ వుండేది. కానీ అదే వ్యాధి సోకి మరణిస్తాదని తలంచలేదు. అమెరికా దేశపు సాంవత్సరిక కృతజ్ఞతా దినోత్సవం నవంబర్ 25 తేది 11. 2010న అరుణోదయ వేళ దేవుని సన్నిధికి చేర్చబడి యున్నది. అరుణోదయపు అర్పణలు అను ఒక పాట వ్రాసి దేవునికి నైవేద్యంలో తన్నుతాను అర్పించు కొన్నట్లుగానే తను ప్రభువు చెంత చేరినది. దేవుని కార్యములు ఎంత అద్భుతంగా కృతజ్ఞతార్పణగా పరిగణింపబడు దినమున తన జీవితమే ప్రభువుకు ఒక అర్పణగా యున్నది. మాకెంతో ధన్యత. మా తలంపులకు అందక పోయిన తను ఇప్పుడు ప్రభుసన్నిధిలో మా పక్షమున విజ్ఞాపన చేస్తున్నదని నమ్ముచున్నాము. తను మంచి పోరాటం పోరాడింది, తన పరుగు తుదముట్టించుకొని తన విశ్వాసము కాపాడుకొని నీతి కిరీటం పొంది యున్నదని నమ్ము చున్నాము.

మన యొక్క శుభప్రదమైన నిరీక్షణను బట్టి నూతన జన్మ అనుభవము కలిగిన విశ్వాసులందరు ప్రభు సన్నిధిని బట్టి దేవునికి మహిమ కలుగును గాక! కానీ మన సంగతి ఏమిటి ? హెబ్రి 12:1 ప్రకారము " ఇంత గొప్ప సాక్షి సమూహము మేఘమువలె మనలనా వరించి యున్నందున ప్రతి భారమును సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసు వైపు చూచుచు మన యొదుట వుంచబడిన పందెపు రంగములో ఓపికతో పరుగెత్తుదము " అందుచేత మనము నమ్మకముగా వుండవలయును. దేవుడు మిమ్మును దీవించును గాక।

ప్రియమైన సూసీ, నీవంటే నాకెంతో ప్రేమ. నీవు లేని లోటు నాకెంతో వున్నది. కానీ ఒక దినమున ప్రభువు సన్నిధిలో చేరి ఎప్పుడు ఎడబాయని రీతిగా మనముండెదము నీ జీవితము నీ సాక్ష్యమును బట్టి దేవునికి కృతజ్ఞతలు. దేవునికి మహిమ కలుగును గాక! ఆయన గొప్పకార్యములు చేసి యున్నాడు.

# ఒక్కమాట



డా॥ సుశీల కొప్పుల గారు రచించిన సుందర సుమధుర సంకీర్తనలను వారి సహోదరులు డా ॥ దేవిడ్ చిగురుపాటి గారు, డా ॥ సుశీలగారు కలంతో వ్రాసిన పాట లన్నింటిని ప్రపంచ తెలుగు క్రైస్తవులకు “ కృతజ్ఞతాంజలి ” అనే టైటిల్‌తో సి.డి.గా ఎమ్.పి.3గా అందిస్తున్నారు. ఈ పాటలను వినండి, మీ సంఘాలలో నేర్పించండి. ప్రభువును మహిమ పర్చండి.

నా 40 సంవత్సరాల సుదీర్ఘ సువార్త గాన పరిచర్యలో ప్రఖ్యాతిగాంచిన భక్తుల పాటలను – పేరెన్నిక గన్న క్రైస్తవ రచయితలు రచించిన పాటలకు స్వర కల్పన చేసి కెసెట్స్,సి.డి.లుగా చేసి క్రైస్తవుల కందించాను. కానీ డా॥ సుశీల కొప్పుల గారి రచనలు వైవిధ్యంగా వుంటాయి. అద్భుతమైన శైలి – రయముతో నిండిన పాట లు సరళమైన భాషతో అందరికి అర్ధమయ్యేలా పాటలు వ్రాయడం వీరి ప్రత్యేకత – అంతకు మించి పరిశుద్ధాత్మ ప్రేరణతో పాటలను వ్రాయడం, వీరు రచించిన పాటలకు నేను రాగాలు సమకూర్చి ప్రపంచ తెలుగు క్రైస్తవులకు అందించటం దేవుని మహాకృప.

వృత్తిరీత్యా “ డాక్టర్ గారు అయినప్పటికీ వారికి ప్రభువు అనుగ్రహించిన వరం దేవుని పాటలు వ్రాయడం. ఆ వరాన్ని వమ్ము చేయకుండా సమయం వెచ్చించి మంచి పాటలను మనకు అందించటం మనందరికీ ఆశీర్వాదకరం ” నాకు చాలా ఆలస్యంగా తెలిపిన వార్త డా॥ సుశీల గారు ప్రభువునందు నిద్రించారని చాలా దు:ఖించాను వెంటనే డా ॥ సుశీల గారు స్వహస్తాలతో నాకు వ్రాసి యిచ్చిన పాటలను రిఫర్ చేసాను. వాటిలో రెండు పాటలు రాగాలు కట్టకుండా వున్నవి. ఆ రెండు పాటలకు బాణీలు సమకూర్చి జూలైలో న్యూజెర్సీలో జరుగుచున్న 17వ సి.ఎఫ్.సి. సభల్లో డా ॥ సుశీల గారి జ్ఞాపకార్ధం విడుదల చేయడం దేవుని చిత్తంగా భావిస్తున్నాను. విడువ బడిన కుటుంబ సభ్యులందరికి ప్రభువు ఆదరణ దయ

– ప్రేమతో అన్నయ్య

## డా॥ కొప్పుల సుశీల గారు రచించిన మొదటి మూడు పాటలు

### పాట : 1

ప॥ కృతజ్ఞతార్పణ అర్పించెద
కొనియాడెద నిను కీర్తించెద
కొనియాడెద నిను కీర్తించెద అనుదినము
అనుక్షణము – ఆరాధింతును – అద్వితీయని ॥ కృతజ్ఞత ॥

1. నీవు చేసిన మేళ్ళకు – ఏమి నేనర్పింతును
హృదయమే నైవేధ్యముగా
నీ పాదముల చెంతనిడుదును
కొనియాడెద – నిను
కీర్తించెద – అనుదినము – అనుక్షణము
ఆరాధింతును – అద్వితీయుని ॥ కృతజ్ఞత ॥

2. నిన్న నేడు నిరతము – ఏకరీతిని కాచెడి
నజరేయుడ నా ప్రభుడా – నమస్కృతులనర్పింతును
కొనియాడెద – నినుకీర్తించెద
అనుదినము – అనుక్షణము
ఆరాధింతును – అద్వితీయుని ॥ కృతజ్ఞత ॥

### పాట – 2

ప॥ అత్యున్నత స్థలములలో – ఆశీనుడనైన ఓదేవా
అందుకొనుము మాస్తోత్రములు
అరుణోదయపు అర్పణలు ॥ అత్యున్నత ॥

1. పిల్లవాయువుల – చల్లని స్వరములు
పక్షుల కిలకిల రావములు
సెల ఏరుల గల గలలు – సర్వ సృష్టి నిను స్తుతించగ
అందుకొనుము మాస్తోత్రములు

అరుణోదయపు అర్పణలు ॥ అత్యున్నత ॥

2. నిశీధరాతిరి – నిద్రలోకాచి – మరియొక దినము
మా కొసగి నశింపక వసింప చేసిన
నిరతమైన నివాత్సల్యముకై
అందుకొనుము మాస్తోత్రములు
అరుణోదయపు అర్పణలు ॥ అత్యున్నత ॥

3. కలవరిపడి – కుడి ఎడమలకు – తొలగినప్పుడు
తృళ్ళిపడినప్పుడు – త్రోవ తెల్పెడి నాదముకై
పదములు నడిపించు దీపముకై
అందుకొనుము మాస్తోత్రములు
అరుణోదయపు అర్పణలు ॥ అత్యున్నత ॥

పాట – 3

ప॥ వనమాలివా ప్రభు వనమాలివా
విశ్వదాతవు విజేతవు వనిత మరియ తలపున
వనమాలివా – వనమాలివా ॥ వనమాలివా ॥

1. బరువైన హృదయము – భాష్పాల నయనము
కరువైన శాంతి – కలవరాల కలశము
తరుణిమణితలపున – వనమాలివా
స్వరము విన్పించి – శోకము మాన్పించినా
శ్రీ యేసువా – నీవు వనమాలివా ॥ వనమాలివా ॥

2. అలనాటి ఆరామపుమాలి – ఆనమీరి ఏదేను వదిలి
మనిగేను పాపంపుకడలి
అరుదెంచితివే అవనికి తరలి
అనర్థాల బ్రోవగ – కడపటి ఆదాముపై ॥ వనమాలివా ॥

3. నా హృదయ వనానికి వనమాలివై
ఆత్మీయ కుసుమాలు – విరబూయనీ
ఆధ్యాత్మిక సౌరభాలు వెదజల్లనీ
అవధులులేని – మీ ప్రేమలో నను నిలువనీ
పరలోక పౌరసత్వం నాకు దక్కనీ

## శ్రీమతి డాక్టర్ సుశీల కొప్పుల గారి స్వహస్తాలతో వ్రాసిన చివరి పాట

### ఇటువంటి సమయములో

**ఈ సమయములో ఇటువంటి సమయములో**
**తన వారిని తోటి వారిని రక్షించెడి తపన**
**దేవుని పరిచారిక ననే భావన**
**నలిగిన హృదయాలాపన నా .... నివేదన**

1. పట్టపు మహిషిగ ప్రభువెందుకు తనను నిలిపెనో
జాతిని రక్షింపగ జడియక నడిపించెనో
తన వారికి కలిగిన దుర్ఘటన
తనకు తానై చేయలేని ప్రతిఘటన
" ఈ సమయములో ఇటువంటి సమయములో
నలిగిన హృదయాలాపన నా ... నివేదన "

2. సిద్ధమనస్సు లేక ముగ్ధనై యున్నచో
ఆర్థించని దిశ నుండి బంధించును అభయమ్
అనంత ప్రేమమూర్తి, ఆశ్రిత నివాళికిన్
అశ్రద్ధ చేయుడెన్నడూ అద్వితీయ నాథుడు
" ఈ సమయములో ఇటువంటి సమయములో
నలిగిన హృదయాలాపన నా ... నివేదన "

3. వైర దేశమున నిరాకరించని నిర్మాత
ఒనరించిన అవందన భంగ పరచని దేశ
వాక్కు గైకొనిన వారిని విడువని విచుడు
రద్దు చేయుము ఊర్విలో పూర్వీకులతో పల్కిన మాట
" ఈ సమయములో ఇటువంటి సమయములో
నలిగిన హృదయాలాపన నా ... నివేదన "
పర్షియ భూపతి ప్రియసతి ఎస్తేర్ రాణి
ఉపవాస దీక్షలే తనకు రక్షగా
కంఠములో ప్రాణం నన్న కర్తవ్యం మిన్నయని
వంచక శిక్షణ వంశ రక్షణ
సాహసించి సాధించిన సాధ్వీమణి
నీ జీవితంలో దైవ పాత్ర గ్రహించి
సాగించు యాత్ర నీ పాత్ర సరిగ వహించి ... ఈ

# నా మనస్సులో మాట

ప్రభువు నామములో అందరికి శుభములు. ఈ పుస్తక సేకరణలు, రచనలు ప్రభువు నా కప్పగించిన ప్రేమతో కూడిన మంచి బాధ్యతగా స్వీకరించాను. యింతవరకు నా రచనలను గౌరవించి వెబ్ సైట్ద్వారా అనేక ప్రాంతాలలో సమయమున్న వారు చదివి మంచి మనస్సుతో ప్రోత్సామందించిన చదువరులందరికి, అమెరికాలో ఇండియాలో నన్నాదరించిన ప్రతి వ్యక్తికి నా నిండు కృతజ్ఞతలు.

నా పుస్తక పరిచర్యకు సహకరించిన నా కుమార్తె బ్యూలా కుటుంబమునకు, ప్రభాకర్ హవీలా కుటుంబమునకు నా నిండు కృతజ్ఞతలు. డి.టి.పి చేసి, సీడి చేయుటకు చేయూతనిచ్చిన ప్రియులు బ్రదర్ ఎఫ్రాయిం గారికి, తన భార్య పుష్పలత గారికి ఈ పరిచర్యలో నాకు సహకరిస్తున్న (ఎవాంజిలిన్ గారికి) వందనాలు.

నా ప్రథమపుత్రుడు డేవిడ్ రవి కుమార్ గతంలో సెప్టెంబరు 2010లో మమ్ములను విడిచి ఒక్క సంవత్సరమయింది. నా రచనలలో వాడిని జ్ఞాపకార్ధంగా ఫోటో నిలిపి, వాడి జ్ఞాపకాలతోనే ప్రతి పుస్తకాన్ని రచించే ధన్యత నా ప్రభువిస్తున్నారు. చాలా మందికి నా హృదయములో దూసుకొని పోయిన కత్తిచే చేయబడిన గాయము తాజాగా బాధిస్తుందని తెలిసి ఆదరించారు.

యిటీవల మేలో అట్లాంటాలో నా చిన్నకుమారుడైన సేమ్ కిరణ్ను దర్శిస్తూ, ఆప్రాంతంలో తెలుగు సమావేశానికి వెళ్ళి మదర్స్ డే వేడుకల్లో పాల్గొని నా మనస్సులో భావాలు పంచుకొనే ధన్యత ప్రభువిచ్చారు. నా తల్లి మనస్సు నా చదవరులతో పంచుకోవలసినదని ఒక సోదరుడు హెచ్చరించారు. ఆ స్ఫూరితోనే, యీ సాహసం చేస్తున్నాను. గాయపడిన నా హృదయానికి ఊరటనిచ్చిన గొప్ప తల్లి బార్బరా జాన్సన్. ఆమె రచించిన పుస్తకములో భావాలు నా గుండెల్ని తాకాయి. గొప్ప బాధలనెదుర్కొని గుండెనిబ్బరంతో ప్రపంచం గుర్తించే రచనలు ప్రసంగాలతో పేరున్న ఆ మహాసాధ్వి, తల్లులు గర్వించగల ఆదర్శ మూర్తి. ఆమె జీవితంలో నలుగురి బిడ్డలలో యిద్దరు 5 సంవత్సరాల వ్యవధిలో మరణించారు. పోలీసు ఆఫీసరైన భర్త యింటికి వస్తూ ఘోరమైన కారు ప్రమాదానికి గురయ్యాడు. మరణించాలని బయలుదేరిన బార్బారాతో ప్రభువు సిలువచూపించి, శ్రమలు సిలువకు కొట్టి, ఖాళీ హృదయాన్ని శాంతితో నింపుకోమనగా తిరిగి ఆమె ఆత్మీయ జ్ఞానంతో దైవపరిచర్య

దిగ్విజయంగా కొనసాగించింది. మూడవ కుమారుడు స్వలింగ సంపర్కమనే పాపంలో నున్నాడని తెలిసి కృంగిపోగా మంచి భావాలు ప్రభువిచ్చి ధైర్యపర్చారు.

ఆమెకు ప్రభువిచ్చిన అపార భక్తి యిచ్చిన శక్తిని నేను అనుకరిస్తున్నాను. రెండు అద్భుత భావాలు నన్ను ఆదరించాయి. దేవుడు ఆదాము హవ్వలను సృష్టించి ప్రేమ సహవాసం కోరుకుంటే, వారు ఆజ్ఞాతిక్రమంతో దూరమయ్యారు. అదే తండ్రిప్రేమ క్రీస్తు తప్పిపోయిన కుమారుని కథ ద్వారా మనతో మాట్లాడారు. చేతులు చాచి, ఎంత పాపినైనా క్షమించి అక్కున చేర్చుకోగల అవధులు లేని ప్రేమ, షరతులు లేని ప్రేమ నిచ్చేది తల్లి దండ్రులేకదా! లోకాశలకు లొంగిన బిడ్డల ప్రవర్తనకు తల్లి ఎంతవరకు బాధ్యత వహించాలి?

యెషయా 66:13లో వలె తల్లివలె లాలించి ఆదరించే దేవుడు

కీర్తనలు 103:13లో వలె తండ్రివలె జాలిపడే దేవుడు

యోహాను 15:14 స్నేహితునిగా ప్రేమించేవాడు.

శ్రమలో నున్నవారిని ఆదరించి నిరీక్షణతో నింపు దేవుని వాగ్దానములు నన్ను ఆదరించాయి.

యోవేలు 2:15 అకోరులోయ శ్రమగల లోయను నిరీక్షణ ద్వారముగా చేసెదను. అంతేకాదు కుమారీ, నీ కన్నీరు విడుచుట మానుము అని ఆదరణనిచ్చారు. దేవుని దుడ్డుకఱ్ఱ వాక్యముగా దండము వాగ్ధానాలుగా నన్ను నిలబెట్టాయి. చేతిక్రింద మమ్ములను దాటించిన నిబంధనకు లోపర్చెదనన్న వాగ్ధానము. చేతికఱ్ఱతో యొర్ధాను దాటాను నన్నును దీవించు అని లోక సంపద దీవెన కాక పరలోక దీవెనలు కోరిక యాకోబు నాకు ఆదర్శమయ్యారు. 2సమూయేలు 7, 8 అధ్యాయములో నన్ను దీవించుటకు నేనేపాటివాడను? నీ ఆశీర్వాదము నొంది నిత్యము దీవించబడాలని కోరిన దావీదు పేరు నా కుమారునికి ప్రేమతో పెట్టుకోగల్గాను. యీ పుస్తకంలో భావాలు చదువరులకు ఆత్మీయ పరిణత నిచ్చి అద్భుత దీవెనలందుకొనుటకు సహాయపడాలని నా ప్రార్థన.

ప్రభువునందు అతి ప్రియమైన సోదరుడు, నా పుస్తకాలను చదివి ప్రభావితమై, నన్ను అభిమానిస్తూ ప్రశసించే ఉత్తమ ఆదర్శాలుగల శ్రీ రవీంద్రగారు రైల్వే డివిజనల్ ఇంజనీర్ గారు నా పుస్తకానికి ముందుమాటను బట్టి వ్రాయుటను బట్టినిండు కృతజ్ఞతలు.

నా రక్షకునికి పాదాభివందనం చేస్తూ

సదా ప్రభువు సేవలో మీ సోదరి

# విషయసూచిక


పరిచయము

1. అధ్యాయము 1

బాధలు తప్పవు .................................................. 25

2. అధ్యాయము 2

సమస్యల నెదుర్కొను తల్లిని ...................................... 32

3. అధ్యాయము 3

శోకపాత్రను సహించుట .......................................... 42

4. అధ్యాయము 4

అసాద్యాలన్నీ సుసాద్యాలు కాగలవు................................ 55

5. అధ్యాయము 5

ఆనందంగా ఉండు .............................................. 59

6. అధ్యాయం 6

అపరాదభావం ఎంతవరకు కలిగి వుండాలి ......................... 62

7. అధ్యాయము 7

వృద్ధాప్య భావాలు .............................................. 67

8. అధ్యాయము 8

పోగొట్టుకున్న కుమారుని కలయిక................................. 70

# పరిచయము

## బాధలు తప్పవు ధైర్యంగా జీవించు

బార్బరా జాన్‌సన్

"రాబోవు కాలంలో నీకు మేలు కల్గుననే నమ్మిక ఉన్నది. నీ పిల్లలు తిరిగి తమ స్వదేశమునకు వచ్చెదరు. ఇదే యెహోవా వాక్కు". యిర్మియా 31:17

యోబు 8:21 "ఆయన నోటి నిండా నవ్వు కలుగజేయును. ప్రహర్షముతో నీ పెదవుల నింపును.

జీవితమంతా నీవు కోరుకున్నది అనుభవించగలమని కాదు గాని నీకున్న దానినే అంగీకరించి జీవించడం. నీ జీవితంలో ఆనందమనే డోస్ తక్కువగా వుంటే, యీ కిటుకులుపయోగించి, మెలిదిరిగి బాధించే విచారాలన్నీ పారద్రోలగలవని నమ్మాలి. బాధలు ప్రతి వ్యక్తికి వివిధ రూపాలలో అవతరిస్తాయి గానీ ఈ జీవితమనే వనంలో విరబూసిన పుష్పాలలో, సుగంధ భరిత గులాబీల నేరుకొని ముళ్ళను కలుపు మొక్కల్ని వదిలేసెయ్యాలి. నీలో ఉరకలు వేసే సంతోషమనే ఊటల్ని ఉద్భవింప జేయటం నేర్చుకోవాలని బార్బరా యీ పుస్తకాన్ని సవివరంగా ఆహ్లాదకరంగా రచించిన ప్రజ్ఞాశీలి. బార్బరా హాస్యప్రధానంగా రంగరించి ఆకర్షణీయమైన ఆహ్లాదాన్నందించే పుస్తకాల రచయిత. ఆమె పెద్ద కాన్ఫరెన్సులలో గణనీయమైన స్పీకరు. ఆమె స్పాట్యూలా మినిస్ట్రీస్ (Spatula Ministries) స్థాపించారు. బాధల్లోనున్న వారికి ఉపశమనాన్ని కల్గించి తెప్పరిల్లి తేజరిల్లు ప్రతిభగలది. వారి యితర రచనలు "చొక్కా తొడుగుతున్న నాన్న, నాన్న గూర్చిన మంచి భావాలు తెలియలేదు. చెట్టుకున్న ఋణమన్నది తెలియలేదు.

నాన్న, ముద్దులాడి పైకి ఎగరేయుట తెలుసు గాని తనకన్నా ఎత్తున నిలవాలని కోరుకున్నాడని తెలియలేదు. చేయి పట్టి నాన్న నన్ను నడిపించుట తెలుసు గాని, నా ఆత్మకు శ్రీకారము చుడుతున్నది తెలియదు. కన్నీళ్ళను కూడా దాచేవాడు కన్నీటి రూపంలో కన్నిస్తుంది. నాన్న కళ్ళలో కన్నీళ్ళు దాచుకొని కూడా దాచి, నాకై చెమటగా కార్చి పెడ్తున్నదనే తెలుసు. యిదే తల్లి దండ్రుల బిడ్డలపై చూపించే ప్రేమవాత్సల్యము

కొలువలేము.

“నీవు పెట్టుకున్న టోపిని చిన్నపూవుల గుత్తితో అలంకరించు. ఆనందంగా ఉండు” అనే అర్థము వచ్చు పుస్తకాన్ని రచించారు So stick a Geranium in your hat and be happy" నా కుమారుడు నన్ను అమ్మగానే కాక మంచి స్నేహితురాలు నా అమ్మ అనగల్గిన ప్రేమ పొందాను. ఆ చేదు తీపి అనుభవాలన్నీ ఎందరో తల్లి దండ్రులకు స్ఫూర్తినిస్తూ ఆత్మీయ స్థైర్యాన్నిచ్చి, విరిగిపోయిన కలలకు జీవాన్ని పోసి జీవిత పోరాటాల్లో దిగ్విజయం పొందాలని ఆశిస్తూ చదువరులకు అంకితం చేస్తున్నాను.

# పరిచయము

నా పేరు బార్బరా జాన్సన్ “నా యీ రచనకు ప్రోత్సాహాన్నిచ్చింది ఎందరో వారి కథలు, పద్యాలు, ఉత్తరాలు ఇ మెయిల్స్ ఫోను సందేశాలుగా అందించారు. వారికి నా నిండు కృతజ్ఞతలు నేనెందరికో ఆనందాన్ని పంచడానికి పునాదిగా నలిచాయి. ప్రపంచమంతా నా రచనలు స్వీకరించి అభినందించుటలో నా దేవునికి నిండు కృతజ్ఞతాస్తుతి చెల్లిస్తాను. సౌరంగం ద్వారా నడిచే జీవితయాత్ర భావాలు రాబర్ట్ గారు రచించారు.

కొన్ని అపరిచితులు వ్రాసిన పద్యాలు నన్ను ప్రభావితం చేసాయి. కొన్ని గ్రీటింగుకార్డులో భావాలు నన్ను సంతోషపెట్టాయి. నా కోడలు కొన్ని కార్టూను బొమ్మలు గీయుట ద్వారా నా భావాలు మరింత అర్ధవంత మయ్యాయి.

యీ రీతిగా నా రచనను అర్థవంతంగా ఆనందాన్నిస్తూ చదువరుల గుండెల్లో దూసుకుపోవు భావాలందించే నేర్పునిచ్చిన వీరికి, నా దేవునికి నా నిండు మనస్సుతో

# ముందుమాట

నా రచనలలో ప్రధాన భావం అందరూ ఆనందంగా జీవితయాత్ర కొనసాగించి ముగింపు దిగ్విజయంగా నిత్యత్వం చేరి దేవుని సన్నిధిలో ఆనందించాలనియే. మనకు జీవితంలో బాధలు తప్పవు. ఎన్నో చిరాకులు, విభిన్న సమస్యలు, లోయానుభవవాలు ఎదురవుతాయి. ఆ లోతైన లోయల్లోనే మరలా చిగురించి పుష్పించే వనరులు ఎరువు మనకు లభిస్తుందని నమ్మాలి. 1979లో "Where does a mother go to resign" ఈ పుస్తకం వ్రాసాను. నా చేదు అనుభవాలనే లోయలో బాధలన్నీ వ్రాసాను. నా భర్త భయంకరమైన కారు ప్రమాదంలో కళ్ళుపోడయి పూర్తి గ్రుడ్డివాడయ్యారు. శరీరమంతా గాయాలతో చితికిపోయింది. కదలలేని దుస్థితి ఎదుర్కొన్నాడు. నాకు నలుగురి సంతానంలో యిద్దరు బిడ్డలు మాకు శాశ్వతంగా దూరమాయ్యరు. ఒక కుమారుడు చదువుట కిష్టపడక వియత్నాము యుద్ధములో చేరాడు. వాడిష్టాన్ని గౌరవించి ప్రేమతో సాగనంపాను. ఏదో ఒక రోజు మరణవార్త వింటానేమోనని ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుడు మరణంకై కనిపెట్టునట్లు నేను వేచియుండగా యోబు చెప్పినట్లు నేనేది జరుగుతుందని భయపడ్డానో అదే నాకు సంభవించింది. వియత్నం యుద్ధంలో మరణించగా శవముగా యిల్లు చేరుట గుండె పగిలే శోకం ఎదురైంది. వేరొక 5 సంవత్సరాలలో యూకాన్ రోడ్డుపై పోలీసు ట్రైనింగు పూర్తి చేసికొని స్నేహితునితో యిల్లు చేరే నా కుమారుడు, కొందరి త్రాగుబోతుల నిర్లక్ష్యంగా కారు డ్రయివ్ చేయుటవల్ల ఎదుర్కొన్న ఘోర ప్రమాదంలో మరణించాడు. గుండెలో మరొక కత్తి దూసుకుపోయి, పచ్చిగాయంను మరలా రేపింది. గుండె గాయాన్ని కాలము మాన్పుతుందనే ఆశయంతో మిగిలిన ఇద్దరు బిడ్డలను రెండు కళ్ళుగా అపురూపంగా పెంచుకుంటున్న రోజుల్లో ఒక కుమారుడు చాలా విధేయతతో భక్తి పరవశంతో విశేషప్రజ్ఞతో ఎన్నో అవార్డులు ప్రశంసలమధ్య, చీకటి జీవితం ఉందని నిరూపించాడు. అమెరికాలో చాలామంది యువతీయువకులతో ప్రబలంగా ఏలుచున్న పాపం బైబిలులో సొదొమ గొమొర్రా ప్రాంతాలలో నున్న ఒకే జాతి వ్యక్తులతో సంపర్కము (Homo sexuality) హోమోసెక్స్ అనుబంధాలు).

యీ చేదు అనుభవాల గుర్తులు నా కుమారుని గదిలో నేను చూచి ఉగ్రురాలనై బాధపడి, మరణించినను పర్వాలేదు గానీ బ్రతికియుండి యీ పాపపు స్థితిని చూడవలసి వచ్చిన నా స్థితికి కారణము నా పెంపకములో లోపమా? అని ప్రశ్నించుకున్నాను దేవుడు నాకీబాధలో విలువైన అనుభవాలనిచ్చారు. నా జీవితంలో యోబులో వాక్యాలు ఆదరించాయి. యెషయాలో వాగ్ధానాలు నన్ను నిలబెట్టి దైవపరిచర్యలో ధైర్యంగా దేశవిదేశాల్లో ప్రశంసలనందుకొని నిలిచి ప్రతిభలో సాగిపోయాను. నా కుమారుడు నన్ను కాదని పేరు మార్చుకొని కనుమరుగై 11 సంవత్సరాలు నా స్పర్శకు దూరమయిన గుండెకోత భరించాను. దేవునిపై నిరీక్షణకు అర్ధం తెలిసికొన్నాను.

అబ్రహాము వాగ్ధానం తర్వాత 25 సంవత్సరాలు తర్వాత ఇస్సాకును పొందాడు. యోసేబు 13 సంవత్సరాలు ఏకాంతంగా బాధ ఎదుర్కొన్నాడు. దేవుని చిత్తంలో బాధతో కనిపెట్టే తల్లి దండ్రులకు జవాబుందని నా జీవితమే సాక్ష్యము నా బిడ్డ తప్పిపోయిన కుమారునిగా తిరిగి పశ్చాత్తాపంతో కన్నీటితో నన్ను చేరాడు. హల్లెలూయా.

నాకీ శ్రమలో నవ్వుటకు కావలసిన ఆత్మీయాహారాన్ని, ఆనందం, నిరీక్షణను చేరుటకై సమృద్ధిగా పొందాను. ఈ మద్య మరొక పుస్తకాన్ని రచించాను. ఆ పుస్తకంలో మాటలేమనగా, జీవితం నీవు కోరినట్లుండకపోయినా నీవు పొందిన దాన్నే అంగీక రించుట మంచిది. ఆనందంగా సాగిపోవాలి. ఆ తర్వాత ప్రసంగంలో చెప్పిన మాట ల్ని శ్రోతలు చాలా ఘనంగా స్పందించిన తీరునుబట్టి గాయపడిన హృదయంలోని భావాలు నాకీ పుస్తకరచనకు దోహదము చేసాయి. మనకున్న నిరుత్సాహాలు, అపజయాలు ఒంటరితనము, వాస్తవంలోనున్న నిరాశాపూరిత చేదు అనుభవాలు, యివన్ని ముళ్ళుగా భావించాలి. వాటిని ఉపేక్షిస్తూ మంచి అనుభవాలనే పువ్వులు ఏరుకొనునట్లు దేవుని కృపను, అసమాన దైవప్రేమను, చెరగని దేవుని సన్నిధిని, చెప్పనశక్యమైన ఆనందాన్ని అందుకోవాలి. యీ పుస్తకాన్ని చదివే చదువరులంతా

# అధ్యాయము 1

## బాధలు తప్పవు గానీ బాధలో దుఃఖం అన్నది మన నిర్ణయమే!

Pain is in evitable but misery is optional

నా జీవితంలో ఎందరో ప్రముఖులతో ప్రశంసలనందుకున్న నన్ను అదృష్టవంతురాలవి అని అభినందించారు. దానికి జవాబుగా అదృష్టము అనే పదము వద్దు “అది దేవుని ఉచిత కృప అనాలి” అన్నాను. వియత్నాం యుద్ధంలో వీర మరణమొందిన 5 లక్షలమంది సైనికులలో నా పెద్ద కుమారుడు వున్నాడు. త్రాగుబోతు డ్రైవర్ల నిర్లక్ష్యంవల్ల కారు ప్రమాదంలో ఏటా మరణించే 800 మందిలో నా రెండవ కుమారుడు వున్నాడు. అమెరికాలో ప్రతి 10 కుటుంబాల్లో ఒకరు బలైపోతున్న హోమోసెక్స్ విషవలయంలో చిక్కుకొని నా మూడవ కుమారుడు 40 ఏళ్ళు దాటిన స్త్రీలు ఎదుర్కొనే (Diabetis) డయాబెటీస్ వ్యాధి నాకు కూడా వచ్చేసింది. యిది అదృష్టమా? కాదు చేదు సత్యాలు.

ఈ చక్కెర వ్యాధిగ్రస్తులు, ఒత్తిడులకు దూరంగా మంచి విశ్రాంతిలో, పరిమిత ఆహార నియమాలతో చేతులను సూదితో పొడుచుకుంటూ రక్తపరీక్షలు చేసికోవాలి. చక్కెర స్థాయి పరిమితంగా ఉండేలా శ్రద్ధవహించాలి. అంతేకాదు చక్కెర వ్యాధి ఉన్నవారితో పరిచయం పెంచుకోవాలి. నా పరిక్షా సమయాల్లో ఆస్పత్రిలో వేచియున్న యితర రోగుల్లో గమనించిన అనుభవాలు వింతైనవి.

మొదటి రోజు నేను ఒక స్త్రీని చూచాను. ఆమెకు వ్యాధి బాగా ముదిరిపోయి

కాలు రంగు మారింది. కాలు తీసివేయాలి అన్నారు. మరొక వ్యక్తికి కాళ్ళలో స్పర్శలేదు. యింకొక స్త్రీ షుగరు వ్యాధివలన చూపంతా తగ్గిపోయి గ్రుడ్డితనం వచ్చేసింది. యీ కథలన్ని వింటూ ఆలోచించసాగాను. ఈ వ్యాధి సోకిందంటే శరీరమును చీమలు తినివేస్తున్నాయన్న మాట. అవి మూత్రపిండాల్ని గానీ, నరాల్ని గానీ కంటిని గానీ తినేస్తాయి. యివన్ని ఎందుకు వివరిస్తున్నానో తెలుసా? క్రైస్తవులు కూడా ఈ బాధల్ను ఎలా ఎదుర్కోవాలో తెలియజేయాలనే నా ఆకాంక్ష.

ఓ క్రైస్తవ స్త్రీగా అంతులేని నిరీక్షణ నాకుందే గాని నిరాశలో అంతమయ్యే ముగింపు నాకు లేదు. మరణము మనకుంది గాని అది అత్యంత ఆహ్లాదకరమైన పరలోక నివాసానికి ఆహ్వానము. ఈ లోకంలో విచారాలన్నీ పరలోకం తీసివేయలేనివి కావు. మన భవిష్యత్తు దేవుని అద్భుత హస్తాలలో ఉంది. నాకయితే పరలోక అనుభవాలన్ని అతి సమీపంగా ఉన్నాయి గనుక యీ లోకంలో ఒంటరి గదిలో సుదీర్ఘ కాలం వృద్ధుల ఆశ్రమంలో గడిపే కాలంకంటే శ్రేష్టమైనది నా ఆశావాదం.

మన జీవితాల్లో మనం ఆధీనంలో ఉంచుకోగల్గినది మన మానసిక భావాలనే కదా! నా ఆశాభావంలో ఒక బహిరంగ సభలో మాట్లాడే రోజుల్లో చక్రాల కుర్చీకి పరిమితమైన మేరీ జాన్‌ను కలిసాను. ఆమె పుస్తకాల విభాగంలో సహాయపడుచూ కన్పించింది. ఆమె యీ రీతిగా చెప్పింది. నాకు కేన్సరు వ్యాధి సోకింది. నా కాలు తీసివేయవలసి వచ్చింది. ఆమె పకపకా నవ్వుతూ చెప్తున్న సత్యం నన్ను ఆశ్చర్యపర్చింది. ఆమెకు శరీరం చాలా బరువైనందున, ఆహార నియమాలేమీ నా శరీర బరువు తగ్గించలేకపోగా కాలు తీసివేయవలసి వచ్చింది. ఆపరేషన్ బల్లపై ఆమె చెప్పిన దేమనగా "నేను తగ్గవలసిన బరువంతా నా కాలు బరువు సరి చేసింది. యిప్పుడు మీరు కోరిన బరువున్నానా?" ఆమె కాలు లేని స్థితి చాలా దయనీయంగా ఉన్ననూ ఆ శ్రమలో ఆనందం వెతుకుతూ మాట్లాడిన తీరు నన్ను ఆహ్లాద పర్చింది. మరొక సందర్భంలో పోస్టు ఆఫీసులో పని చేస్తున్న ఒక వ్యక్తిని కలిసాను ప్రతి వ్యక్తికి అందించే స్టిక్కర్లలో మంచి సందేశముండేది.

Smile Jesus loves you

See Rose not thorns

యేసు నిన్ను ప్రేమిస్తున్నాడు నవ్వుతూ వుండు. గులాబీలను చూడు ముళ్ళను కాదు.

Have a nice day

ఈ రోజు మంచి రోజుగా గడుపు

How are you? Jesus cares trust.

ఎలా వున్నావు? యేసు నిన్ను గూర్చి జాగ్రత్త వహిస్తున్నారు. నమ్ము.

ఒకరోజు కాళ్ళులేని వ్యక్తి కలిసారు. ఎవరా అని తొంగి చూస్తూ కాళ్ళు లేని వ్యక్తి ఆనందానందిస్తూంటే నేను దన్యవాదాలు చెప్తుంటే ఎంతో సంబరపడ్డాడు. నా భార్య ఎప్పుడూ చెప్తుంది. No Legs కాళ్ళు లేవు అని వ్రాసికో. అని నవ్వుతూ చెప్పాడు.

కాళ్ళు లేని వ్యక్తి అమ్మా, నా కాళ్ళలోపం ఎవరికీ తెలియరాదని ఈ ఆనందాన్ని పంచుతున్నాను. మీరు గుర్తించారు చాలా వందనాలండీ అన్నాడు. మరొక సందర్భంలో నేను నా భర్త కలిసి షికారుకి వెళ్తు బరువు తగ్గాలని ఆశించాము. ఒక రోజు ఉదయాన్నే డోనట్‌షాపు చేరాము. కాఫీ, టిఫెన్ ఆర్డరు చేసాము. నా పర్స్ మానేసి 20 డాలర్లు జేబులో ఉంచుకున్నాను. నా భర్త దగ్గర అసలు డబ్బులు లేవు. చాలా రుచికరమైన టిఫిన్ తిని కాఫీ త్రాగాము. బిల్లు తీసికొన్న అమ్మాయికి ఇంగ్లీషు బాష రాదు. చిల్లర యివ్వలేదు. ఖర్చు కేవలం రెండున్నర డాలర్లు మాత్రమే. మేము డబ్బు చెల్లించలేదని ఓనరు అరుస్తున్నాడు. మేము డబ్బు చెల్లించామని చెప్పి తిరిగిరాని డబ్బులకై దిగులు పడకుండా గతం జ్ఞాపకం తెచ్చుకున్నాను. ఆ 20 డాలర్లు మాకు చర్చి సమీపంగా దొరికింది. పోతేపోనీ అని నేనన్నాను. అరె, మర్చిపోయా మనం తిన్న స్పెషల్ డోనట్ ఖరీదు కాఫీతో 20 డాలర్లయింది మిగలలేదమ్మా అన్నారు. ఆ లోటును ప్రశాంతమైన మనస్సుతో ఆనందించగల్గాము. మన కష్టాలపట్ల ఎలా స్పందించి దిగులు పోగొట్టుకో గలమో ఆలోచించాలి. అందుకే సౌలు సందేశం నాకు చాలా యిష్టపడతాను.

ఫిలిప్పి 4:8 ఏవి మాన్యమైనవో ఏవి ఖ్యాతిగలవో సరియైనవో ఏవి పవిత్రమైనవో ఏవి ప్రియమైనవో, స్తుతికి యోగ్యమైనవో అవే ద్యానించాలి. మబ్బులవైపు చూడక, ఖాళీ ఆకాశాన్ని చూడగల్గుచూ, పువ్వులను చూస్తూ ముళ్ళు చూడడము ఉపేక్షించడం

నేర్చుకోవాలి. అది నీవు తీసికొనే నిర్ణయంపై సంతోషం శాంతి ఆధారపడి వుంటాయి. విషాదంలో ఆనందంగా ఎలా ఉండగలము? ఒకరోజు చాలా చిరాగ్గా లేచాను. నా పనులన్ని త్వరపడి చేయుట తప్పలేదు. ఆలస్యంగా లేచినందున ఎక్కవలసిన బస్సు లేటయింది. బస్సు కుదుపులకు అటు యిటూ పడిపోగా మరింత బాధ కల్గింది. అకాస్మాత్తుగా గంభీరమైన బిగ్గరగా చెప్పే స్వరం విన్పించింది.

ఆహా! ఎంత అద్భుతమైన అందమైన దృశ్యమది! జనుల మద్య స్వరం తప్ప వ్యక్తి కన్పించలేదు. ఇదిగో యిక్కడ ప్రకృతి ఆనందం వివిధ రంగుల వసంతకాల పుష్పాల సొగసు ఎంత ఆహ్లాదకరంగా ఉందో చూచారా? కాసేపటి యిది చర్చి ఆవరణం ప్రశాంతతనిస్తుంది. యిది పార్క్ ఆ దగ్గరలో సమాధుల తోట ఉంది. యిక జనాలంతా ఆత్రంగా ఆయన చెప్తున్న దృశ్యాలు చూడడంలో పూర్తిగా నిమగ్నమయ్యారు. యిది చూస్తుంటే నా చిరాకు తొలగిపోపగా చిరునవ్వు నన్ను చేరింది. నా గమ్యం చేరగానే నాకు విన్పించిన స్వరం గల వ్యక్తిని అకస్మాత్తుగా గమనించి చూచాను. నల్లని గడ్డంతో సన్నని ఆకారంతో దలసరి అద్దాలు ధరించి సన్నని చేతికఱ్ఱ చేబూనిన వ్యక్తిని చూచాను. అతను పూర్తి గ్రుడ్డివాడు. ఆహా! నా చిరాకు కోపం పోగొట్టడానికి దేవుడు పంపిన దేవదూతవలె నిలిచాడు. చీకటి నిండిన వేళల్లో, మనము కోరుకున్న పరిస్థితులు తారుమారైతే యీ అందమైన ప్రపంచం అందంగ ఉంటుంది. అది గ్రహించే ఆత్మీయనేత్రాలు కావాలి. అందుకే ఆనందంగా నా భర్తను పలుకరించాను. హనీ, ఈ రోజెంత అందంగా ఉందో గమనించావా ఒక్కసారి చూడు అహహా! నేను ఉదయాన్నే వాడే హిమము కంటె తెల్లని సబ్బు డబ్ (Dove) ఏరీతిగా నా మురికి తొలగిస్తుందో, పరిశుద్ధాత్మ నన్ను ఉదయాన్నే తాజాగా నా మనస్సును శుభ్రపరుస్తూ ఉంచగల్గుట, గ్రహించాను. ఎవరూ నన్ను కలవరపర్చని పరిచయం కాని ఉదయంలో ఆనందించగల్గే క్రొత్తదనాన్ని దేవుని బహుమతిగా గ్రహించుట ఏరీతిగా ఉంటుందో నా స్నేహితురాలికి "ఈ భావాల్ని" చెప్పాను.

## Anyday above ground is a good one

భూమిపై ఏదైనా ఒకరోజు మంచిదేనని నా స్నేహితురాలు తెల్పింది. నిన్న

క్రీస్తు చనిపోయినట్లు ఈ రోజు పునరుత్థానుడవుతాని రేపు తప్పక రెండవరాకడగా తిరిగివస్తాడు యీ నిరీక్షణ అనుభవం అందరికీ కావాలి. నేను వాస్తవాన్ని మరచి ఆనందంగా ఉండుట కావాలని కుత్రిమంగా ప్రయత్నిస్తున్నాని కొందరు భావిస్తారు కానే కాదు. నిన్ననేది చల్లని బ్యాంకు చెక్కు రేపు ప్రామసరీ నోటు నేడునేది వాడుకోగల రెడీగనున్న చెక్కు. ప్రతి ఉదయం పొరపాట్లు చేయని ఏమీ సంబంవించని మంచి ఖాళీ కాగితం వంటిది. నిజంగా మన నమ్మకాన్ని పూర్తిగ క్రీస్తుపై నిలిపినచో గతంగూర్చి తక్కువ బాధ పడ్తూ భవిష్యత్తు గూర్చి తక్కువగా యోచిస్తూ నిబ్బరంగా దైవవాక్యాన్ని ఆచరించగల్గితే యోగ్యులమగుదుము. 1పేతురు 3:4 సాధువైనట్టియు మృదువైనట్టియునైన గుణమను అక్షయాలంకారముగల మీ హృదయపు అంతరంగ స్వభావము మీకు అలంకారంగా ఉండాలి.

We Canot let our burdens Paralise our Progress

మన పురోభివృద్ధికి మన హృదయ భారాలు మనల్ని చలనం లేని వారిగా మార్చనీయక ఆ భారాలను ఉపేక్షిస్తూ ముందుకు సాగిపోవాలి.

చాలాసార్లు ఒంటరిగా జీవిస్తూ మన చింతల్లో తలనొప్పి బాధల్లో యిరుక్కుపోతూ యితరులకు సహాయపడక, సలహాలివ్వక వారిని తలంచక ఉంటున్నామా? చాలా మంది మానసికంగ స్థంభించిపోయి వుంటున్నారెందుకనగా వారి అవిధేయులైన బిడ్డల గూర్చి చింత, వారి దురభ్యాసం పట్ల బాధ, ఆ మానసికమైన బాధలోపల పెరిగి పోతూ, లోపల మనస్సు విరిగిపోయిన అనుభవాలు బయటకు కన్పించవు. బహిరంగంగా ఎముకలు కాళ్ళు, చేతులు విరిగితే కట్లు కట్టుకుంటాము కదా! లోపల భాగాలకు కూడా చికిత్స కావాలి. యీ బాధకు చికిత్స ఉంది. నీగుండె బరువు దించుకోవాలంటే యితర గుండెల్లో నున్న బరువుని నీవు దించే ప్రయత్నం చేయాలి. నీ బరువు నీవే భరించలేవు.

నా జీవితంలో 9 సంవత్సరరాలలో నాలుగు ఘోరమైన విశాదఘుట్టనలు ఎదురయ్యాయి. నేననుభవించాను. వాటినుండి తేరుకొని దేవునివైపు చూస్తూ నా వంటి బాధల్లో నున్న కుటుంబాలకు చేరువచ్చాను. అనేక ప్రాంతాలు పర్యటించాను

రేడియో, టీవీ ప్రోగ్రాములలో లీనమయ్యాను. నాలో నున్న ఆనందం ప్రభువునందు ఆనందించుడి. మరలా చెప్పుదును ఆనందించుడి. మీ సహనము సకల జనులకు తెలియబడనీయుడి. నేనా సంతోషాన్ని హాస్యాన్ని నిరీక్షణను వినేవారికి చెప్పాలని నా అపేక్ష, ఆకాంక్ష.

ప్రతిదినము అతివిలువైనవి. దానిని మనము నిర్లక్ష్యం చేయరాదు. ప్రతిరోజు కొంత విచారం అందిస్తుంది. అది తప్పదు. మనకొక ఎన్నిక ఉంది. విషాదాన్ని కోరుకోవచ్చు లేక ఆనందాన్ని వెతుక్కోవచ్చు. రాల్ఫ్ అనే భక్తుని మాటలు నాకు చాలా నచ్చాయి.

"ప్రతి దినాన్న సఫలము చేసికో. సరిగ్గా ముగించు. నీ వెంత చేయగలవో అంతే చేయి ఎన్నో పొరపాట్లు దొర్లవచ్చు, వాటిని ఎంత త్వరగా మర్చిపోగలదో తలంపులో దూరంచేసికో ప్రతి ఉదయం అనే రేపు ఉంది. అది ఒక క్రొత్త రోజు దానిని సరిగ్గా ఆనందంగా ఆశావాదంగా ఆరంభించు. ప్రశాంతత కాపాడుకో పాతగతంలో చిక్కుముడులు విప్పడానికి సమయము నిష్ప్రయోజనం చేయవద్దు. ఈ రోజు దేవుడు ఆనందంగా జీవించడానికి నిర్ణయించిన రోజును మరువవద్దు. చాలా ప్రియమైనదిగా ఆశావాదంలో ఆహ్వానపూరితంగా గడపాలని ధృఢంగా నిర్ణయించు. "ఇది యెహోవా ఏర్పాటుచేసిన దినము దీనియందు మనము ఉత్సహించి సంతోషించెదము.

ఒకసారి డాక్టరు (Waltar Martin) వాల్టరు మార్టిన్ గారితో కొన్ని సమస్యలు పుస్తక ప్రచురణ గూర్చి ఫోనులో ముచ్చటించాను. వారి బైబిలు కాసులో నేను ప్రసంగించాను. నేను వ్రాసిన మంచి పుస్తకానికి ముందుమాట చాలా ప్రశంసిస్తూ వ్రాసి నన్ను ఆనందపర్చారు. (Where does mother go to resign ?) వారి ప్రసంగాలు నాకు చాలా ఆశీర్వాదాన్నిచ్చాయి. నా చక్కటి వ్యాధి బాధలగూర్చి చెప్తూవుంటే నాతో చెప్పినదేమనగా" నీకు నీ జీవితం విశ్రాంతి తీసికొనే యింటితో పరిమితమయితే అక్కడికే నీతో సంప్రదించాలా? అని హాస్యంగా అన్నారు. చాలా సర్దాగా మంచి సలహాలిస్తూ ఆనందపర్చిన వ్యక్తి ఆ తర్వాత 10 రోజుల్లో ఒంటరిగా నున్న సమయంలో దేవుని స్తుతిస్తూ ఆరాధిస్తూ వుండగా పెద్ద గుండెనొప్పి రాగా

ఆక్షణమే ప్రభుని సన్నిధి చేరిన వార్త చేరింది. నిత్యత్వం మన కోసం ఎదురు చూస్తుంది. శ్రమ ఎదురైతే అది ధైర్యంగా ఎదుర్కోవడానికి సిద్ధపడాలి. ఎప్పుడూ ఆనందం ఎన్నుకోవడానికే సిద్ధపడాలి. బాధల్ని కాదు.

ఒక వ్యక్తి ఒక రోజు ఒక గుంటలో పడిపోయాడట, ఒకాయన వెళ్తూ, నీ కోసం బాధపడ్తున్నానయ్యా అన్నాడట మరొకడు వెళ్తూ నా కెప్పుడో తెలుసు ఎవరో ఒకరు తప్పక ఈ గుంటలో పడతారని. పరిసయ్యుడొకడు "చెడ్డవారే గుంటలో పడతారు కదా! ఒక లెక్కల మాష్టారు అన్నాడు కదా, ఎలా ఏ కోణంలో పడియుంటాడు? న్యూస్‌రిపోర్టరు అన్నాడు. "యీ వార్త పేపరులో వ్రాస్తాను. మరొక సామాన్య వ్యక్తిగా నీకు అదే ప్రాప్తమని తలవ్రాత ఉందేమో! ఆశావాది "పోనీ నీవు బ్రతికి బయటపడ్డావు అంతే చాలు "నిరాశవాది" నీవిక అక్కడే ఉండిపోతావేమో, నిన్నెవరు పైకి లేపలేరు, యిలా చెప్పుకుంటూపోతారు. యివన్నీ మన జీవితంలో మనము ఎదుర్కొంటున్న జవాబులు కావచ్చు కానీ మనము నమ్ముకున్న క్రీస్తు మన జీవితాలపట్ల ఆసక్తి కల్గియున్నాడు. కీర్తనలు 139లో నీవు గర్భంలో నున్నప్పుడు నీ ఎముకలు ఎదుగుట చూచే దేవుడు, తలంపులు పుట్టకముందే గ్రహించే దేవుడు, నాశనకరమగు గుంటలోనుండి చేయిపట్టి లేవనెత్తి, బండపై అడుగులు స్థిరపర్చగలడు. బాధల్ని దూరపర్చుకోవాలంటే కొన్ని కిటుకులున్నాయి అవి పాటించి ఆనందంగా జీవించు.

1. ప్రేమించుటకు, ఎన్నుకో అసహ్యించుకోవడం కాదు
2. నవ్వడానికి నిర్ణయించు, ఎగిరిపడి కోపంతెచ్చుకోకు
3. కట్టుటకు కోరుకో, వినాశమునకు కాదు
4. పట్టుదల కోరుకో వదులకోవడం కాదు
5. ప్రశంసించుటకు నిర్ణయించుకో, వ్యర్ధకబుర్లు మానుకో
6. స్వస్థపర్చుటకు నిర్ణయించు, గాయం చేయకు,
7. యిచ్చుట పుచ్చుకొనుట కంటే మంచిదని ఎన్నుకో
8. క్రియాత్మకంగా ఉండాలని కోరుకో, కాలయాపన వద్దు

9. క్షమించడం నిర్ణయంచు, శపించవద్దు

10. ప్రార్థించుట కోరుకో, నిరాశవద్దు.

ఆనందంతో, ఆశాభావంతో నిరీక్షణతో సాగిపో

## అధ్యాయము – 2

# నేను సమస్యల నెదుర్కొను ఒక తల్లిని తల్లిగా నేనేసమస్యనైనా ఎదుర్కోగలను

తల్లిపాత్ర జీవితంలో చాలా క్లిష్టమైనది. ఎన్నో సవాళ్ళు, ఒత్తిడులు నిరాశపూరిత బాధలు ఓర్పుతో భరించాలి. మదర్స్‌డే అనే వేడుకలో ఎన్నో ప్రశంసలు అందుకోగలము. నిజంగానే అవి అర్థవంతమైనవి. తల్లిగా పిల్లలను పెంచడమంటే చాలా పని ఓర్పుతో భారంతో చేయు వినూత్న బాధ్యత అయితే ఆపనంతా ప్రేమనిండిన బాధ్యత.

### తల్లిని గూర్చిన ఒక కథ

పరలోకంలో నుండి ఒక దూత ఒక్కసారిగ భూమికి చేరిందట. అది భూప్రపంచ మంతా పర్యటించి గమనించిందట. సాయంత్రమయ్యేసరికి కొన్ని జ్ఞాపకాలు పరలోకం చేర్చాలని తపించిందట. మంచి సుగంధం వెదలజల్లే రంగు రంగుల గులాబీలు కన్పించగా వాటిని సేకరించి ఒక వాజుగా తయారు చేసికొని తిరిగి తీసికొని వెళ్ళుటకు బుట్టలో దాచుకుందట. రెండవ సంఘటనగా ఒక పసిపాప బోసినవ్వుల్ని చూచిందట ఆ పాప తన తల్లి ఒడిలో నిశ్చింతగా పవళించివుంది. ఆ పసిపాప బోసినవ్వు అతి మధురమైన జ్ఞాపకంగా పువ్వుల గుత్తికన్నా మిన్నగా తోచిందట అంతలో ఆ పసి పాపను గమనిస్తూ ఆనందిస్తూ ఆనంద పరవశంలో మైమరిచిన తల్లి చిరుమందహాసాన్ని గుర్తించిందట. అన్నిటికన్నా తల్లి తృప్తిగా నవ్విన నవ్వు చాలా నచ్చింది గనుక పరలోకానికి తీసికొని వెళ్ళాలి జ్ఞాపకాన్ని అని తలంచిందట ఎలాగైతేనేమి పరలోకం

చేరి, తను దాచిపెట్టిన జ్ఞాపక చిహ్నాలను చూచుకుందట. తన చేతిలోనున్న పూలగుత్తిలో పూలన్ని వాడిపోయాయట పాప నవ్వు కూడా అస్పష్టంగా కన్పించిందట. చివరిగా తల్లి చిరు మందహాసం దేదీప్యంగా, మనోహరంగా నిలిచి ఆహ్లాదపర్చిందట. అది అతి మనోహరంగా అందంగా వుందట అయితే భూమి మీద అతి అమూల్యమైన పెన్నిధి తల్లి ప్రేమగల నవ్వు మాత్రమే నిలిచేది హర్షించగల్గి దాచుకొనేదని గ్రహించిందట.

## నా జీవితంలో ఎదుర్కొన్న మొదటి విషాదగాథ :-

అది 1966వ సంవత్సరము. నా భర్త పేరు బిల్ (Bill) నేను నా భర్త క్రీస్తును నమ్మిన విశ్వాసులము. మాకు నలుగురు కుమారులు జన్మించారు. మా సంఘ పరిచర్యలో చాలా చురుగ్గా పాల్గొనేవారం. యవ్వనస్తులను క్రీస్తు గూర్చి సంప్రతించే భారం వహించే వారం (Counselors). అమెరికాలో ఒక చర్చిలో ఒకరోజు ప్రోగ్రాములో కావలసిన వనరులు తేవాలని నా భర్త కారులో బయలుదేరారు. నా మొదటి సంతానమైన స్టీవ్, టిమ్ (Steve and Tim) వారు కూడా మేము నిర్వహించేక్యాంపుకు బస్సులో వస్తున్నారు. మిగిలినయిద్దరు పిల్లతో మేము కారులో బయలుదేరాము అది చలి కాలము. యీస్టరు ముందుగా నిర్వహించే మీటింగుస్థలము 10 మైళ్ళ దూరంలో ఉంది. మేము వెళ్ళేదారిలో ఒక వ్యక్తి రక్తపు బట్టలతో కప్పించారు. నేను దగ్గరలో టెలిఫోను ద్వారా పోలీసువారికి తెలియచేద్దామని తలంచాను. అది నా భర్త కారుగా గుర్తించాను. క్యాంపుకోసం సామాన్లు కొనడానికి వెళ్ళిన నా భర్త ప్రమాదవశాత్తు కారుక్రింద నలిగి రక్తంలోపడి ఉన్నారు. చివరకు రెండుగంటల వ్యవధిలో ఆస్పత్రిలో చేర్చాము. తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. మెదడు బయటకు వచ్చి ఉంది. బిల్ కారు ఎదురుగా నున్న స్థంభాన్ని గట్టిగా తగిలినట్లుగా ఉంది. తలగాయాలు, కంటి భాగం పూర్తిగా చితికిపోయాయి. కళ్ళ డాక్టరు, నరాల డాక్టరు నన్ను డాక్టరు ఆఫీసుకు పిలిచారు. కంటి నరాలన్నీ చిదికిపోయాయి. పూర్తిగా కంటి చూపు వుండేది లేదు. మూర్ఛలు నరాల బలహీనత వల్ల తప్పవు జ్ఞాపకశక్తి కోల్పోతాడు. కళ్ళు కూడా దేనిని చూడలేదు.

ఈ చేదు అనుభవాన్ని ఎదుర్కనుటకు చాలా కష్టమైంది. నమ్మలేని నిజాలు రెండు

రోజుల ముందు ఎంతో సమర్ధునిగా ఆరోగ్యంగా యింట్లో మంచి భర్తగా, తండ్రిగా, సంఘపరిచర్యలో సమర్ధుడైన భర్త బిల్ ఈ వ్యక్తేనా? చివరకు కొన్ని నెలలకు నా భర్త స్థానిక ఆస్పత్రినుండి విడుదలయ్యారు. కానీ అతికష్టంమీద కదలడం జరిగేది. కదిలేశవంగా మిగిలారంతే. ఆర్ధికంగా నాకు సహాయం కావాలి. నా స్నేహితురాల్ని సంప్రతించి భర్త స్వస్థతకొరకు ప్రార్థించాను. ఆర్ధకంగా సహాయము వెదకుట కారంభించాను. గ్రుడ్డివారికి లభించే సహాయసహకార కేంద్రంలో ప్రప్రధముగా తెల్లని ఊచకఱ్ఱ నిచ్చారు. గతంలో నేవీలో కమాండరుగా పని చేసిన నా భర్త బిల్ ఆ సంస్థ ద్వారా మేలుందేమో ప్రయత్నించాను. వారి వైద్యసిబ్బంది పరీక్షలు చేసి నిర్ణయిస్తామన్నారు. ఆస్పత్రిలో నడక నేర్పించగా తిరిగి బిల్ మామూలు వ్యక్తిగా మనుగడ సాగించలేడని విచారాన్ని వ్యక్తం చేసారు. సోషల్ సెక్యూరిటీ సంస్థవారు చివరకు ఆర్ధికసహాయమివ్వాలని నిర్ణయించారు. చివరిగా పూర్తి అవయవ లోపంగల వ్యక్తిగా నిర్ధారణ చేసారు. యింటి అప్పు తీర్చుటకు ఆర్ధిక సహాయం లభించింది. అంతేకాదు 20వేల డాలర్లు కంటి చూపులోపంకై నిర్ణయించి యిచ్చారు. ఇన్సూరెన్స్ వారి సహకార మందిందిగానీ అద్భుత స్వస్థత ప్రార్ధనల ఫలితంతో పాటు నాకున్న అచంచల విశ్వాసం వలన డాక్టర్లు ఆశ్చర్యపడు రీతిగా బిల్ జీవితం మారంది. తిరిగి మామూలు వ్యక్తిగా మారాడు. కానీ జ్ఞాపకశక్తి క్రమంగా వచ్చింది. ఆరంభంలో నన్ను పలుకరించిన తీరు నాకు నవ్వు పుట్టించింది "నీవెవరవు? యిక్కడ పని చేస్తున్నావా?" చివరకు ఆరోగ్యవంతుడై ఉద్యోగం చేయుటకు సిద్ధపడ్డాడు. గతంలో వైద్య పరీక్షలలో పూర్తిగా పనికి రానివాడిగ నిర్ణయించినవారు గుడ్డివాడిగా నిర్ణయించి యిప్పుడు వాహనం నడపగలడని చెప్పాలంటే సందేహించారు. నేను స్వయంగా పనికి ఆఫీసుకు దించి తేవలసిన భారం కల్గింది. 1996 తర్వాత 1998 సంవత్సరంలో పూర్తిగా డ్రయివ్ చేసే మామూలు బిల్‌గా మారాడు.

## రెండవ విషాదఘట్టం :-

నా ద్వితీయ పుత్రుడగు స్టీవ్ వియత్నాం సైనికుడై ఆ తర్వాత మరణం పొందుట నా భర్త పూర్తిగా ప్రమాద తీవ్ర గాయాల నుండి కోల్కొన్నాడన్న సంతోషంతో నుండగా చేదు అనుభవాన్ని ఎదుర్కొన్నాను. జీవితం తీపి చేదు అనుభవాల మిళితమే. కష్ట

సుఖాలు కావటి కుండలంటారు. ఆరోజుల్లో వియత్నాం యుద్ధం ముమ్మరంగా ప్రబలిన రోజుల్లో నా కుమారునికి 17 సంవత్సరాల వయస్సులో సీనియర్ హైస్కూలు చదువులో నుండగా నేవీలో తన స్నేహితులు చేరారనే ఉత్సాహంతో చదువును అలక్ష్యము చేస్తూ 18వ పుట్టిన రోజు కొద్దిరోజుల్లో ఎదుర్కొనే సమయంలో యుద్ధంలో సైనికునిగా తన పేరు నమోదు చేసికున్నాడు. 1968 మార్చిలో తన కోర్సుకు వెళ్ళు సమయంలో నా బిడ్డ క్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. నాకదే నిశ్చయత నన్ను ఆదరించింది. అది సెయింట్ పేట్రిక్ పండుగ రోజు నేనే నా కుమారుని సామానుతో సాగనంపుటకు కారులో వెళ్ళాము. మేమిద్దరము ప్రయాణించాము అదే ఆఖరుచూపు.

ఆ ప్రయాణం చాలా మౌనంగా గడిచింది. ఎప్పుడూ ఆనందంగా ప్రయాణించే వారం. గమ్యం సమీపాన ఒక చర్చి ఉంది. దాని ప్రక్కనే పెద్ద సముద్రం కన్పిస్తుంది. మేమిద్దరము తిరిగి తన క్యాంపస్ చేరాము. తన భుజంపై తగిలించుకున్న పచ్చని సమానులున్న సంచితో భుజాలు కదుపుతూ ఉత్సాహంగా నడిచే తీరు నాకు యిప్పటికీ తాజా జ్ఞాపకంగా నాకళ్లముందు మెదులుతూనే ఉంటుంది. ఏ కన్నతల్లికయినా ప్రతి కుమారుడు కడుపులో తొమ్మిది నెలలుండి కాళ్ళతో తన్నుచూ కదిలిన జ్ఞాపకాలంత పచ్చగా తన కళ్ళముందే మరణంపొంది సమాధి పెట్టెలో పరుండి చివరకు భూస్థాపితం చేయబడి శాశ్వతంగా దూరమైన కన్నీటి జ్ఞాపకాలు గుండెల్లో కసిగా దూసిన కత్తిపోటు ద్వారా స్రవించే రక్తబిందువుల ధార ఆగుతుందని భావించగలదా! బ్లీడింగ్ అనుభవం గుండెల్లో ఎన్నటికీ చెరగనిదై మధుర తీపిజ్ఞాపకాలే కదా! ఓతల్లీ నీకా అనుభవం ఉంటే ఒక్కసారి ఆ ఆదరణ నా నుండి పొందాలని నా ఆకాంక్ష. ఆ రోజు నా బిడ్డను కాప్యంపస్‌లో వదిలివెళ్ళిన జ్ఞాపకం వీడియోవలె కదలింది. ఆ తర్వాత తరచుగా నా కుమారుని ఉత్తరాలు, ఆయన ఆత్మీయంగా పరిపక్వతకు చేరు అనుభవాలన్నీ వ్రాస్తూ వుండేవాడు. నీవు కూడా క్రీస్తు విశ్వాసివైతే నీ బిడ్డలు యీ రీతిగా నీకు దూరమైతే నీకు చివరిగా మిగిలేది నీకుండే దేవునిపై విశ్వాసము మాత్రమేనని నమ్మాలి.

అది జూలై 28,1968. మూడు రోజులతర్వాత అమెరికా నౌకాకేంద్రం (USAలో marines) వాహనం నాయింటిముందు ఆగింది. పూర్తి డ్రస్‌తో యిద్దరు యువకులు నాయింటి బెల్ కొట్టారు. (Da Nang) డానాంగ్ ప్రాంతంలో మరణించాడని తెల్పారు.

స్టీవ్ జీవితం ముగిసిందని తెలిసి అదొక పని పూర్తియిందా అనిపించింది. నిరంతరము భయంతో కనిపెట్టిన అనుభవాన్నే నేను ఎదుర్కున్నాను. ఆ తర్వాత 10 రోజులకు నాకొక ఫోను వచ్చింది. నీ కుమారుని శవాన్ని నీవు గుర్తించి సంతకం చేయాలి. ఎందుకనగా అతని మరణము సంభవించిన ప్రాంతము విదేశము అది ఆగస్టు నెల $100^0$ గల ఎండ సమయంలో నా భర్త వాహనం నడపలేని అసహాయుడిగా నున్నందున నేనే ధైర్యం చేయవలసి వచ్చింది.

ఒక తల్లిగా ఈ అనుభవం గుండెల్ని పిండేసే బాధతో నలిగిపోతూ ఆ ప్రాంతం చేరాను. నేను వెళ్ళేసరికి నల్లని సూటుతో ఒక వ్యక్తి కనిపెడ్తూ ఆహ్వానించాడు. ఒక సీలు చేయబడిన పెట్టెలో నున్న చెక్కరంగుగల ముఖమును చూపాడు. ఆ దేహం ఒక పొలంలో చనిపోయి పడివున్న తర్వాత రెండు రోజులకు కనుక్కున్నారని తెల్పారు. సగభాగాన్ని చూపారు. బెల్టు క్రింది భాగం ఉన్నట్లుగా లేదు. నేను స్టీవ్ అను నా బిడ్డగా గుర్తించానని సంతకం చేసాను. నా భర్త పూర్తిగా ఆరోగ్యం కోలుకోలేదని నాకు తెలుసు. యీ బాధను ఎట్లు ఎదుర్కున్నాడో నాకర్ధం కాలేదు. మా జీవితంలో నిండైన విషాదం ఎదుర్కున్న చీకటి దుఃఖ అనుభవం, క్రీస్తు గెత్సెమనెలో దుఃఖంలో (Cup of suffering) బాధతో నిండిన గిన్నె అనుభవం యిదేనా అనిపించింది. ఏ కార్యక్రమమైనా తప్పదు కదా! స్టీవ్ జ్ఞాపకార్ధ కూటంలో పాడిన పాట యేసు చేతుల్లో క్షేమంగా నున్నాడు అనే పాట మమ్ములను ఆదరించింది. మేము స్టీవ్ ఫోటోతోపాటు రక్షణ కార్యం తెలుపు సందేశాన్ని చిన్న కార్డుపై ప్రింటుచేసాము. మావలె తల్లులు తండ్రులు బిడ్డలను యుద్ధంలో కోల్పోయిన వారికి ఆదరణ కల్గుతుందని ఆశించాము.

ఎప్పటికప్పుడు క్రొత్తగ మరణించిన వారి పేర్లు వారి కుటుంబీకులు అడ్రసులను సంపాదించి ఈ జ్ఞాపకార్ధ కార్డులను పంపసాగాము. ఎందుకనగా మనమీలోకంలో బిడ్డలను కోల్పోయననూ గొప్ప నిరీక్షణ ఉందనియు. అశాశ్వత లోకంలో జీవిస్తూ శాశ్వతంగా నిత్యత్వంలో జీవించే ధన్యత విశ్వాసులముగా మన కుందని ధైర్యపర్చుట మా విధిగా భావించాము.

ఆ తర్వాత 5 సంవత్సరాలు చాలా త్వరగా గడిచిపోయాయి. వియత్నాల యుద్ధం

ముగిసింది. నెమ్మదిగా కాలమేమో గాయాన్ని మాన్పుతుందని నమ్మాము. అప్పటికి నా ప్రథమ పుత్రుని వయస్సు 23 సంవత్సరాలు. వాడిపేరు టీమ్ (Tim) 1973 సంవత్సరంలో పోలీస్ అకాడమీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసికున్నాడు.

## మూడవ విషాదం

23 సంవత్సరాల యువకుని ఉత్సాహం క్రీస్తు విశ్వాసిగా ఎంత ఆకర్షణీయంగా ఉంటుందో నని అతనిగొంతులోనె అర్ధమయింది. నేను కూడా ఆతృతతో అతని రాకకై వేచియున్నాను. అతని ఫోను మధ్యాహ్నం వచ్చింది. యింట్లో వాళ్లనాన్నతో నా యిద్దరి పిల్లలతో టిమ్ వస్తున్న వార్తా తెల్పాను. ఆ క్షణంలో మరొక ఫోనుకాలు విన్పించింది. అది ఫోలీస్ ఆఫీసరు గారి నుండని గ్రహించాము. యీ హోర వార్త వినడానికే మమ్మును బ్రతికి వుంచావా దేవా అని బిగ్గరగా ఎలుగెత్తి ఏడ్వాలనిపించింది. ఎందుకింత విషాదాన్ని నాకందించుచున్నారీ ప్రభువు? అనిపించింది. ఆ వార్త ఏదనగా "బాగా త్రాగినముగ్గురు వ్యక్తులున్న ట్రక్ దారి తప్పి టిమ్ ప్రయాణంచే వాహనాన్ని ఢీకొట్టంది. టిమ్‌తో పాటు రాన్ యిద్దరు కలిసి ఘోర మరణం ఎదుర్కొన్నారు. మీ నుండి సలహాలు కావాలి. వారి భూస్థాపన గూర్చి మీరు ఏవిధమైన ప్రయత్నాలు చేయాలని నిర్ణయంలో ఉన్నారో తెలుపాలని వేచియున్నాము" ఆ క్షణం మా నోటినుండి మాట రాలేదు. అతను మంచి స్నేహితులతో భక్తిలో ఆత్మీయతలో పెంపొందానని తనతోపాటుగా స్నేహితులు కూడా బాప్తీస్మం తీసుకున్నారని తెల్పగా ఎంతో ఆనందిచాము. టిమ్ చాలా అందమైన యువకుడు చిన్నప్పుడు చాలా సర్దాగా ఉండేవాడు. 1973 ఆగస్టు 1 వతేదీ తప్పక నాకు ఫోను చేస్తాడని తెలుసు ఎందుకంటే ప్రతి నెల మొదటి తారీఖు నేను పండుగవలె జరుపుకుంటాను. "అమ్మా, ఏంచేస్తున్నావు? ఈ నెల ఎలా వేడుక ఆరంభించావు? అనగానే, నీ నుండి ఫోనుకై కనిపెడ్తున్నానన్నాను. అమ్మ ఇంకా సరిగ్గ 5 రోజుల్లో నేను నా స్నేహితుడైన (Ron) రాన్‌తో కలిసి నిన్ను చూడడానికి వస్తున్నాము. నేను నీకెన్నో కబుర్లు చెప్పాలి. దేవుడు నా పట్ల ఎన్ని గొప్పకార్యాలు చేసారో చెప్పాలని ఉంది. నా కళ్ళల్లో మెరుపు, నా అడుగుల్లో స్ప్రింగు, యివన్నీ నా ఉత్సాహాన్ని కనపర్చేలాగ నా కథ ఎందరికో మేల్కొలుపు కావాలని ఆశుందమ్మా" అన్నాడు. నమ్మలేని నిజమా! అవాక్కయ్యాము. కొన్ని గంటలముందు ఉత్సాహంతో మాట్లాడిన టిమ్ మరణించి

క్షణంలో పరలోకం చేరిపోయాడా? యిప్పటికే పరలోకంలో నా రెండవ బిడ్డ చేరి ఉన్నాడు. ఎంతో ఉత్సాహంతో టిమ్ తన ఆత్మీయ అనుభవాల్ని మాతో పంచుకోవాలని వస్తున్నట్లు తెల్పినవాడెలా చనిపోతాడు? ఆ సమయంలో అలస్కా పాస్టరుగారు ఫోన్ చేసారు.

"ఈ యవ్వనస్తుల మరణం మమ్ములను దిగ్భ్రాంతుల్ని చేసింది. ఎంతో గొప్ప విశ్వాసుల మరణం అనామకంగా నిలిచిపోవుట మంచిది కాదు. వీరి ఆత్మీయానుభవగాథలు వీరి జీవితఘట్టాలు ఘనంగా వివరించాలి అని ఆదరణ వాక్యాలు చెప్పారు. నేను ఆ పాస్టరుగారికి కృతజ్ఞత తెల్పాను. త్వరలో జ్ఞాపకార్ధకూటము జరుపుతామని తెల్పాము. ఆ పాస్టర్‌గారిచ్చిన అద్భుత సాక్ష్యము మా టిమ్ గూర్చి మా ఆత్మలను సేద ్వంది. మీ అబ్బాయి టిమ్ చాలా అపురూప వ్యక్తిత్వము గల కుఱ్ఱవాడు మొదట్లో చాలా సౌమ్యంగా నెమ్మదిగా ఉండేవాడు. క్రీస్తు సందేశాలు తనని ప్రభావితం చేయగా మెరపు వీరుడిగా ఉత్సాహవంతుడైన విశ్వాసిగా మారాడు. అతని జీవితాన్ని గమనించి అతని స్నేహితుడు రాన్ తన జీవితాన్ని క్రీస్తుకై సమర్పించాడు. అప్పటికే ఆత్మ జాలరిగా మారిన టిమ్‌ను బట్టి నేను దేవుని స్తుతించాను. మీ బిడ్డ ఆత్మీయ స్థితికై మీరు ఆనందించండి. దేవుని అమృత హస్తాలలో నున్నారు. మన జీవితం ఆ నిత్యజీవం పొందుటకే గదా! వాడు మీ కంటే ముందుగా ఆ దివ్యస్థానం చేరాడని ధైర్యపడండి. దేవునికి మీ పట్ల ప్రత్యేక ప్రణాళిక ఉంది. రెండు యవ్వన బిడ్డలను రక్షణానుభవంపొందిన యవ్వనులను పరలోక మారసుల్ని చేసిన ఘనతతో మీ సేవ కొనసాగించి అనేక గాయపడిన తల్లులకు సేద్ఛంది. అదే దేవుడు మీకిచ్చిన బాధ్యతగా గుర్తించండి అన్నారు.

("Two boys killed by drunk driver on the Alaska high way") యిద్దరు కుఱ్ఱవాళ్ళను త్రాగుబోతు డ్రైవరువల్ల అలస్కారోడ్డుపై వీర మరణం పొందారు."యీ మాట స్థానిక న్యూస్‌పరులో ముద్రించారు. యిద్దరు అమ్మాయిలీ వార్త చదివి అవాక్కయ్యారు. టిమ్ వారికి వ్రాసిన ఉత్తరాలగూర్చి వివరించారు. సరిగ్గ అతని మరణము ముందు ప్రయాణించబోవునప్పుడు చాలా మంది అతని ఆత్మీయస్థితిని గూర్చి సవివరంగా తెల్పాడట. అతని అనుభవసాక్ష్యంలో కొన్ని మాటలేమనగా "నేను

నీ యెడల అల్లరిగా ప్రవర్తించినందుకు క్షమించు. నేనిప్పుడు మంచి క్రైస్తవుడిగా మారాను" టిమ్ చాలా చురుకైన బిడ్డగా గ్రహించి దేవుని స్తుతించాను. బరువైన గుండెతో అతని శవాన్ని భద్రపర్చు గదిని చేరాను. టిమ్ మరణించిన స్థలం నుండి మా ప్రాంతం చేరుటకు కొంత వ్యవధి పట్టింది. (Yukon) (యూకాన్) నుండి యిద్దరి శవాల్ని పెట్టెలలో భద్రపర్చి తెచ్చారు. ఎవరియింటికి వారిని చేర్చారు. జ్ఞాపకార్ధకూట ంకై సిద్దపడ్డాము. శవపేటిక భద్రపర్చు స్థలంనుండి మరొక ఫోనువచ్చింది. సరిగ్గా 5 సంవత్సరాల క్రితం నా రెండవ కుమారుడు స్టీవ్ సైనికునిగా మరణించగ యిదే స్థలంలో శవాన్ని శవపేటికలో నుంచారు. ఆయన గుండె పగిలే రీతిగా దుఃఖంతో మాట్లాడారు. "అమ్మా, నా జీవితంలో యీ రీతిగా ఒకే కుటుంబంలో యవ్వనంలో నున్న యిద్దరి మరణవార్తలను నీకు అందిస్తూ శవము గుర్తుపట్టుటకు తల్లిగా నీకు ఈ వార్తను తెలిపే దౌర్భాగ్యస్థితి కల్గినందులకు చింతిన్నాను. యూకాన్ ప్రాంతం కెనడా అంచులోనున్నట్లు ప్రపంచపటం చూచి గుర్తించాను. అది విదేశం కావున ఆ శవమును స్వంతం చేసికోవాలంటే కొన్ని ప్రయాణాలు పూర్తి చేయగల్గాలి. శవం మాదేనని గుర్తించి సంతకాలు పెట్టాలి. మళ్ళ ఆ నెల ఆగస్టు గనుక ఎండచాల విపరీతంగా ఉంది. నేనా మార్చురీ సమీపించగా గతంలో నున్న అదే ప్రాంతం, ఎఱ్ఱని తివాచీపై అదే సైజు సమీధి పెట్టి, అదేగది గోడల డెకరేషన్‌తో, అదే వ్యక్తి పొట్టివాడు నల్లని సూటుతో నిలిచి యుండగా గత 5 సంవత్సరాల అనుభవం మరలా నేను ఎదుర్కున్నాను. ఎంత వింత విషాదాన్ని దేవుడు నాకందించారు! యిది ఆయన కిష్టమయిందా! యిది సాధ్యమా! ఏ తల్లికయినా యింతటి చేదుజ్ఞాపకా లుంటాయా? గొప్ప విశ్వాసిగా సేవలో లీనమై దేవుని ఘనపర్చే మా కుటుంబంలో విశ్వాసులైన యిద్దరి యవ్వనస్తుల అకస్మిక మరణాల అనుభవం ఎందుకు? అవిరామంగా వర్షించే కన్నీరు తుడుచుకోవడానికి ఓపికలేనంత నీర్సం ఆవరించగా శవపేతికను దీర్ఘంగా చూచుకుంటూ కూలబడిపోయాను.

ఆ పెట్టెలోనున్న శవం గుర్తించడానికి నేనెరిగిన 23 సంవత్సరాల నా టిమ్ శరీరంగా లేదు. విభిన్నాకారంలో ఉంది నేనున్న శవమున్న గదికి సమీపంలో ఉంది. నేనున్న శవమున్న గదికి సమీపంలో తాజా గడ్డివాసనలు నన్ను తెప్పరిల్లజేసాయి. దగ్గరున్న కిటికీగుండా చూస్తూంటే టిమ్ నవ్వుతూ నా వైపు చూస్తున్నట్లుంది. అతని

చుట్టూ బంగారు రంగు తెలుపు కలబోసిన వింత దృశ్యం కన్పించింది. "అమ్మా, ఏడ్వవద్దు. నేనిక్కడలేను. దేవుని బంగారు సింహాసనము సమీపాన ఆనందంగా నిలిచాను" అకాస్మాత్తుగా ఆదరణ ప్రేమ అనే దుప్పటి కప్పుకున్నట్లు భావన కల్గింది. ఆక్షణంలో దేవుడు నన్ను మరింతగా ప్రేమిస్తున్నారనే భావం మెరుపులా నన్ను తాకింది. నేను నా ప్రియదేవుని బిడ్డను. నన్ను ఎన్నడూ విడువక ఎడబాయక దీవించేవాడు. దుఃఖబాధల్లో ఎన్నడూ మనల్ని ఎడబాయడు. అది ముమ్మాటికి పచ్చినిజము. నాకీలోకంలో ఎన్ని బాధలెదురైనా నా దైవ సన్నిధి నేనెన్నడూ దూరపర్చదు నాకు అతిసమీపంగా నా ప్రభువు సమీపంగా నా ప్రభువు నాతో ఉన్నారు. టిమ్ అతని స్నేహితుడు రాన్ యిద్దరి జ్ఞాపకార్ధ కూటాన్ని ఏర్పరిచాము రాన్ నా కుమారుని సాక్ష్యం ద్వారా రక్షింపబడి, వారి తల్లిదండ్రులను ఒకవారం క్రితమే ప్రభుని రక్షనానుభవంలోకి నడిపించారు. వీరిద్దరి జీవితానుభావాలు స్ధానిక క్రైస్తవ మాసపత్రికలల్లో ప్రచురించారు.

"మరణము అనేది నిత్యజీవానికి ఆరంభం"

గతంలో టిమ్ మరణానికి ముందు నాతో అతని ఆత్మీయ స్థితిని పంచుకోవాలని ఆశించగా దేవని చిత్తంలో పత్రికలద్వారా టీవి ద్వారా ప్రపంచమంతా అతని అద్భుత దైవానుభవ సాక్షాన్ని ప్రచురించి దేవుని మహిమార్ధం అతని మరణాన్ని సిద్ధపర్చారని దేవుని స్తుతించాను ఆ తర్వాత స్థానికంగా పనిచేసే పాస్టరు గారు టిమ్ జ్ఞాపకర్ధా కూటం తర్వాత మమ్ములను సందర్శించారు. "అమ్మా, నేను మీ గూర్చి ఎక్కువ దుఃక పడను ఎందుకనగా మీరు ఒక బిడ్డను కోల్పోయి నిబ్బరంగ దేవుని చిత్తంగా అంగీకరించిన స్థైర్యాన్ని పొందారని గుర్తించాను.నాకు అంతరంగంలో ఆరని దీపంగా దైవశక్తి నిరంతరము అందించే వెచ్చని ఆదరణ నన్ను నిలబెట్టిందనియు అదే అచంచల శక్తిని అందిస్తుందని అది అర్ధం చేసికొనుట ద్వారా యితరులను ఆదరిస్తూ సహాయమందించుట ద్వారా లభ్యంకాగలదని తెలిసింది. గతంలో సైనికుడైన స్టీవ్ మరణం నాలో కొంత ఉపశమనాన్నిచ్చింది. ఏదో ఒక రోజు మరణము తప్పదేమో నన్న భయం ప్రతిరోజూ నన్ను వెంటాడింది. యోబు చెప్పినట్లు నేను భయపడిందే నేను ఎదురున్నానని సమర్ధించుకొన్నాను. కొంత త్వరగ ఆ గాయం నుండి కాలము నేర్పిన పాఠాలు నేర్చుకో గల్గాను కానీ టిమ్ మరణము నాకు అశాంతి నన్ను వెంటాడింది.

స్టీవ్ మరణము కేన్సర్ లేదా ఎయిడ్స్ రోగులు మరణానికి కనిపెడ్తున్న రోగితల్లిగా కనిపెట్టిన మరణమే కావచ్చు. కొన్ని నెలలు భయంతో భారంతో బెంగతో గడిపాను కానీ, శ్రమ బాధకు ఒక ముగింపు గనుక స్టీవ్ మరణము ముగిసింది. నా నుండి నా దేవుని చేతుల్లోకి వెళ్ళడానే నిరీక్షణ మిగిలింది. నా టిమ్ మరణం చాలా అకస్మికంగా సంభవించింది. ఆరోగ్యంగా ఆనందంగా యిల్లు చేరాని కోరికతో కనిపెట్టే సమయంలో నిర్జీవంగా కన్పించిన టిమ్ జీవితము సాంకేతాలు లేని స్థితిలో నిలిచింది" అమ్మా, నేను యింటికి వచ్చేస్తున్నా" అని ఉత్సాహంగా పలికిన ఫోను స్వరం నన్ను వెటాడుతూనే ఉంది. ఆ క్షణం ఎంత మధురమైనదో ఆలోచించే సమయంలో ఎంత విషాదము ఎదుర్కోవలసివచ్చింది. మరణం ఎదుర్కొనె సిద్ధపాటు లేదు అకస్మిక మరణాన్ని ఎదుర్కొన్న ప్రతి తల్లి గుండెకోత ఎంత ఘోరమైనది. అల్లారుముద్దుగా పెంచుకొన్న ప్రధమపుత్రుడి ఉనికి, తల్లిగా కొత్త అనుభవమిస్తూ, అమ్మా, అన్న పిలుపులో మాతృత్వపు మమతలు, హృదయాంతరంగ పొరల్లో పొర్లి ఉబికే పాలతో తనివితీరా ఆకలి వ్వున తల్లి కొత్త అనుభవాలన్ని అంత తేలిగ్గ మరిచి పోగలదా? భయం గొల్పే వేళల్లో అమ్మా అన్న ఆర్థనాదంతో పాటు అక్కున చేర్చుకొని ముద్దాడిన జ్ఞాపకాలు మర్చిపోదగినవా? తప్పుడు గురిలో గతి తప్పిగాయపడిన వేళల్లో వాడి ఏడ్పు గుండెల్లో కలవరాన్ని రేపి ఆదుకున్న క్షణాలు, మొదటిగా స్కూల్లో ఒంటరిగా విడిచిన వేళల్లో "అమ్మా, నీవేకావాలన్న మాటల్లో మమతలు, స్కూల్లో ఎదుర్కున్న చేదు అనుభవాలు ఉపాధ్యాయులతో సంప్రతించి సరిచేసిన వేళలు, మంచి మార్కులతో ఉత్తీర్ణుడయిన వేళల్లో మంచి బహుమతులు తీపి వంటకాలతో ఆనందపర్చిన వేళలు ప్రతి తల్లి మంచి యువకుడుగా ఉన్నత శిఖరాలందుకొని మంచి భార్యతో బిడ్డలతో ఆనందంగా గడపాలని పగటి కలలు కనే వేళల్లో, వృద్ధాప్యంలో బిడ్డల నీడలో సేదతీర్చుకొని జీవిత పోరాటంలో అలసిన వేళల్లో సడలిన మోకాళ్ళు దృఢపర్చు సంతానము మొగ్గలోనె దూరమయితే ఆతల్లి ఆక్రందన ఎవరు తీర్చగలరు? ఆ దివ్య దేవుడే సృష్టికర్తకు ఆ బాధ తెలుసు అంతే.

రోమా 8:28 "దేవుని ప్రేమించువారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడినవారికి మేలు కలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని ఎరుగుదుము." "అన్ని సమకూడి దేవుని చిత్తంలో" జరుగుతుందని నమ్మాలంటే

కాలం నేర్పాలి. దేవుడెన్నడూ నమ్మదినవాడే. మంచి మాటలనే ప్లాస్టిక్కు వంటి ఆత్మీయ సత్యాలు గుండెల్లో దాగిన గాఢ విశాదమనే తాళంచెవికి తాళం కాదు. ఏమి కోరుకుంటరంటే ఆప్యాయతలో గాఢ ఆలింగనములో మౌనంగా కార్చే సానుభూతితో నిండిన వెచ్చని కన్నీటి ధారతో "అమ్మా, నిన్ను నేను ప్రేమిస్తున్నాను. దేవుడు కూడా నిన్ను ప్రేమిస్తున్నాడు" యీ మాట ఆదరించగలదని ఆశించాను. యితరులు చూస్తున్నారని దుఃఖం వెలుబుచ్చాలని ఏడ్వాలని ఎవరూ కోరుకోరు. కానీ, విశ్వాసి మరణిస్తే, అతను దేవుని దగ్గరుంటాడు. కానీ అతని సన్నిహితులంతా గుండెలనిండా దుఃఖము, విషాదం, మానసిక గాయాల నుండి స్రవించే రక్తధారల బాధ మిగిలే ఉంటుంది.

# అధ్యాయము - 3

# శోకపాత్రను సహించుట

"When grief is the freshest, words should be the fewest"

"మానసిక బాధ ఎంత తాజాదైతే మాటలంత కొద్దివిగా ఉంటాయి"

బాధతో నిండిన శోకపాత్రను ఎలా సహించాలి? నేను దేవుని సన్నిధిలో ఆదరణ పొంది కన్నీటి ప్రవాహాన్ని ఉపసంహరించుకోగల్గిన వెంటనే మరి కొందరి శోకానుభవాన్ని ఎదుర్కొనుటకు మెళకువలను తెల్పాను.

ఒకసారి బట్టల షాపులో పనిచేస్తూ ఒక స్త్రీ తన బిడ్డను కోల్పోగా, కన్నీటిని తుడుచు కోలేని దుఃఖసాగరంలో మునిగిపోయింది. షాపులోని కస్టమర్ల ముందు ఏడ్పు ఆపుకోలేక నాతో సంప్రదించింది. ఆమె కూడా ఒక విశ్వాసి గనుక ఆమెకు నేను చెప్పిన సలహా ఏమనగా.."అమ్మా, మంచి భావాలున్న పాటల కేసెట్లు విచారము వెలిబుచ్చేది ఎన్నుకొని వాటిని వింటూవుండాలి. ఎవరూ సమీపంగా ఉండకుండా చూచుకో. నీ మంచం చేరి ఏ ఫోనుకూడా నిన్ను అభ్యంతరపర్చని రీతిగా చూచుకొని

కేవలం ఏకాంతంలో ఆ ప్రశాంతమైన సంగీతాన్ని వినాలి. కొంత సమయం అంటే 30 నిమిషాలు కేటాయించి దిండుపై ఆనుకొని ఏడ్చేసి గుండె భారం తొలగించుకోవాలి. దేవుడు నిన్ను ప్రేమిస్తున్నాడని దృఢంగా నమ్మాలి. రెండవరోజు 29 నిమిషాలు ఏడ్వాలి ఒక్కొక్క రోజు ఒక్కొక్క నిమిషము తగ్గిస్తూ ఏడ్చేసెయ్యాలి. సరిగ్గ ఒక నెల తిరిగే సరికి నీ దుఃఖం సున్నాగా మిగులుతుంది. నా సలహాపాటించిన స్త్రీ, ఒక వారం తర్వాత నెమ్మది పొందింది.

కీర్తనలు 84:5-7 "నీ వలన బలము నొందు జనులు ధన్యులు వారు బాకాలోయలో బడి వెళ్ళుచు దానిని జలమయంగా చేయుదురు. తొలకరివాన దానిన దీవెనలతో కప్పును. ప్రతివాడును సియోనులో దేవుని సన్నిధిలో కనబడును"

సరిగ్గ టిమ్‌ను పోగొట్టుకున్న తర్వాత క్రమముగా నా దుఃఖం నుండి నెమ్మది పొందగానే, నావలె బిడ్డలను కోల్పోయిన తల్లులను సంప్రతిస్తూ, వారికి ధైర్యం చెప్తూ క్రీస్తు ప్రేమను పంచుట కారంభించాను. వియత్నంలో మరణించిన సైనికుల తల్లులతోపాటు వాహనాల ద్వారా అకస్మికమరణం ఎదుర్కొన్న వారిని చేరి వారిని ఆదరించి ఆప్యాయత ప్రేమ అనే దుప్పటి కప్పుటకు ప్రయత్నంచాను. నాకప్పటికే యిద్దరు బిడ్డలను పరలోకవారసుల్ని చేసాను గానీ యింకా మున్ముందు ఏగోకానుభవం దాగివుందో నాకు తెలియదు కదా!

## మన హృదయాల్లో నుంచుకోగల మంచి భావాలు

1. మన హృదయాల్లో పేరాశ బదులు దయను దాయాలి.
2. కోపానికి బదులు చిరునవ్వు చిందించాలి.
3. నేను అనే పదాల్ని తక్కువ మనము అనే మాట మాట్లాడాలి.
4. ఏడ్పునకు బదులు నవ్వు కావాలి.
5. మన దారిలో పువ్వులుండాలి, సమాధులు తక్కువ కావాలి.

## చీకటి తర్వాత వెలుగు వస్తుంది.

గాయపడిన హృదయమా,
నేనెలా యీ గుండె బాధను భరించాలని ఆలోచిస్తున్నావా?

ఎన్నో ప్రణాళికలు ఆటంకాలయ్యాయా?

ఎన్నో కలలు వీగిపోయాయా?

నిరీక్షణ విపులమయిందా?

ఎందుకని? మాకై సంభవించాలా?

నాకే యీ దుఃఖం కావాలా?

అయితే మెల్లని స్వరము వినగల చెవులున్నాయా?

నా ప్రియ బిడ్డా, నేను నీకు అతి సమీపంగా వున్నాను. నీవు నా సన్నిధి అనుభవించకపోవచ్చు. నా రెక్కల నీడలో నేను కప్పాను. యీ నిశీధరాత్రిలో నేను నీ చేయి పట్టుకొని నడిపిస్తున్నాను గమనించావా?

శోకపూరిత హృదయమా,

దుఃఖిస్తూ కృషించిపోకుమా!

నేను నీకు కన్నీళ్ళనిచ్చింది నీ ఆవేశపు పొంగును అణచుటకొరకై

నీ దుఃకాన్ని దిగమ్రింగుకోవద్దు

అది స్వస్థత పొందేలా కన్నీరు ప్రవహించనీయి

అదే నీకు ఉపశమనాన్నిస్తుంది

అయితే దుఃఖపడువారు ధన్యులని చెప్పాను.

ప్రియబిడ్డా, నీవు నా సొత్తు

నా ముఖాన్ని వెదకు. నా వాగ్దానాలు చేపట్టు. నీకసాధ్యం కావచ్చు ఉదయాన్నే

నీకు ఆనందం ఉదయిస్తుంది. అది నీకు చాలా కాలము పడ్తుంది. నీ గాయపడి పగిలిన హృదయాన్ని సరి చేయగలను. చాలాసార్లు అనుభవిస్తున్న శోకపూరిత రాత్రి అనంతమైనదిగా కన్పిస్తుంది. నేను వాగ్దానం చేసినట్లు తప్పక ఉదయంవుంది.

Help me to remembar Lord,

That nothing will happen to day

That you and I can't handle togather

ప్రభూ, ఈ రోజు సంభవించినది నీవు నేను కలసి సమర్థించుకోగలమని నాకు పదే పదే గుర్తించుకొను కృప నిచ్చి సహాయం చేయండి. ఆమెన్.

## అధ్యాయము - 3

# నాల్గవ విషాదము

ఏదైనా కారు చీకటిగా మారక ముందు మసక చీకటగుతుంది. అనుభవమంటే ఏమిటి? నీవు కోరుకున్నది నీకు లభించకపోతే, నీకున్నది అందుకున్నదే నీవు ఎదుర్కున్న అనుభవమని తెలసికో. శ్రమ ఎదుర్కున్న ప్రతి వ్యక్తికి ఒకే ప్రశ్న వుంటుంది. నాకే యీ బాధరావాలా? ఎందుకని? నా కుటుంబంలో మొదటి యిద్దరు బిడ్డలూ నాకు దొరక లేదెందుకు? వీరిని కోల్పోయిన తర్వాత మొదటి రెండు సంవత్సరాలుగా యిదే బాధతో కుమిలి పోయాను. క్రమంగా నా హృదయములో గాయం రక్తము స్రవించుట ఆగి మానుగాయమైంది. నా మిగిలిన యిద్దరి బిడ్డల ప్రేమలో దేవుని ప్రేమను చూస్తూ ప్రభువు పిలిచే వరకూ నా యిద్దరి బిడ్డలతో సమయము గడిపేస్తూ ప్రశాంతంగా జీవించాలని నిశ్చయించు కోగల్గాను. నాకిప్పుడున్నది రెండు కండ్లుగా యిద్దరు కుమారులు, లారీ, బర్నీలు 20 సంవత్సరాలు, 17 సంవత్సరాల యువకులు. నా మూడవ కుమారుడు లారీ రెండు సంవత్సరాల జూనియర్ కాలేజీ విద్య పూర్తిచేసికున్నాడు అది 1995

జూన్ 13వ తారీఖు శుక్రవారం. నా జీవితంలో భయంకరమైన బాధను ఎదుర్కున్న రోజు. నా కుమారుడు తన తరగతిలో ప్రెసిడెంట్‌గా నున్నాడు. స్కూలు సంగీతంలో పాల్గొన్నాడు.  ఎన్నో స్కాలర్‌షిప్‌లు పొందాడు. క్రైస్తవ సంగీత బృందంతో యిటీవల రష్యా కూడ వెళ్ళి ఆనందయాత్ర ముగించి మమ్ములను ఆనందపర్చాడు. ఆ రోజుల్లో ప్రఖ్యాత ప్రసంగీకుడు నా కుమారునికి  అత్యంత ప్రతిభగల విధ్యార్ధిగా ప్రశంసించి అవార్డు అందించారు. ఆ రోజు వారి సంగీత బృందాన్ని విజయపతాకంతో నడపించాడు. జాతీయగీతాన్ని ఆలపించారు. ఆపాస్టరు గారు తల్లిదండ్రులముగా మంచి బిడ్డను పొందినందుకు అభినందిస్తూ “మీ కారులో పెద్ద ట్రంకు ఖాళీగా ఉంచాలి. తన ప్రశంసలతో నిండిన అభినందన బహుమతులు నింపుకోవాలికదా!” అన్నారు. ఆయన చెప్పిన మాటల్లో, “అమ్మా, మీ అబ్బాయి లారీతో నేను ముచ్చటించాను దేవుని కృప ఉంది. దేవుడు అద్భుతంగా మీ అబ్బాయినుపయోగించుకోగలరనే నా ఆకాంక్ష, దీవెనలు” అన్నారు. యీ మాటలు వింటూ తన్మయత్వంతో దేవుని స్తుతించాము. గత గాయాలను మాన్పుకొని బ్రతికిన యిద్దరి బిడ్డల ద్వారా దేవుడు ఆనందం మా జీవితాల్లో నింపుచున్నారని సంబరపడిపోయాను. వాడు సంపాదించిన అభినందనల రిబ్బన్లు బంగారు పథకాలు, కప్పులు దాచివుంచాము. మేమంత చాలా అతిశయించి గర్వపడ్డాము దేవుని ఘున పర్చాము.

ఆ రోజు అనుకోని రీతిగా నాతోబుట్టువు చెల్లి తన భర్తతో నన్ను చూడడానికి వస్తానంది. మొదటి బాబు టిమ్ మరణం తర్వాత తిరిగి కలిసికొనుట ఆనందపర్చింది. ఆ రోజు ఫాదర్స్‌డే కూడా ముందుంది. అంతలో లారీ స్నేహితుడు లారీ నోటు పుస్తకము కావాలని ఫోనుచేసాడు. అది లారీ జీవితం గమనించండని తెల్పాడు. (Larry's big red youth Sruggle note book)  లారీ పెద్ద ఎఱ్ఱని యువకుల పోరాటం గూర్చిన పుస్తకం. అకస్మాత్తుగా లారీ గదిని చేరి అతని పుస్తకాలు వెదకసాగాను. అసభ్యకరమైన బొమ్మలున్న పుస్తకాలు, క్యాసెట్లు, టేపులున్నాయి. సొదొమా గొమొర్రా కాలంలో నున్న పాప కార్యాలుగా హోమో సెక్స్ అనే (యిద్దరి పురుషుల మధ్య లైంగికసబంధం) విచిత్ర పాపం సూచించే పుస్తకాలన్ని లభించాయి. ఒక వేళ స్కూల్లో యీ పాపాన్ని ఖండిస్తూ వీరు చేపట్టిన ప్రాజెక్టు వివరాలని నన్ను నేను సమర్ధించుకున్నాను. అప్పటికే స్కూలు

విద్య ముగిసింది. మెల్లగా నా గుండెల్లో దడ ఆరంభమయింది. నాకు ఆలోచించే వ్యవధి లేదు. ఎన్నో ప్రశ్నలున్నాయి. నేనింకా కూలిపోలేదా అన్న నీర్సం ఆవరించింది. నేను నా భర్త బిల్ అప్పటికే ఎందరో అభాగ్యులు వ్యక్తులను కోల్పోయిన వారిని ఆదరిస్తూ స్వచ్ఛంద సేవలతో లీనమయ్యాము. యీ భయంకర ఆపదలో నలిగిపోయిన బిడ్డలతో బాధపడు కటుంబాలకొరకు ఏ నాడూ ప్రయాసపడలేదు సరికదా, ఆ రకమైన శ్రమతో పరిచయాలు లేవు. లారీ గదిలో కన్పించిన వన్నీ కారులో దింపాను. యింట్లో అవి ఉంచాలనిపించలేదు. గతంలో నా కారులో లారీ అభినందనలతో కూడిన బహుమతులతో నిండగా నేడు చెత్త విషయాలతో పాపం నిండివుంది. నా కుమారునికి సమాచారం పంపాను. తర్వాత రోజు మా చెల్లి ని కలిసికొనే స్థలంలో 8 గంటలకు కలిసికోమని చిన్న ఉత్తరముంచాను. అంతేకాదు నీ గదిలో దొరికినవి తీసి నా కారులో పెట్టాను. నీవు పొరపాటున వెతుక్కుంటావని తలంచానని వ్రాసాను. నా చేతులు అసహనంతో వణుకుతున్నాయి. నా గుండె దడదడ బాధతో కొట్టుకుంటుంది. నా గుండెపై పెద్ద ఏనుగు ఎక్కి తొక్కుతున్నంత బాధ మిగిలింది. నా ఉత్తరంలో నా ప్రేమను లారీపై వ్యక్తము చేసాను. బాబూ నేను నిన్ను ప్రేమిస్తున్నానని గ్రహించు. "యీ బాధతో నా గుండె అవిసిపోయి ఊపిరి ఆగిపోతుందా అనిపించింది. ఎవరో పీకనొక్కిన భావం కల్గి కలవరంతో గజగజాడిపోయాను. నా కంటినిండా నీరు ప్రవహిస్తుంది. నా కారులో కూర్చుని డ్రైవింగ్ సీటులో నుండినను కళ్ళు మసకగానుండి క్లిష్టపరిస్థితి ఎదుర్కున్నాను. నా చెల్లిని కలిసినప్పుడు ఏమిటలా ఉన్నావు. జబ్బుగా ఉన్నావా? అన్నారు. నా చెల్లి జానెట్ పైన్ ఆపిలు పండ్లు తెచ్చింది. అంతట 8 గంటలు అయింది. లారీ మమ్ములను కలిసికోడానికి వచ్చాడు. దేవుడు దయగలవాడు. నా బిడ్డను చంపి నేను చనిపోతే బాగుండుననిపించిన భావం మెల్లగా సద్దుమణిగింది. లారీ అసహనంగా కన్పించాడు. పాటలు ప్రాక్టీసువల్ల నీర్సంగా ఉంది నేను వెళ్ళాలి అన్నాడు. మేమంతా హోటలు గది చేరాము. నాకయితే నిద్రలేదు. దిండుపై తలవాల్చి ఏడుస్తూ నిద్రపోయాను. నా భర్త నన్ను చూచి "బార్బరా ఏమిటలా నీర్సంగా ఉన్నావు? ఏమయిందీ" అన్నారు. "బిల్, నాకు గుండెపోటు వచ్చినంత బాధగా ఉంది. నేను మరణిస్తున్నానా అన్నట్లుంది. నెమ్మదిగా నామనస్సులో మాట బయటపెట్టాను. "లారీ

గదిలో నాకు తను ఒక హోమోసెక్స్ పాపిగా గుర్తించి బాధపడ్తున్నాను.” “అరె, వాడొక మంచి క్రైస్తవ విశ్వాసి కదా” బిల్ తెల్పాడు. బిల్ ఉదయాన్నే యింటికి బయలుదేరాడు నేను లారీతో మాట్లాడి సరిచేయాలన్నాడు. బిల్ యిప్పుడు 25 మైళ్ళు ప్రయాణం చేసి తిరిగి 25 మైళ్ళు తిరిగి రావాలి అని బాధపడ్తుండగా” ఎందుకీ ప్రయాణం? అని చెల్లి జానెట్ ప్రశ్నించింది” మీరిద్దరూ గొడవపడ్డారా ఏంటి? అంతలో బిల్ తిరిగి మమ్ములను చేరాడు.

“బార్బరా, నేను లారీతో మాట్లాడాను నీవూహించినట్లు అతను పాపంలో లేదు” అన్నాడు. నేనయితే నమ్మలేకపోతున్నాను. చివరకు యిల్లు చేరాము. లారీ ఉన్నాడు. తన రహస్యాలన్ని బట్ట బయలుయ్యాయని తెగ చిరాకుపడిపోతున్నాడు. బాబూ లారీ, యీ కథ ఏమిటి? నీ గదిలో దొరికిన వస్తువుల గతి ఏమి? వ్యగ్గ కూర్చుని వివరించ గలవా? అని దీనంగా బ్రతిమిలాడాను. అతని గంంతులోని తీవ్రతను నేనేనాడూ వినలేదు. బహు కఠినమైన కరుకైన స్వరంతో ఎదిరించి మాట్లాడగానే నాకుడి చేయి అతని చెంపపై దెబ్బతగిలించాను. లారీ అకాస్మాత్తుగా నన్ను తాకుచూ రెండు భుజాలపై చేతులుంచి బలంగా వెనక్కు త్రోసేసాడు. సరిగ్గ తాతగారి గడియారాన్ని తాకేలా పడ్డాను. హఠాత్తుగా జరిగిన ఘటనతో అవాక్కయ్యాను. నమ్మలేకపోయాను అంతేకాదు గది వదిలి తలుపు గట్టిగా మూసేస్తూ బయటకు పరిగెత్తాడు. ఆ తర్వాత అతని గదిలో ఏడుస్తూనిలిచాడు. అతనిని ఓదార్చాలా అనిపించిందిగానీ 20 సుదీర్ఘ సంవత్సరాలు పెంచుకున్న కుమారుడు కుటుంబ గౌరవాన్ని మంట కల్పుచున్నాడా? మరింత కోపంతో తల్లులు ఏదైనా మాట్లాడగలరని అర్ధమయింది.

“నీవు యీ పాపంలో నుండుట కంటే చచ్చినా మాకు మేలే” యీ రీతిగా తిట ్టాలని వున్నా, నేను నా బిడ్డను గుండెలకు హత్తుకొని ఓదార్చాలనిపించింది. కెలిడియా స్కోపులో డిజైన్లు మారినట్లు నాలో భావాలన్నీ ముసిరి బాధపెట్టాయి. యీ పరిస్థితుల్లో పిల్లలకు బుద్ధి చెప్పాలంటే వారికిచ్చిన కారు తిరిగి తీసుకోవాలి. డబ్బు చేతికివ్వరాదు యివన్ని పనిచేయకపోవచ్చునని భావించాను. గంటలకొలది ఒంటరిగా కన్నీరు కార్చాను. ఆరాత్రి ఎవరికీ భోజనం లేదు. ఈ పరిస్థితుల్లో ప్రార్థనా సహాయం కోరాను. నా వంటి తల్లులు మరెవరైనా నాకు సహాయపడగలరని కోరాను. అంతలో యిల్లు

చేరాను. ఆశ్చర్యపడు విషయాన్ని ఎదుర్కున్నాను. లారీ గది ఖాళీగా ఉంది. గంట క్రితం యిల్లు విడిచి ఎటో వెళ్ళిపోయాడు. తన గోడపై పాదర్స్‌డే, మదర్స్‌డే తను మాకిచ్చిన అందమైన కార్డు అతికించిఉంది.

To the most wonderful mother of the year.

ఈ సంవత్సరం మదర్స్‌డే లో, అద్భుతమైన తల్లికి (శుభాకాంక్షలు) శూన్యమైన గదిలో నా మనస్సంతా శూన్యమైపోయింది. వెంటనే నా భర్త బిల్‌కి ఫోన్ చేసాను. లారీ ఎక్కడికీ వెళ్ళలేదులే తప్పక తిరిగి వస్తాడు" అన్నాడు. నా బిడ్డ పాపపు జీవితాన్ని తలస్తూ కొన్ని నెలలు చింతిస్తూ యింట్లోనే వున్నాను. గోడమీద పేపరులోనున్న గులాబీలు లెక్కిస్తూ మౌనంగా ఉండిపోయాను. సరుకులు తేవడానికి కూడా బయటకు రావాలనిపించలేదు. నా కుమారుడిని తిరిగి చూడగలనా? అని ఆలోచించేదాన్ని, నాకు తెలిసినవారికి స్నేహితులకు నా స్థితి ఏమి చెప్పుకోగలను? నేరభావంతో దుఃఖిస్తూ ఉండిపోయాను. నా చిన్న బాబు చిన్న హోటల్లో పని చేసేవాడు. కనీసం అతనికి తిండిగడుస్తుందని తృప్తి పడ్డాను. నా భర్త పాప్‌కార్న్ తినేవాడు. నాకు తిండిధ్యాస ఉండేదికాదు. నా నిరాశకు విరుగుడు కావాలని నా భర్త బిల్ తపించాడు. సైకాలజిస్ట్ డాక్టరు వెల్స్‌ను సంప్రతించాడు. ఆయన నా భర్తకు వ్యక్తిగత స్నేహితుడు. అమ్మా, నిన్ను నీవు నేరస్తురాలిగ ఎంచుకోవద్దు. మనమంతా కొన్ని నిర్ణయాలు చేసికోవాలి. యిది చాలా నల్లరంగులోనున్న పటముగా అంగీకరించాలి. ఒక వేళ మీ అబ్బాయిని నీవు ఎదుర్కుంటే అతని మార్పు గూర్చి మాట్లాడవద్దు. అన్నిటిని మార్చగలవాడు దేవుడేనని బైబిలు వాక్యాలు చెప్పగలను గానీ ఆ డాక్టరు చెప్పిన సందేశాలు నాకు రుచించలేదు. కొందరయితే మీ అబ్బాయి వేసుకొన్న చొక్కా దైవభక్తులకు పంపితే, అతనిలో దయ్యాన్ని వదిలిపొమ్మని ప్రార్థించగలరని కొన్ని ప్రార్థనా క్లాత్, నూనె సీసాలు ప్రార్థించి పంపేవారు. ఎందరో భక్తులను సంప్రతించి ప్రార్థనలు చేయించాను. అప్పటికి 11 నెలలుగా లారీ యిల్లు వదలిపెట్టగా డాక్టరు మాటలు బట్ట అతను క్రొత్త స్నేహితులతో క్రొత్త పాపజీవితానికి అలవాటు పడి ఉంటాడని చెప్పారు. డాక్టరు నన్ను గమనించి చాలా డిప్రెషన్‌లో దిగింది. ఏదోరోజు ఆత్మహత్య ప్రయత్నం చేయగలదని నా భర్తకు వార్నింగ్ యిచ్చారు. నన్ను ఏదైనా ఆస్పత్రిలో ఉంచాలని ఆశించగా నా భర్త

డబ్బు ఖర్చుకాగలదని ఆలోచించాడు.

నా భర్త బిల్ బయటకు వెళ్ళగానే నా కారులో వేగంగా డ్రయివ్ చేస్తూ చనిపోతే మంచిదా! అని ఆలోచించాను. వెంటనే మరలా, మరణ తప్పి అంగవైకల్యం కల్గి బ్రతకాలంటే మరీ దుర్భరజీవితం కల్గుతుందనిపించింది. వెంటనే దేవుని ప్రేమ నన్ను ఆవరించిన భావం కల్గింది. మౌనంగా ప్రార్థించాను. ప్రభువా, నాలో కల్గిన యీ చెడుభావాలకై క్షమించు. నా బిడ్డ లారీను నేను నీ సిలువలో మేకు కొట్టి (సుత్తి ద్వారా) నా బిడ్డను పూర్తిగా నీకే సమర్పించేస్తున్నాను. నేను నీకే యిస్తున్నాను. యింటికి వచ్చినా సరే నేను లారీని చూడను. ఏదైనా జరగనీ, యీ 11నెలలు కఠినశిక్ష నాకు చాలు నీకే సమస్తభారం సిలువలో అప్పగించేసానయ్యా" అన్నాను.

ఏది ఏమయినా నీవే చూచుకో ప్రభువా, యిదే శ్రమకు తాళముచెవి. యీ భావం నాలో కలుగగానే మిలియన్ల దీపాలు నాలో వెలిగినట్లు భావించాను. అప్పటివరకు నా గుండెపై ఏనుగు ఎక్కి తొక్కినట్లు, నా పళ్ళు బిగిచిపోయినట్లు ఎవరో గొంతు రగ్గుకప్పి నొక్కేసినట్లు తలంచాను. అదంతా సమసిపోయింది. నాకే ఎందుకింత బాధ అనే బాధకరమైన ఆలోచనలన్నీ పూర్తిగా మటుమాయమయ్యాయి.

యోబు 13:15 "ఇదిగో ఆయన నన్ను చంపినను, నేను ఆయన కొరకు కనిపెట్టుచున్నాను. ఆయన సన్నిధిని నా ప్రవర్తన న్యాయమని రుజువుపరతును" యోబు వైరాగ్యం నాకు నచ్చింది. నేను కారులో బయటకు వెళ్ళి తిరిగి యిల్లు చేరేసరికి నా గుండెబరువు తగ్గి నాలో క్రొత్తపాట ఆరంభమైంది. 11నెలలుగా పాటపాడని నేను ఎలుగెత్తి, నా స్వరమెత్తి నా దేవుని కీర్తిస్తాను. నారాజైన క్రీస్తు రానైయున్నారు. ఆయనకే స్తుతి మహిమ ఘనత ప్రభావము చెల్లుగాక అంటూ పాడాను. నా భర్తకు ఫోన్ చేసి మాట్లాడాను. ఆహా! ఎంత మార్పు ఎలా వచ్చింది? ఎక్కడికి వెళ్ళావు? అని అడుగగా, డిస్నీల్యాండు చూస్తూ కారులో ప్రమాదం ఎదుర్కొని మరణించదలిచాను. దేవుని స్వరం నన్నాపింది. నా బిడ్డను సిలువలో మేకుకు కొట్టేసాను. What ever Lord ఏదిఏమైనా ప్రభూ అనే భావంనాలో రాగానే నా మనస్సు తేలికయింది.

నాకు పిచ్చిపట్టిందని బిల్ తలంచాడు. ఎక్కడికీ వెళ్ళకు. యింటి దగ్గరే ఉండు

అన్నాడు. నీవు సరియైన స్థితికి చేరావు. నిన్ను ఆస్పత్రిలో పెట్టాలంటే డబ్బులు లేవని బాధపడ్డాను. దేవునికే స్తుతి అన్నాడు.

## తప్పి పోయిన కుమారుడు తాత్కాలికంగా యిల్లు చేరుట

ఆ మరుసటి రోజు 11 నెలల తర్వాత నా తప్పిపోయిన కుమారుడు లారీ యిల్లు చేరాడు. నేను మ్యూజిక్ రికార్డు పెట్టుకొని 11 నెలలుగా యిల్లు శుభ్రం చేయని స్థితిని బట్టి పనిలో పడిపోయాను. అమ్మా, నీకు స్పెషల్ ఫుడ్ తెచ్చాను చూడు అన్నాడు. హనీ, నీవు తిరిగి వచ్చావు అంతే చాలు అన్నాను. యిద్దరం ఆనందంగా కలిసి తిన్నాము. కాస్త భయంగా పిరికిగా కన్పించాడు. గతం గూర్చి గుర్తు చేయలేదు ఏదో పిచ్చాపాటీ మాట్లాడి తిరిగి వెళ్ళిపోయాడు. ఆ తరువాత వారం నా భర్తతో చివరి బాబుతో మాట్లాడాలని వచ్చాడు. యీ రీతిగా వచ్చి ఏదో మాట్లాడి వెళ్ళిపోయేవాడు. ఆ తర్వాత రోజులో నా చిన్న కొడుకు పెండ్లి చేసికొన్నాడు. అతనికి తోటి పెండ్లి కొడుకుగా లారీ నిలబడ్డాడు. ఆ తర్వాత లారీ UCLA కోర్సులో గ్యాడ్యుయేషన్ పొందాడు. మేమంతా ఆనందించాము. నా గుండెల్లో అనుమానం మాత్రం తొలగిపోలేదు. ఆత్మీయంగా ఏ మాత్రం అతని సంభాషణల్లో క్రీస్తు గూర్చి సంధర్భము లేనందున నా అనుమానం ఎక్కువయింది. పాత జీవితంలోనె ఉంటున్నాడా?

1979 సంవత్సరంలో తన జీవితగాధ వ్రాయమని పబ్లిషర్లు కోరారు. నా యిద్దరి బిడ్డలు పరలోకం చేరుట వరకే తెలుసుగానీ మూడవకుమారుడగు లారీ పాపస్థితి గూర్చి ఎక్కువ ఎవరికీ తెలియదు.

నేనొకరోజు సూటిగా నా కుమారుడిని ప్రశ్నించాను. "బాబూ లారీ, నీ గూర్చి నేను వ్రాసే పుస్తకంలో వివరిస్తే నీకభ్యంతరమా? అన్నాను. "నా కేమీ లెక్కలేదు, నీ యిష్టం" అని నిర్లక్ష్యంగా చెప్పాడు. నేను ధైర్యంగా వ్రాసేస్తానని గ్రహించలేదు. పబ్లిషర్లు నన్ను తిరిగి ప్రోత్సహించారు. "అమ్మా, పరిశుద్ధాత్ముడు మిమ్ములను నడిపిస్తారు. మీ పనిలో మీరు సాగిపొండి దేవుని దీవెన మీపై ఉంది" అన్నారు.

సరిగ్గా 8 వారాలలో నా పుస్తక రచన పూర్తయింది. 1979 వ సంవత్సరం. లారీ ఒకసారి యింటికి వచ్చినప్పుడు ఆ పుస్తకం ప్రచురమగుట చూచాడు. నా పుస్తకం

ప్రపంచాన్ని కదిలించింది. అనేక ఫోన్లు, రేడియో, టెలివిజన్లలో ప్రశంసల పరంపరలతో ఉక్కిరిబిక్కిరయ్యాను.

(Where does a Mother go to resign) ఒక తల్లి ఎక్కడ పదవీవిరమణ చేయగలదు?

1977లో మేము హోమోసెక్స్ పాపంలో నలిగిపోవు బిడ్డల తల్లిదండ్రుల ఆదరణ కై సేవాకార్యక్రమాలారంభించాము. కంపూటరు ద్వారా సలహాలందించుట SPAT ULA అనే పేరుతో ఒక సంస్థ సహాయమందిస్తూ ఎందరికో ఊరట కల్గిస్తున్నాము. వారము నకొకసారి మీటింగులు నిర్వహించి సలహాలందించి శాంతితో జీవించుటకు ప్రోత్సహించ సాగాము.  నా పుస్తకము ఆ దేశమంతా మంచి పేరుతెచ్చింది. నా కుమారుని మానసికస్థితి దిగజారింది. ఒకరోజు చాలా కోపంగా యిల్లు చేరాడు. చేతిలో ఒక బైబీలు గతంలో ఎర్రపుస్తకము విసిరికొట్టాడు నాకివేమీ చెందవు. నాకిష్టమువచ్చినట్లు నేను జీవిస్తానన్నాడు. తిరిగి వెళ్ళిపోయాడు నన్ను నేను నమ్మలేక పోయాను. ఒకసారి ఫోనుచేసాడు. ” అమ్మా, నీవు నా గూర్చి వ్రాసిన విషయాలు ప్రతి గల్లీలో వుంచగా అందరూ చదవడం నన్ను సిగ్గు పర్చింది. టీ.వి రేడియోలో నా గూర్చి చెప్పడం నాకు తలదించేస్తుంది. “నీవే వ్రాయమని చెప్పావుగా అన్నాను. ఊరికే చెప్పాను గానీ నిజంగా వ్రాసేస్తావని తలంచలేదన్నాడు. నేను ఒకమ్మాయితో ప్రేమలో పడ్డాను నేను నా పేరు మార్చుకొని నా జీవితం మీకు దూరంగా జీవించదలచాను అన్నాడు. మీరెవరినీ ఇక ఎన్నడూ చూడాలని యిష్టత లేదు. ఇక తిరిగి రాను న్నాడు.

“సరే, నీవెన్నుకున్న లోకం పాపం నిండినది నేను వ్రాసిన పుస్తకం ఆ పాపం నుండి ఎందరినో విడిపిస్తుంది. నీవు నీ బ్రతుకు మార్చుకో. నేను రెండు పనులు చేయగలను. నిన్ను ప్రేమించగలను. నీ కోసం ప్రార్థించగలను. నా మరణము వరకు నేనీ పని చేస్తాను. అవధులు లేకుండా ప్రేమించగలను అవిరామంగా కనిపెడ్తాను నీ కోసం. నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను బాబూ” అన్నాను. నేను దీనంగా వేడుకున్న అభ్యర్ధనకు ఏమాత్రం చలించలేదు సరికదా “నేను నిన్ను చూడను, చూడదలచను” అన్నాడు. అన్నట్లే పేరు వూరు మార్చుకొని దూరంగా సాగిపోయాడు. మమ్ములను శాశ్వతంగా పూర్తిగా నిరాకరించాడు అంతే – నేను దేవునితో చెప్పిన నిబంధన 3

సంవత్సరాల తర్వాత మరలా జ్ఞాపకమొచ్చింది. "ఏది ఏమైనా ప్రభూ "యీ భావం నన్ను సవాలు చేసింది. ఆ తర్వాత 6 సుదీర్ఘ సంవత్సరాలు లారీ విషయాలు నాకు చేరలేదు. ఏ ఫోనుగానీ ఉత్తరంగాని లేదు. నా గుండె నిబ్బరంగా ఉంచుకున్నాను. నవ్వు విలువ గ్రహించాను. నేరభావాల్ని ఎలా ఎదుర్కోవాలో నేర్చుకున్నాను. ఉద్రేకపూరిత హిస్టీరియా భావాలు ఎలా ఎదుర్కోవాలి? అన్నిటికీ మంచి నిరీక్షణ గూర్చి ఎక్కువ అనుభవం ద్వారా తెలిసికున్నాను.

ఒక తల్లి తన కుమారునిపై చూపుప్రేమ టార్చ్‌లైటు పట్టుకొని చీకట్లో వెదికే ప్రేమవంటిది. 'అమ్మా, ఎందుకీ లైటుపట్టుకున్నావు? బాబూ ఈ టార్చ్‌లైటు నీ చీకటిలో శాశ్వతంగా వెలుగు నింపుతుంది. అది తిరిగి నీవు యిల్లు చేరేవరకు వెలుగుతూనే ఉంటుంది. అది నీ కాళ్ళు యిక తిరగలేవని తిరిగి వచ్చేవరకు నా హృదయం నీ కొరకు తపిస్తుంది.

తల్లిగా నా దీన ప్రార్థన ఒక్కటే ఎడతెగక చేసే విజ్ఞాపనలో ప్రభూ, నా బిడ్డను సంరక్షించు ఏ ఆపదా రానీయకు దానికి జవాబుగా నా బిడ్డా నేను నిన్ను సంరక్షిస్తాను. సరే ప్రభూ, నీ చిత్తం జరగనీయండి.

ఓ తల్లీ, దేవుని దీపం యింకా వెలుగుతుందా? నీ బిడ్డ తిరిగి రావాలననే కోరిక నెరవేరుతుంది. నన్ను శాంతితో ఆనందంతో నేను కోరుకున్న వ్యక్తిగా సేవించాలనే నీ సంకల్పం నిరీక్షణ కోల్పోకు తల్లీ.

## నీ జీవితం నీకు దుర్భరంగా తోస్తుందా?

1. నీ జీవితములో కష్టాలనెదుర్కోవాలంటే కొన్ని కిటుకులున్నాయి.

2. ఈ కష్టాలన్నీ నీవే పరీక్షించాలని ప్రయత్నించకు. నీలో నీవే కృంగిపోకు నీవు చేయగల్గిన పనులన్నీ నీవు చేస్తూ సమస్తాన్ని దేవుని చేతుల్లో ఉంచు. ఆయనే ప్రతి పని సరి చేస్తాడని నిరీక్షించు దేవునిపై ఆధారపడాలి. నీకపజయం రానీయడు. ఆయననే ప్రతిపనీ చేయడానికి అప్పగించుకో.

3. దేవుని నడిపింపుకై శ్రద్ధతో ప్రార్థించు, అదే దారి దేవుడు నీకు చూపించుచున్నారని

నమ్ము. యీ నడిపింపు నమ్మదగినదిగా ఎంచుకో. దానిపై పూర్తిగా ఆధారపడు. నీకు అపజయంలేదు. రాదు. ధైర్యంగా నిబ్బరంగా వుండు.

4. ప్రశాంతమైన మనస్సు కావాలని ప్రార్థించు నీవు కలవరపడితే నీ సమస్యలన్ని నిన్ను కలవరపెడ్తాయి. నీవు శాంతంతో ఆలోచిస్తే అన్ని సర్దుకుంటాయి. బాధతో అనెమ్మదితో మంచి నిర్ణయాలు స్వయంగా చేసుకోలేవు.

5. నీ మనోభావాలను విశ్వాసంతో నిలుపుకో అట్టి సృజనాత్మకంగా జనించిన విశ్వాసం నిన్ను సరియైనదారిలోకి నడిపిస్తుంది. పదే పదే దైవవాక్యం ఉచ్చరించుకో.

యెషయా 26:3 ఎవరి మనస్సు నీమీద ఆనుకుంటుందో వారిని పూర్ణశాంతిగలవానిగా కాపాడుదువు. యెషయా 30:15 మీరు ఊరకుండి నమ్ముట వలన మీకు బలముకల్గును.

యోహాను 14:27 నా శాంతినే మీకనుగ్రహించుచున్నాను.

6. ఎదుర్కొన్న కష్టాలన్నీ సమసిపోతాయి పరిస్థితులన్ని మార్పులు రావచ్చు. దేవుని సహాయముతో ప్రతిపని సమర్థించుకో

7. ప్రతి చీకటిలో వెలుగుంటుంది. వెలుగుకై నిరీక్షించు. దేవుని ప్రేమయే ఆ వెలుగు. చీకటిని నిర్భయంగా ఎదుర్కో. కీర్తన 119:105 “నీ వాక్యము నా పాదములకు దీపము. నా త్రోవకు వెలుగు.

8. “నీలోనున్న సృజనాత్మకశక్తులను జ్ఞానాల్ని, బలాన్ని ఏ సమస్యనైనా జయప్రదంగా మల్చుకోగలమని తలంచాలి.

9. దేవుడు శ్రద్ధవహించగలడని నమ్మాలి ఆయన ప్రేమిస్తాడని తలంచాలి. ఆయన ప్రేమిస్తాడని తలంచాలి. నీకు సహాయకుడని విశ్వసించాలి. ఆయన వైపు చూడాలి. కృతజ్ఞతతో ఆయన సహాయాన్ని కోరుకో.

10. దేవుడు మనకు ఆపత్కాలంలో నమ్మకొనదగిన సహాయకుడు. మంచిరోజు మనకెప్పుడూ ముందుంటుంది.

11. యీ లోకంలో ఆనందాలు విచారాలన్ని ఆహ్వానించదగినవే. అవి సరియైన కాలంలో మన కందుతాయి. ధైర్యంతో ఎదుర్కో దేవుడు ఇమ్మానుయేలుగా ఉంటాడు.

# అధ్యాయము - 4

# అసాధ్యములన్నీ సాధ్యములు కాగలవు

మన జీవితం మనమూహించిన దానికంటే సులువైనదే. అసాధ్యమైనది సాధ్యమని నమ్మాలి. అసహనాల్ని ఓర్పుతో భరించాలి. ప్రతి విషయాన్ని చిరునవ్వుతోనె ఎదుర్కోవాలి.

నా జీవితంలో యిద్దరి బిడ్డలు పరలోకములో చేరారు, మరొకడు నన్ను నా ప్రేమను కాదని దూరమయ్యాడు. అతని పేరు ఊరు మార్చుకున్నానని అధికార

పూర్వకంగా తెలియచేయు పత్రాన్ని పంపాడు.

యాకోబు 1:1-2 "శోధనలో పడునప్పుడు సంతోషించాలని యాకోబు పత్రికలో తెల్పాడు. విశ్వాసపరీక్షలో శ్రమ ఓర్పు ఓర్పు పరీక్షను పరీక్షని నిరీక్షణ అనే ఫలితాల నిస్తాడు. యిదే అనుభవాలన్ని మనల్ని పరిపూర్ణులను చేస్తుంది. నా కయితే నాకు మరికొన్ని శ్రమనిచ్చి నాలో పరిపూర్ణ ఆత్మీయ పరిపక్వత అభివృద్ధిని నాలో నెలకొల్పుటకు ప్రణాళిక కల్గియున్నాడని గ్రహించాను. నా కుమారుడు లారీ నన్ను వదలి దూరమైనది మొదలు నాతో ఆరంభించిన సమస్య మూడేళ్ళక్రితం చావుకై తెగించిన రాత్రి దేవుడు మెల్లని స్వరంతో మాట్లాడి సిలువకు నా కుమారుడి జ్ఞాపకాలు మేకులతో కొట్టానన్న సత్యం ఎన్నడూ మరువలేదు. నీవు గాయపడ్డావా? ఆబాధను అంగీకరించు

"When you are down and out lift up your head and shout I am down and out"

నీవు బాధలలో నిరాశలో కృంగియున్నావా నీ తలపైకెత్తు కేకవేస్తూ పాడు. "నేను కృంగి నేలపై పడియున్నాను. కాని దేవుని సహాయంతో పైకి లేస్తాను హల్లెలూయా. బాధకు అంతం చేరే ప్రయాణం ఉంటుంది. బాధలు మనలను ఉత్తమ వ్యక్తులుగా మార్చ గలవు. బాధను భరిస్తూ సాగిపోతే ఆతీవ్రత పల్చబడి నెమ్మది నీలో నిలుస్తుంది. యిర్మియా 29:11 "నేను మిమ్ములను గూర్చి ఉద్దేశించిన సంగతులను నేనెరుగుదును. రాబోవు కాలమందు మీకు నిరీక్షణ కలుగునట్లు అవి సమాధానకరమైన ఉద్దేశములేగాని హానికరమైనవి కావు. ఇదే యెహోవా వాక్కు"

ఏది ఏమైనా ప్రభూ! నీ చిత్తానికి నన్ను నేను సమర్పించుకోగలననే నిశ్చయత నాకు దుఃఖం నుండి ఉపశమనం కల్గించి. నన్ను నేనే బాధనుండి పైకి లేచి నా సేవా కార్యక్రమాలన్ని ఆరంభించాను. మీ కుమారుడిప్పుడెట్లున్నాడు? అని అడిగిన వారికి నా జవాబు ఒక్కటే "నా కుమారుడు లారీ, నన్ను కాదని వెళ్ళిపోయాడు. పేరు మార్చుకున్నాడు. నన్ను తిరిగి చూడనన్నాడు. నేను దేవుని నమ్ముతాను. ప్రేమిస్తాను నా బిడ్డలారీని ప్రేమించాను. ఎప్పటికీ ప్రేమిస్తూనే ఉంటాను. నాతోటి బిడ్డల నిరాదరణ నెదుర్కొనే తల్లిదండ్రులను కూడా ప్రేమిస్తూ ప్రార్థిస్తూ ఉండగలను. నా కుమారుని

నిరాదరణను ఎదుర్కున్న గాయపడిన హృదయ వేదన ఎట్లున్నదనగా, రూత్‌గ్రహెం రచనలో అర్ధం గ్రహించాను.

నా కుమారుని పిలుపుకై వేచియున్నాను. ఏ రోజైనా ఒక్క ఫోన్‌కాల్ గానీ, ఒక ఉత్తరము గానీ ఒక చిన్న చీటీగానీ నీ కోసం ఆలోచిస్తున్నానన్న కార్డుగానీ నా పేరున వస్తుందనే నిరీక్షిస్తున్నాను. నా మోకాళ్ళు వంచి నా పాదాలు మరచి దీనంగా రాత్రివేళ చేసే ప్రార్ధనలో అతనిపక్షంగా పరలోకంలో కృపాసనాన్ని కదలించే కన్నీటి విజ్ఞాపన దైవ సన్నిధి చేరుతుందని నిరీక్షణ ఉంది.

“ఊరకుండి కనిపెట్టు” అన్న మెల్లని స్వరం విన్పించింది. ప్రతి దినం, ప్రతినెల, ప్రతి సంవత్సరం యింకా మరెన్నో సంవత్సరాలు, జీవిత చరమాంకం చేరేవరకూ నా బిడ్డను ప్రేమిస్తూ ఏది ఏమైనా ప్రభూ అని అంటాను. తప్పిపోయిన కుమారుని కథలో కుమారుని తండ్రి ఆహ్వానించుటకు వేచియున్నాడు. నేను కూడా అదే పని చేసాను. అదే నిరీక్షణ ఎంత గొప్ప క్రియకాగలదు! నిరీక్షించే వారిపట్ల దయ ప్రేమ కల్గిన దేవుడు మనకున్నాడు. నీ నిరీక్షనను నీవు కోల్పోతే, మరలా ఆ ఆ నిరీక్షణా దీపాన్ని వెలిగించాలి. తిరిగి నిరీక్షన పుడ్తుంది. దేవుని చెంత ఎదురు చూస్తూ తలపెట్టేవారికి నూతన బలం పొందగలరు. పక్షిరాజువలె ఎగుర గలరు. అలకయ పరుగెత్తుచూ సొమ్మసిల్లక నడిచి పోగలరు.

<u>**సొరంగప్రయాణం**</u>

కష్టాలు భరిస్తూ జీవన యాత్ర సాగించడాన్ని సొరంగ ప్రయాణంతో పోల్చవచ్చు దారిలో ఊపిరి సలపకపోవచ్చు.చిమ్మచీకటి ఆవరిస్తుంది. సొరంగం చివరి వరకు చీకటి కన్పిస్తుంది. మౌనంగా ప్రార్థించాను. నిద్రరాదు చివరకు సొరంగం దాటిరాగానే వెలుగు కన్పిస్తుంది. పక్షుల స్వరాలు విన్పిస్తాయి. అదే దేవుడిచ్చే జవాబు సొరంగం చివర వెలుగుంది. నమ్మకంగల క్రైస్తవుడు నడుస్తూనే ఉండాలి. చివరిగా వెలుగు చూడాలి. ఒక్కొక్కసారి చిన్న పద్యాలు గొప్ప సత్యాల్ని తెల్పిలేవు.

**పరిస్థితుల్ని అంగీకరించాలి**

అన్ని సమయస్యలను అంగీకరించడం ఒకే జవాబు అసహానం ఆవరిస్తుంది. చాలాసార్లు ఎందుకంటె, ఎవరినో, ఏ స్థలాన్నో ఏ వస్తువునో, ఏ పరిస్థితినో అంగీకరించ లేవు. దేవుడెప్పుడూ పొరపాటు చేయడు. ఉన్నదున్నట్లు అంగీకరించినపుడే మనస్సులో నెమ్మది కల్గి ఆనందించగలము. మార్పు అనేది బయటనుండి పొందలేము గానీ మనమే మన దృక్పథాన్ని మార్చుకోవాలని నేర్చుకున్నాను. మనమెదుర్కునే కష్టాలే మనకు తీయని స్మృతులుగా మారవచ్చు మన జీవితమెన్నడూ సరియైనది కాదు గానీ క్రీస్తు ఒక్కడే సరియైనవాడు. నా పరిచర్యలో వ్రాస్తున్న న్యూస్ లెటర్ అందుకున్న స్త్రీ నుంచి వచ్చిన వాడు నన్ను చాలా ఆనందపర్చింది.

ప్రియమైన బార్బారా, నీవు ప్రతినెల పంపే ఆహ్లాదకరమైన ఉత్తరం నన్ను ఆనందపర్చింది. యీ మధ్య నా కేన్సరు వల్ల కళ్ళు చూపుతగ్గింది. నా భర్త నా భర్త చదవగల్గి నాకు వినిపిస్తున్నందుకు సంతోషిస్తున్నాను. నా రెండు కాళ్ళు ఆపరేషన్‌లో కోల్పోయి జారెడు కుర్చీకి పరిమితమయ్యాను. నా కుమారుడు నాకు సహాయపడడానికి నా దగ్గరకు చేరాడు. యిన్ని బాధల్లో నీ ప్రోత్సాహకరమైన ఉత్తరాలు నన్ను ఉజ్జీవపర్చి క్రీస్తును ప్రేమించే ధన్యతనిస్తున్నాయి వందనాలు.

కష్టాలు దాటివెళ్తూ తీపి అనుభవాలు పొందచ్చునని గ్రహించాను. కొన్నిసార్లు గుండెల్లో బాధ కత్తులు తిరుగుచున్నట్లుంటుంది. లేదా భగ భగ మంటరగిలేలా అనిపిస్తుంది. పచ్చికారం పుండుపై జల్లినట్లుంటుంది. లోపల గుండెల్లో చెప్పుకోలేని బాధ రగిలిపోతూ ఉన్నప్పుడు చివరకు అదంతా నేర్చుకొనుటకే దోహదమవుతుంది. యితరులతో మన బాధ పంచుకున్నప్పుడు ఏ సంస్థయినా సహాయాన్నందించినప్పుడు మరింత అర్థం చేసికోగల విశాల హృదయులం కాగలము.

CHORN, BURN, YEARN AND LEARN, Finally TURN. మన సమస్యలన్నీ క్రీస్తు సిలువలో మేకునకు కొట్టి ఆయన అద్భుతపాదాల కర్పిస్తే మన భారాలన్నీ తొలిగిపోతాయి. మన అవ్యవస్థ స్థితి సందేశమగును. Mess, Message గా మారుతుంది. మన Tests అన్నీ Testimony గా పరీక్షలన్ని సాక్షాలుగా మారిపోతాయి. మన Scar చివరకు Star గా మారిపోతుంది. మన గాయపుమచ్చలు

నక్షత్రాలవుతాయి.

1పేతురు 5:9 లోకమందు మీ సహోదరులయందు ఈ విధమైన శ్రమలే నెరవేరుచున్నవని యెరిగి విశ్వామందు స్థిరులై వానిని ఎదురించుడి సైతానును ఎదురించుటకు సిద్ధంగా ఉండాలి. మనము ఈస్టరు వ్యక్తులముగా పునరుత్థానశక్తితో నిరీక్షణతో ఉండాలి గానీ దుఃఖంతో మంచి శుక్రవారము భావములతో విచారాల ప్రపంచం నుండి పైకి లేవాలి. మన మెల్లప్పుడు యితరులనుండి నేర్చుకోగలము. విశ్వాసముతో ఒంటరిగానున్నను ప్రేమ పంచగలము. నిరాశలో నుంటే ఆనందానందించ గలము. శ్రమలోనున్నప్పుడు శాంతిని కోరేవారిగా నుంటాము. అన్నీ శూన్యంగా ఉంటే నిరీక్షణ నేర్పిస్తాము.

విచారాలు ఎదుర్కున్నప్పుడు మాత్రమె
ఆనందం విలువ అర్థం కాగలదు
పరీక్షలో విశ్వాసము నిలుస్తుంది.
పోరాటాలున్నప్పుడే శాంతి విలువ తెలుస్తుంది.
మనము ద్రోహంనకు గురైనప్పుడే సత్యము విలువ గ్రహిస్తాము.
మనము బాధలో పోగొట్టున్న దేమయినా నా ప్రేమ నిలుస్తుంది.
ఎన్నో సంశయాలు చెలరేగినప్పుడే నిరీక్షణ అర్థవంతమవుతుంది.

ఏదైనా మనము స్వయంగా ఎదుర్కున్న శ్రమలద్వారా వివేకాన్ని నేర్చుకోగలము.

## అద్యాయము - 5

# ఆనందంగా ఉండు

సామె 17:22. ఆనందంతో నిండిన హృదయము మందుగా పనిచేస్తుంది. దుఃఖంతో ఏడిస్తే అది తడి బట్టలు ఉతుకుట వంటిదైతే హృదయము నిండా హాయిగా

నవ్వితే అది పొడి బట్టలు ఉతుక్కున్నంత శుభ్రతనిస్తుంది. ఒక నవ్వుతో సమానమైనదే మనగా ఒక వందసార్లు దుఃఖంతో చేసే ఆర్తనాదాలకు పోల్చవచ్చు.

Laughter is the Sun shine that drives winter from the human face

నవ్వనేది నీ ముఖంలో నున్న చలికాలపు వంటి బాధను తొలగించేదిగా ఉంటుంది. సూర్యకాంతిని ప్రసరింపజేస్తుంది. ఎట్టి పరిస్థితులేమైనా హాయిగా నవ్వగల్గితే నిన్ను నీవు సమర్థించుకోగలవు, యితరులను ఆనందింపజేస్తాయి. నీవు చిరకాలము హాయిగా జీవిస్తావని గుర్తించుకో నవ్వనేది నీలో నీవు ఎగిరి గంతులువేస్తున్న భావన కల్గిస్తుంది. ఆరోగ్యకరమైన వ్యక్తులు రోజులు 100 నుండి 400 సార్లు హాయిగా నవ్వుతారంట ారు. వ్యాయామము చేస్తూ 10 నిమిషాలు వ్యవధిలో పొందు లాభము ఒక రోజులో 100సార్లు నవ్వితే పొందగలదని కొందరు డాక్టర్లు తెలిపారు.

కొలస్ట్రాలు తగ్గించడానికి అమెరికాలో ఓట్‌మిల్ (Oat meal) వాడతారు. డాక్టరు అండర్సన్ (Anderson) గారి అభిప్రాయంలో 5వారాలలో చాలా మంచి ఫలితాలనిచ్చాయి. అదే వైద్యం బదులు 1 నవ్వు = 3 స్పూనుల ఓట్‌మీలు కలసి పోయినప్పుడు, అవమానముగా బాధలో నున్నప్పుడు హాయిగా నవ్వు. నేనయితే నా బాధలో ఆనందంగా ఉండాలని తలంచి Joy room అనందించే గదిని ఏర్పరచుకొన్నాను. కొన్ని వస్తువులు తయారు చేసి పెట్టుకున్నారు. కొన్ని స్నేహితులు నన్ను అభినందిస్తూ పంపే మంచి బహుమతలన్ని దాస్తాను. కొన్ని పద్యాలు కూడా వ్రాసి తన గదిలో దాచాను. (యింటికి నియమాలు) వంటి మంచి భావాలు వ్రాసి వుంచాను. నిద్రలో లేచినప్పుడు తినేటప్పుడు మంచి భావాలుంచుకోవాలి. దిగులుగా నున్నప్పుడు ఆ భావాలు నిన్ను ఉత్తేజపరుస్తాయి. నా కుమారుడు లారీ నన్ను విడిచి దూరమైన సమయంలో అతనిని అవధులు లేని ప్రేమ నేను ప్రేమించసాగాను. ఆ ప్రేమతో ఆగేది కాదు అంతం లేదు. తల్లిదండ్రుల బాధ్యత అదే. ఎవరినీ వారు మార్చలేరుగానీ బిల్లీగ్రెహం భార్య రూత్ చెప్పినట్లు నేను నా భర్తను ప్రేమించగల్గుట నా ఉద్యోగము. అతను మంచి స్థితిలో క్షేమంగా ఉండాలని కాంక్షిస్తాను. నా బిడ్డలను ప్రేమిస్తాను. వారిని ప్రభావితం చేస్తూ సంరక్షించుట యే దేవుని బాధ్యతగా నమ్మాలి.

ఏ తల్లయినా బాల్యంలో పిల్లవానికి మొదటి మూడేళ్ళలో నడకనేర్పిస్తారు. మాటలు నేర్పిస్తారు. ఆ తర్వాత 15 సంవత్సరాలు వారిని నిలబెట్టి ప్రశాంతంగా జీవించాలని చెబుతారు. రెండు పనులు తల్లి దండ్రులు చేయగలరు. ఒకటి ప్రార్థించుట, రెండవది ప్రేమించుట చాల సార్లు ఆనందము తేలిగ్గ దొరకదు. అది వెదిక్కుంటూ మనల్ని చేరుతుంది. ఒకసారి నేను ప్రసంగిస్తున్న సమయంలో నన్ను పరిచయము చేస్తున్న స్త్రీ పలికిన మాటల్లో నాకు పుస్తకానికి పేరు దొరికింది. నీటోపీని పూలగుత్తితో పూలగుత్తితో అలంకరించుకో. మనమే ఆనందాన్ని వెతుక్కోవాలి. ఆ దైవకాంతి నిన్ను తాకిన ప్రాంతం చూడాలి. ఆ కాంతి పుంజాలు నీకు కన్పిస్తాయి. ఒక రోజు ఒక తల్లికి నలుగురు బిడ్డలున్నారు. అంతా 6 సంవత్సరాలలోపు వారే. వారిని ఎవరైన సంరక్షించేవారు (baby sitters) దొరికితేనే ఆమె నాలాంటి ప్రసంగీకురాలితో ఏదైనా సంప్రతించడానికి ఖాళీగా తెగింపుచేయగలమా? ఎలా సాధ్యము. నేనొక రోజు ఆమె యిల్లు దర్శించాను. ఆమె నన్ను ఆహ్వానిస్తూ తను వెనక నున్న పెరట్లోకి వెళ్ళింది. ఆ యింటి వెనుక నున్న చిన్న దిబ్బ మీద చేతినండా డబ్బుల చిల్లర నాణేలన్నీ విసిరింది. నలుగురికి చిన్న ప్లాస్టికు సంచులనిచ్చి, అవి ఒక్కొక్కటి ఏరుకోమనే పనియిచ్చింది. ఒక గంటవరకు తలవంచి ఆ పిల్లలు ఆనందంగా ఒక్కొక్కొ నాణెము దొరకగానే సంచిలో వేసుకుటూ మురిసిపోయే పనిలో నమగ్నమయ్యారు. యీ ఆలోచనా సరళి సృజనాత్మకమైనదిగా దేవుడే సమయోచితంగా అందిస్తారని గ్రహించాలి.

ఒకప్పుడు నా పరిచయములో నున్న ఒక పాస్టరు గారు చాల నిరాశలో నలిగిపోయారు. ఏదో కాస్త ఉత్సాహంకావాలనిపించింది. ఎవరైనా దేవదూతలు ప్రత్యక్షమై కొంచెము ఆదరిస్తే బాగుండునని ఆశకల్గింది. ఎందుకో సర్ధాగా ఆ పాస్టరుగారిని సర్ధాగా ఆనందపర్చాలని తలంచి నా స్నేహితురాలు మెర్లిన్‌ని వెంట బెట్టుకొని చర్చికి వెళ్ళాను. నెమ్మదిగా బాప్తీస్మము సమయములో వాడే తెల్లని గౌనులు రెండు తీసికొన్నాము. దూతలు దర్శించినట్లు ఆ పాస్టరుకు క్షణము కన్పించి తిరిగి వచ్చేసాము. నా భర్త బిల్ మేము చేసింది వాక్యాధారం కాదనియు ఆ బట్టలు తిరిగి పెట్టేసానో లేదోనని చిరాకు పడ్డాడు. మేము తర్వాత మేమే యిద్దరము యీ దొంగపని

చేసాము. ఆయనను ఆనందపర్చామని తెల్పాము. చెప్పినవ్వించము నవ్వడమనేది ఒక్కరము ఒంటరిగా చేయలేము. ఎవరైనా గమనించాలి ఆ నవ్వులో ఏకీభవించాలి, మన ఆనందభారం పంచుకోగల్గినట్లుగా దుఃఖభారం భరించడానికి తోడుకావాలి.

1థెస్స 3:12 "ఒకని ఎడల ఒకడును, మనుష్యులందరి యెడలను, ప్రేమలో అభివృద్ధిపొంది వర్ధిల్లునట్లు ప్రభువు దయచేయును గాక!

సంతోషాన్ని దాచుకోవడానికని చిన్న పెట్టె ఏర్పరచి మంచి అనుభవాల పత్రాలు బహుమతులు దాచుకోవాలి. అదొక ఆనందం, సరదాలు యేసు కన్నీళ్లు విడిచెను. అని బైబిలులో ఉందిగానీ నవ్వాడు అని ఎక్కడా లేదు అని ఒక స్నేహితురాలితో నవ్వుతూ చెప్పాను.

యేసు అది సరిగ్గా సరిచేసినట్లు నవ్వు గూర్చి చెప్పినట్లే. యేసు సిలువలో మరణించి తిరిగి లేచుట మరింత ఆనందకరంగా చెప్పుకుంటూ ఆకాశంపై తేరి చూస్తూ ప్రభూ, మాకిచ్చిన రక్షణకై నిత్య జీవానికై వందనాలు అని చెప్తాము కదా! క్రిస్మస్ కాలంలో అంతా ఆనంద మయమున అనుభవాలే కద!

యోబు 8:21 నీకు నోటినిండా నవ్వుకలుగజేయును. ప్రహర్షముతో నీ పెదవులను నింపును"

ఫిలిప్పి 4:4 "ఆనందంచుడి మరలా చెప్పుదును ఆనందించుడి యిదే పౌలు సందేశము క్రైస్తవ జీవితమే ఆనందయాత్ర!

# అద్యాయము 6

# అపరాధభావన ఎంతవరకు?

జీవితంలో చాలా సంఘటనలు లెక్కలేనన్ని సంభవిస్తాయి.

కొన్ని క్షమించగల్గినవి. కొన్ని వివరించుటకు సాద్యముకానివి కొన్ని

బాధ్యత లేనివి, కొన్ని ఉచ్చరింపకూడని మాటలు పలికేస్తాము. ఏది ఏమైనా అవన్నీ క్షమాపణ పొందుటకు యోగ్యమైనవి. ఒక్కొక్కసారి యవ్వనురాలై బిడ్డ అవివాహితగా గర్భదారిగా తెలిస్తే ఎలా ఎదుర్కోగలము? ఏకైక పుత్రుడు త్రాగుబోతైన తర్వాత బాధ్యతారహితంగా జీవిస్తే ఎలా స్పందిస్తాము? దొంగలుగా వ్యభిచారులుగా మారిన బిడ్డలనెదుర్కొనుట సాధ్యమా? మన నేరభావాలను ఎంతకాలము భరించగలము? బైబీలు స్పష్టంగ బోధిస్తుంది.

1యోహాను 1:9 "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగిన వాడును నీతిమంతుడు గనుక సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులుగా చేయును. మన గతాన్ని మనము బాధల బరువుగా మోస్తూ జీవించలేము. తలవూరికే బాదుకుంటూ ఉండలేము. ఎన్నో అవాంఛనీయమైన సంఘటనలు మనము ఎదుర్కుంటూ వుంటాము. బైబీలులో నున్న వాక్యం క్రైస్తవ విశ్వాసి నిత్యమూ ధ్యానించుట అత్యవసరము.

ఫిలిప్పి 4:8 "ఏవి సత్యమైనవో ఏవి మాన్యమైనవో ఏవి న్యాయమైనవో ఏది పవిత్రమైనవో ఏవి రమ్యమైనవో ఏవి ఖ్యాతిగలవో వాటి మీద ద్యానముంచుకొనుడి.

యీ తలంపులతో అనుబంధంగా పౌలు చెప్పిన వాక్యం మనలను తాజా భావాలతో నింపి నూతన ఉత్సాహంతో ఆశావాదులను చేస్తుంది.

రోమా 12:2 "పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించుకొనుడి" సాధారణంగా తల్లిదండ్రులు ప్రశ్నించే ప్రశ్నయిదే" నేనెక్కడ పొరపాటుచేసాను. నాకెందుకీ శ్రమ సంభవించింది?

దేవుడు సృష్టికర్త మంచి పరిపూర్ణుడైన తండ్రి, కానీ ఆయన సృష్టించిన బిడ్డ ఆదాము ఏంచేసాడు? మనకు పెద్ద సమస్యలు ఎందుకురావు? హోమోసెక్స్ పాపంతో నున్న కుమారుని తల్లి బాధతో నాకు ఫోనుచేసి దుఃఖపడింది. అతని పాపానికి తల్లి బాధ్యురాలు కాదు. ఆ నేరభావం ఆమె మనస్సులో తొలగించుకోవాలి. అవధులు లేని ప్రేమలో తన బిడ్డను ప్రేమించుట నేర్చుకోవాలి. వంశపారంపర్యంగా సమస్యలు ఎదుర్కొంటారని కొందరి అభిప్రాయము మేమేమి పాపం చేసామని నా బిడ్డ పక్షంగా

బాధ ఎదుర్కొంటు న్నాము? అని వాపోతారు.

సామె 22:6 "బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు" పిల్లలను ప్రేమిస్తూ పర్యవసానాన్ని దేవునికే అప్పజెప్పాలి. మన బిడ్డలను మనము ప్రేమిస్తూ వుంటాము. గర్భంలో నున్నప్పుడే మన పిల్లలను చూస్తున్న దేవుడు మరింత ప్రేమ బాధ్యత కల్గియుంటాడని నమ్మాలి. ఎందరో తల్లులు ఆ క్రందన విని దీనంగా దేవుని ప్రార్థిస్తూ ఉంటాను" ప్రభువా వారిని నీ చేతులకు అప్పగిస్తున్నాను. నాకు శక్తికి మించిన బాధవుంది. నీవే వారిని ఆదరించు నేను స్వయంగా వెళ్ళి ఆదరించలేదు. "నాకేమీ పట్టదు పోనీయ్" అని ఏ తల్లీ నిర్లక్ష భావంతో జీవించదు ఒక తల్లి ఆలోచనలలో బాధపడ్తూ జుట్టంతా ఊడిపోయింది. రుమాలుచుట్టుకొని నన్ను సంప్రతించుటకు వచ్చింది. దేవుని ప్రేమ గూర్చి తెలిపి ప్రార్థించి ఓదార్చి ఆదరించగా ధైర్యం తెచ్చుకొంది. యిప్పుడు పూర్తి జుట్టుతో ఆనందంగా ఉంది. జుట్టు రావచ్చు, కడుపులో మెలిదిరిగే నొప్పి పోవచ్చు కానీ హృదయాలో గాయాలకు స్వస్థత కావాలి.

కీర్తన 32:1 "తన అతిక్రమములకు పరిహారము నొందిన వాడు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు ధన్యుడు.

నాకొక సారి తెల్లవారి 3 గంటలకు ఫోన్ వచ్చింది. ఒకతల్లి తన నోటితో చెప్తుంది. నాకు నిద్ర చాలదు. ఆమె ఏడుస్తూనే ఉంది. నా బిడ్డలలో ఒకనికి నా రొమ్ము పాలివ్వలేదు. అందేకే వాడు చెడు అలవాట్లకు గురయ్యాడని తెల్పింది. అది నిజమైన కారణం కాదు. నేను మంచి మాటలు చెప్పి ఊరటించినా, ప్రభువు దయతో ఆమె మానసిక నెమ్మది పొందింది. నా ఆఖరి కుమారుడికి బర్నీ పాట నచ్చింది. ఆ పేరే పెట్టాము. చాలా తుంటరి పనులు చేసి విసిగించేవాడు. అన్నయ్యలిద్దరి మరణం అతనిని తీవ్రంగా బాధించింది. చెప్పింది చేసేవాడు కాదు. సరిగ్గ తినేవాడు కాదు. 18వ ఏట నిర్లక్ష్యంగా కారు డ్రైవ్ చేసినందున 22సార్లు జరిమానకట్టాడు. మీ తల్లి నీకోసం దీనంగ వేడుకోవడం బాధిస్తుంది. లైసెన్సు తీసివేస్తామని అధికారులు బెదిరించారు. ఎన్నో సార్లు సెలవు పెట్టి వెళ్ళవలసి వచ్చింది. ప్రభువు కృపనుబట్టి నేడు మంచి విశ్వాసిగా నిలిచాడు. పెండ్లిచేసుకున్నాడు. మంచి సేవ చేస్తూ యిద్దరమ్మాయిల

తండ్రిగా కార్యక్రమాలు చక్కగా చేసికుంటున్నాడు. దేవునికి జీవితాన్ని సమర్పించాడు. నా బిడ్డ నేను నా కోసం ప్రార్థిస్తాడు.

నా స్నేహితులు మా ప్రయాణంకోసం భారంతో ప్రార్థిస్తూ ఆరుమంది కుటుంబంగా చేతులు పట్టి ప్రార్థించుటలో ఆహ్లాదం ఎంతో వింతైన అనుభవంగా దేవుడు చూపే ప్రేమనుబట్టి దేవుని స్తుతిస్తాను.

బిడ్డలు మనకుజీవిత కాలము పెట్టుబడి ద్వారా వచ్చే లాభాలుగా ఆనందిస్తాము.

నా ఆఖరు బిడ్డ నేరభావం తొలగించుట గూర్చిన భావాలు నాకు నేర్పాడు. నేను వాళ్ళ అన్న లారీ చిన్నప్పుడు ఏమీ తెలియనట్లున్నాడు కానీ నాకు తెలుసమ్మా అన్నాడు. Live and Let live అన్నాడు. నీవు జీవిస్తూ అతన్ని జీవించనీయి అన్నాడు. అంటే అపేక్షిస్తూ నీ పని నీవు చూచుకుంటూ దేవుని చిత్తానికి పూర్తిగా వదిలెయ్యాలన్నాడు. ఆ బాధ నాలో పచ్చిగా బాధించినప్పుడు వాడు చచ్చినా పర్వాలేదన్నట్లు భావించాలన్నాడు. వాడిని నిందించుటలో తప్పుగా ఆలోచించానన్న నేరభారం నన్ను ప్రప్రథమంగా బాధించిననూ ఆ ఊబినుండి నన్ను ప్రభువు అద్భుతంగా లేవనెత్తాడు. "What ever Lord" ఏది ఏమైనా కానీ ప్రభువా యీ మూడు మాటలు నాకు ఏనుగంత శక్తినిచ్చాయి. నిజమైన క్షమాపణా హృదయాన్ని క్రొత్త ప్రేమను దేవునిపట్ల లారీపట్ల గుండెల నిండా నింపగానే పొంగిపొర్లే శాంతితో ఆనందించాను. ప్రభువా, పరలోకానికి విరోధంగా పాపం చేసాను. నీ బిడ్డననిపించుకోతగను తండ్రీ.

దేవుని జవాబుగా "నా ప్రియమైన బిడ్డా, నాకు తెలుసు. నీ బిడ్డ నన్ను రక్షకునిగా అంగీకరిచాడని తగినవాడిగా స్వీకరిస్తానమ్మా. నేను ప్రేమించుటలో గొప్ప ఔదార్యాన్ని తల్లిగా చూపగలనని మనము నమ్మదగినవారిగా వున్నప్పటికి మన రక్షకుడు నమ్మదగిన దేవుడైయున్నాడు.

మనల్ని మనము సిలువలో మేకుకుకొట్టుకొని నేరభావన పొందుటకే క్రీస్తు సిలువలో వ్రేలాడాడు. మనకై మరణించాడు. యీ క్షమనిచ్చుటకే. దేవుడు మన గతాన్ని మార్చుతాడా జరింగేదే జరిగిపోయింది. దానిని ఏమీ చేయలేము. దేవుడు గతాన్ని

మార్చి సిలువలో ఆ పాపాన్ని క్షమించగలడు.

1యోహాను 2 :1 అందుకే మన మధ్య మధ్యవర్తిగా క్రీస్తే నిలిచి మన కొరకై మన పాపాలకై విజ్ఞాపనచేయు ప్రేమను చూపే క్రీస్తు మనకున్నారు. మనము ధన్యులము యెహోవా దేవుడుగాగల జనులు ధన్యులు. విలువైన ఆభరణాలలో రాళ్ళనుపయోగించక ముందు కళా విహీనంగా ఉండినప్పుడా కళాకారుడు తన చేతిలో దానిని మంచి రంగునిచ్చి మెరుగులిచ్చి ఆభరణంలో పొదిగి వింతైన అందంగా మార్చిన రీతిగా మన జీవితాన్ని మన రక్షకుడు క్రీస్తు చేయగలడు. ఆయన ప్రేమ విలువనిస్తుంది. ఆయన చేతిలో మారకముందు దాగినదాని విలువను బహిరంగం చేయగలరు. మనమేమో పనికిరానివారమని తక్కువగా భావించుకొని సిగ్గుతో బాధతో నేరభావనలతో కృంగినవారమైన మనల్ని విలువైన పాత్రగా పొంగిపొరలేపాత్రగ సాక్షిగా చేయగలరు. అనేకులముందు రాజులుగా యాజకులుగా మార్చి క్రీస్తు అనుచరులుగా ప్రశస్తమైన జీవితాన్నిచ్చి ఘనపరచ నేర్పు మన క్రీస్తు భరితంచిన సిలువ చేయగలదు. నమ్మినవారంతా పొందగలరు అట్టి ధన్యత.

నేను పొందిన అనేక బహుమతులలో ఒక ఎర్ర పళ్ళెంపై మంచి మాట ఉంది. You are Special to day యీ దినం నీవు ప్రత్యేకత కల్గియున్నావు. గతంలో కొందరు గొప్ప ఆధిక్యత గౌరవ పురస్కారాలు అందుకోగలవారికి యీ రంగు ప్లేటులో విందులో భోజనము పెట్టారు. అది మదర్స్ డే గాని పుట్టిన రోజుగానీ, మరేదైనా ప్రాముఖ్యమైన రోజు కాకపోవచ్చు ప్రతిదినం విలువైనదే.

కీర్తన 118:24 యిది యెహోవా నిర్ణయించిన దినము మనము ఉత్సహించి సంతోషించి ఆనందించగలము. నీతి వస్త్రాన్ని ఉల్లాస వస్త్రాన్ని ధరించగల సమర్థుడు మన క్రీస్తే ఆయనను బట్టి క్షమపొంది మహిమలో పాల్గొను నిరీక్షణగల వారమగుదుము.

మనకున్న జీవితం చాలా స్వల్పమైనది నేరభావనతో నిర్లక్షం చేస్తూ బెంగతో గడపరాదు. క్షమను స్వీకరించి ఆనందంతో సాగిపో సోదరా, సోదరీ యిదే నా సందేశం. నా హృదయంలో చిన్న బాధలు, బెంగలు, దాగిన మురికివలె నున్నాయి.

కొన్ని క్షమించ రాని పాపాలు, పగ, కోపం కరుకుమాటలు దాగి అసహానాన్ని కల్గిస్తాయి. మూలల్లో దాగిన మలినాలు, గర్వమనే సాలిగూళ్ళు యివన్నీ పరిశుద్ధ పర్చగలకర్త ప్రవాహాన్ని మనలో ప్రవహింపనీయాలి. హిమముకంటె తెల్లగా శుద్ధిచేయగల శక్తి క్రీస్తుకే వుంది.

రోమా 8:1 యేసుక్రీస్తునందున్న వారికి ఏ శిక్షావిధిలేదు. కొన్ని భావాలు క్రొత్త జీవితంలో నియమాలు ఆకర్షణీయమైనవి. ప్రతివ్యక్తి తెలిసికోగల సత్యాలు.

1. మారుమనస్సు పొందాలి
2. దేవుని  క్షమను స్వీకరించాలి
3. సులభంగా తేలిగ్గా యితరులను క్షమించాలి
4. నీ పొరపాట్లనుండే మంచి నేర్చుకో
5. నీ బలహీనతలు శక్తివంతంగా మార్చుకో
6. మార్పు చేయలేని పరిస్థితులను దేవుని సహాయంతో సుందరంగా మార్చుకో
7. నీ గతాన్ని వెనక్కు నెట్టివేయి
8. లెమ్ము తేజరిల్లుము తిరిగి ఆరంభించు

ప్రతి స్త్రీ గ్రహించవలసిన సత్యాలు. మంచి స్త్రీగా పరిపూర్ణతలో నిలిస్తే తన భర్త అంత పరిపూర్ణుడుగా లేకపోయినా ప్రేమతో స్వీకరించగలదు.

బాల్యంలో స్త్రీ ప్రేమ భద్రత ఆశిస్తుంది. మరికొంత కాలంలో సరదాగా ఉండాలని అభిలాష కల్గియుంటుంది. యుక్త వయస్సులో రోమాన్స్ ప్రేమలో పడాలని వుంటుంది. ఆ తర్వాత అందరూ పొగడాలని వుంటుంది. 40 సంవత్సరాల వయస్సులో సానుభూతి, 50 సంవత్సరాల వయస్సులో డబ్బు ఆశిస్తుంది. ఆ తర్వాత వృద్ధాప్యంలో అందరూ తనను అలింగనము చేస్తూ ప్రేమించాలని తపిస్తుంది. జీవిత మంతా సమస్యలు

తప్పవు. సవాళ్ళను ఎదుర్కొని విజేతలము కావాలి.

# అధ్యాయము - 7

# వృద్ధాప్య భావాలు

వృద్ధాప్యంలో ముఖంలో మడతలు బాధిస్తాయా?

జీవితము బాధకరమైనదే. వృద్ధాప్యం తర్వాత ఏముంటుంది? మరణమేనా? ఆ తర్వాత నిత్యత్వంలో నివసించుటయేకదా! యీ లోకం విరమించుటతోనే ఘనమైన సన్మానం ముందుంటుంది. స్టెఫను మరణించినప్పుడు క్రీస్తు లేచి ఆహ్వానించాడు కదా! ఈ లోకంలో గుర్తింపు, ఘనత లేకపోవచ్చు గానీ మహా శ్రమలు పడిన వారు వీరే, గొర్రెపిల్లలరక్తంలో తెల్లగా వస్త్రాలు ఉతుక్కున్నారని గుర్తింపు వుంటుంది. ఈ లోకంలో బాధ, సమస్యలు, ఎయిడ్స్ రోగాలు విడాకులు, నేరాలు, పాపము యివన్నీ ఎదుర్కుంటూనే వుంటాము. కానీ క్రైస్తవులకు మాత్రం పరలోకం అనే నిరీక్షణ స్థలముంది. యిహలోక జీవితము శూన్యమైనదే గానీ నిత్యత్వము విలువలతో నిండిన నిత్యానందం బిల్లీగ్రెహెంగారు వారి రచనలలో వ్రాసారు. "Facing death and life here after" అనే పుస్తకంలో మరణాన్ని ఎదుర్కొనుట, ఆ తర్వాత గొప్ప జీవితం నిత్యత్వం ఉంది. ఈ జీవితము కేవలము యాత్రా సమయము. మరణాన్ని క్రైస్తవుడు ఆనందంగా ఎదుర్కోవాలి విజేతలుగా ధైర్యంగా నిలిచి కనిపెట్టాలి. కొన్నిసార్లు శారీరకంగా స్వస్థత లభించకపోవచ్చు. ఆత్మీయ స్వస్థతలో పవిత్రులను చేసి ఘనంగా పరలోకంలో ఆహ్వానం అందుకోగలము. Eat right, stay fit you will die any way సరిగ్గ తినాలి, ఆరోగ్యంగా ఉండాలి ఎలాగు మరణం తప్పదు కదా, ధైర్యంగా ఉండాలి.

ప్రతి వృద్ధునిలో పసివాని మనస్సు దాగి ఉంటుంది. ముఖమంతా ముడుతలు దాగినను నవ్వు దాగి వుంటుంది. “ప్రభువా, నన్ను నేను గ్రహించేకన్నా నీవేనన్ను బాగ ఎరిగి యున్నావు. నేను మరింత వృద్ధాప్యం ఎదుర్కోగలను. ఎక్కువ మాట్లాడి యితరులకు విసిగించకుండా భద్రపరచు ప్రతి సందర్భంలో ఏదో మాట్లాడాలనే ఆశను తీసివేయి యితరులు విసుక్కుంటారని గ్రహించే మనసీయండి. అందరి విషయాల్లో

జోక్యం చేసికోకుండా కాపాడు. యితరుల బాధల్ని వినే చెవులనీయండి. ప్రతిదీ ఓర్పుతో భరించి నా నోరు మూసుకోగల కృపనీయండి. నా బాధల్ని నేనే భరించే సమర్ధత నీయండి. నా పొరపాట్లు నేను గ్రహించి సరిచేసికోగల సమర్ధతనీయండి. నన్ను యితరులు గౌరవించే స్త్రీగా మలచండి. సరియైన విజ్ఞాపనతో మంచి ఆత్మీయ పరిణత నందించేకొద్ది స్నేహితులతో ఆనందంగా జీవించి మరణం గూర్చిన ఆలోచనలు నాకు భయం కల్గించకుండా నీ సన్నిధి ప్రశాంతంగా చేరే ధైర్యాన్ని ప్రసాదించండి. ఆమెన్.

అందుకే భోజనం తర్వాత తీపి తింటాము. ముందే తీపి తినేసెయ్యాలి ఎందుకంటే ఎదుర్కొనే జీవితం స్థిరమైనదే కదా! నీవు నవ్వడం ఆపవద్దు నవ్వడం ఆపేస్తే వృద్ధాప్యం ఆవరిస్తుంది. నవ్వేస్తే నీ మనస్సులో యవ్వనాన్ని అనుభవిస్తావు. ముదిమి వచ్చువరకు ఎత్తుకొనేవాడు మన దేవుడని నమ్మాలి. వృద్ధాప్యంలో కూడా నమ్మకంగా శ్రద్ధగా దేవుని సేవ చేయాలి. ప్రతిఫలము దేవుడిస్తారని నమ్మాలి.

రోమా 8:38 దేవుని ప్రేమనుండి ఏదీ వేరుచేయదని నమ్మాలి. యితరులను ఉజ్జీవపర్చి ఉత్సాహభరితులను చేయువారు వారికే మేలు చేసికున్నవారు కాగలరు. యితరులను ప్రేమించుట కెన్నో అనుభవాలున్నాయి. మంచి ఇమెయిల్ ఒక ఫోనుకాల్, ఒక మంచి మాట ఒక ఆప్యాయతతో కూడిన ఆలింగన యీరీతిగా ఆదరణ సంపాదించ వచ్చు. నీ విచ్చే ప్రేమద్వారా నీవు ప్రేమను పొందగలవు.

2కొరింథి 1:4 "దేవుడు మిమ్మును ఏ ఆదరణతో ఆదరించుచున్నాడో ఆ ఆదరణతో ఎట్టి శ్రమలో నున్న వారినైనను ఆదరించుటకు శక్తిగల వారమగునట్లు మిమ్ములను ఆదరించుచున్నాడు.

యాకోబు 2:16 "మీలో ఎవరైనా శరీరమునకు కావలసినవి యివ్వక సమాధానముగా వెళ్ళుడి చలికాచుకొనుడి, తృప్తి పొందుడని చెప్పినయెడల ఏమి ప్రయోజనము? వట్టి కబుర్లు కట్టిపెట్టి క్రియాత్మకమైన ప్రేమ చూపించాలి. ఒకసారి

నేను జైలులో నున్న స్త్రీలతో ప్రసంగించుటకు వెళ్ళాను. మా నాన్న పాస్టరుగా ఉన్న రోజుల్లో అనుభవాలు గుర్తున్నాయి. మొదటి వరుసలో నున్న స్త్రీలు నీలి వస్త్రాలు ధరించారు. వారు పెద్దనేరస్తులు కారు. వెనుకన్ను వారికి పోలీసు కాపలావుంది. వారిని చూస్తే చాలా విచారం కల్గింది.

నా యిద్దరి బిడ్డలు స్టీవ్ టిమ్ మరణాలు, నా భర్త కారు ప్రమాదము, మూడవ కుమారుని పాపజీవితము యివన్నీ నా సాక్షాలు వారితో ముచ్చటించి నా మనస్సు విప్పి ఎంతో ఆహ్లాదంగా మాట్లాడి వారిని ఆనందపర్చాను. నేను చెప్పిన మాటల్లో ఒక తల్లిగ ఈ లోకంలో జీవించడమంటే యావజ్జీవ ఖైదీగా యింటికి పరిమితమై బ్రతకడమే అన్నాను. విడుదల ఉండదుకదా! తప్పు చెప్పానా? అని తలంచాను మనకున్నది ఒకే జీవితము ఎన్ని రాత్రులు ఉదయం కోసం ఎదురుచూడడం, ఎన్నో ఆస్పత్రిల్తో వ్యాధితో గడిపే దిగులు రోజులు స్వస్థతకై ఎదురుచూడడం ప్రతిగుండెల్లో ఎన్నో తుఫాను భీభత్సాలు భయాన్ని కల్గించిన రోజులు ప్రతి స్త్రీకి తప్పవు. ఇవన్నీ జైలు స్త్రీలతో మాట్లాడిన తర్వాత ఏరీతిగా అంగీకరిస్తారో భయం కల్గింది.

వారు నవ్వులు, విసిరిన ముద్దులు నాకు ఆహ్లాదం కల్గించాయి. జైలు అధికారులు చాలా ప్రశంసించారు. ఎందరో వారి జీవితాలు క్రీస్తును అంగీకరించే యున్నారు. అద్భుతమైన మార్పు చూచాను అది దేవుని కృప నాకు ఎదురయ్యే బాధతో నిండిన స్త్రీలను ఆలింగనం చేసికొని ప్రేమించుట కారంభించాను. చాలా యిష్టం నాకది మౌనంగా నేను నిన్ను ప్రేమిస్తున్నానని తెల్పగలదు. అది పసిపిల్లల బాధను నివారిస్తుంది. అది ఆనందాన్ని పెంచుతుంది. అందుకే మనకు దేవుడు రెండు చేతులనిచ్చారు. అది తల్లిదండ్రులకు తోబుట్టువులకు స్నేహితులకు పెంపుడు జంతువులకు ప్రేమను వ్యక్తపర్చుటకు వుపయోగించేది. అందుకే నీ చేతులు విశాలంగా చాపుటకు త్వరపడు దేవుడు చాచే చేతులను ఆత్మీయ నేత్రాలతో చూడు. ఆలింగనంతో ఆత్మీయత ఆప్యాయత నిండి వుంటుంది ప్రయత్నించి చూడు.

# అధ్యాయము -8
# పోగొట్టుకొన్న కుమారుడు దొరుకుట

నేను పోగొట్టుకున్న కుమారుడు తిరిగి రావడం ఆనందం కల్గించింది. నా మూడవ కుమారుడు హోమోసెక్స్ పాపంతో యిల్లువదలి వెళ్ళిపోయిన కొన్ని సంవత్సరాలకు తిరిగి ఇల్లు చేరాడు. తప్పిపోయిన కుమారుని కథలో తండ్రివలె చేతులు చాచి అవధులులేని ప్రేమతో కనిపెట్టసాగాను. అది 1986 సంవత్సరము ఆ రోజుల్లో అమెరికాలో కాలిఫోర్నియాలో నున్నాము. మీటింగులో ప్రసంగించి యిల్లు చేరే ప్రయత్నంలో ఉన్నాము. నన్ను మదర్స్‌డే ప్రసంగానికి ఆహ్వానించారు. గత 5 సంవత్సరాలుగా నా కుమారుని స్వరం నేను వినలేదు. అతని జ్ఞాపకాలు దూరమయ్యాయి. ఏ తల్లి తన బిడ్డను మరచును? మరచినా తండ్రియైన దేవుడు మరచునా? ఎందుకో అతని తలంపులతో నుండగా ఫోను మ్రోగింది. అది నా బిడ్డ లారీ నుండని తెలిసింది.

అమ్మా! ఎంత తీయని పిలుపు! అమ్మ అన్నది ఒక తీయిన మాట ఎన్నో రోజుల తర్వాత ఆ స్వరంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాను. అమ్మా, నేను వస్తున్నాను. నేనే నీకు మదర్స్‌డే బహుమతి అన్నాడు. నా యిద్దరి బిడ్డలకు అమ్మగా నేను లేను. నాకు వారి స్వరం వినే యోగం లేదు. కుమారులను పోగొట్టుకున్న తల్లి బాధ వారి స్వరం ఆమె మరణం వరకు యిక వినలేనన్న సత్యం గుండెల్లో కత్తి దూసుకుపోయి రక్తధారలు లోపల కారిన భావం వుంటుందని నేను గ్రహించగలను.

ఎందుకీ రీతిగా వస్తున్నాడు? తన పాప జీవితానికి ఫలంగ ఎయిడ్స్ వచ్చిందని చెప్పదలిచాడా? లేదా రక్షణానుభవంతో పశ్చాత్తాపంతో వస్తున్నాని తెల్పగలడా? నా మనస్సు ఒక్క సారిగ ఉలిక్కిపడింది. నా కెందుకింత ఆందోళన కల్గుతుంది? అని కాస్త నెమ్మది కల్గింది. వెంటనే మాట్లాడాను "సరే లారీ, నేను చాలా త్వరపడి ప్రయాణము చేయవలసి ఉంది బాబు. ఒక మదర్స్ డే మీటింగులో మాట్లాడాలి. నాన్నకు ఫోనిస్తానుండు" అన్నాను.

ఎంతో కాలంగా ఆ రాకకోసం ఎదురుచూచిన నేను ఎంతో నిర్లిప్తంగా మరొక

మీటింగు విషయాలు చెప్పుచున్నానేమిటి? అని ప్రశ్నించుకున్నాను.

"సరే, లారీ, తప్పక త్వరగా యింటికి వచ్చేసెయ్యి. నేను మౌనంగా తలవంచి ప్రార్థించసాగాను. కాసేపటిలో తలుపు తట్టిన శబ్దం విన్పించింది. సరిగ్గా ఆప్యాయంగా పిలిచిన అమ్మా అన్న స్వరం విని పూర్తిగా 11 సుదీర్ఘ సంవత్సరాలు పూర్తయ్యాయి. దేవుడు మనలను మరిచి పోజాలడు సుమా వెంటనే కళ్ళు పెద్దవి చేసి తేరిచూచాను. ఒక్కసారిగా ఎగిరి గంతులు వేసాను. నా ముందు ఎత్తుగా బొద్దుగా అందంగా నవ్వుతూ నిలిచాడు నా ప్రియమైన లారీ. తన చేతిలో ఏ బహుమతీలేదు. తనే అందమైన బహుమతే కదా! కొంచెము నిరుత్సాహం కల్గింది. అతని కండ్లలో నీరు నిండివున్నాయి. గొంతు దుఃఖంతో పూడిపోయింది. తీయని గొంతుతో మాట్లాడసాగాడు.

"అమ్మా, నాన్న, నేను మీతో ప్రీతిగా మాట్లాడి 11 సంవత్సరాలయ్యింది కదా! మా గుండెల్లో బాధ కల్గిస్తూ, యిల్లు దాటి మిమ్ములను ఎంతో దుఃఖపరిచాను. ఆ జీవితంలో గొప్పమార్పు నాలో ఆ దేవుడిచ్చారు. నేను మారుమనస్సు పొందాను గత వారంలో నా స్నేహితునితో ఉజ్జీవ సభలో పాల్గొన్నాను. క్రీస్తు ప్రేమను కనుగొన్నాను హల్లెలూయ.

అమ్మా, నా జీవిత విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. నా గత పాపాలు చాలా హీనమైనవి. ఆ జ్ఞాపకాలన్నీ మంటల్లో కాల్చివేసాను. నేను గతంలో పాపాలకు బానిసగా నున్నాను. నేనిప్పుడు క్రీస్తు రక్తంలో కడుగబడి పవిత్రుడనయ్యాను. నీవు కోరే బిడ్డగా మారాను. యిదేనా క్రొత్త జీవితం నీకు మదర్స్ డే బహుమతిగా యిస్తానన్నాను కదా! అంటూ ఆప్యాయంగా రెండు చేతులతో నన్ను ఆలింగనము చేసికొని తన భుజాన్ని నా గుండెల్లో దాచుకున్నాడు. ఎంతగొప్ప బహుమతి దేవుడు నాకిచ్చాడు!

నేను నా దేవుని సేవించుటతో ఏనాడూ నిర్లక్షము కనుపరచలేదు. నన్ను నా ప్రేమను నా భక్తిని ప్రభువు గుర్తుంచుకొని యీ లోకంలోనే ప్రతిఫలం యిచ్చారు. నా బిడ్డతో పాటు అతని స్నేహితుడు కూడా క్రీస్తును నమ్మి బాప్తీస్మం తీసుకున్నాడు. గొప్ప అలలవలె ఆనందము నన్ను ముంచేసింది. ప్రతి ఎముకలోనుండి సత్తువ క్రొత్త బలంతో నిలిచిందని భావించాను.

యేసు మన హృదయంలోకి వస్తే స్తుతులను బట్టి కల్గు సంతోషము మన ఆత్మలోనికి వస్తుంది. హృదయము ఉప్పొంగుతుంది. గొర్రెపిల్లవలె గంతులు వేయగలం కదా! దైవ సన్నిధిలో ఆనందం అణిచివేయవద్దని దావీదు తెల్పాడు. కొండలారా, గుట్టలారా గంతులు వేయండి. యిదే ఆ ఆనందమని నమ్మాను నా లోయానుభవం నిరీక్షణతో ఫలించాయి.

సామెతలు 11:21 నీతిమంతుల సంతానము విడిపించబడును నాకీ వాగ్దానము నెరవేరింది. హోషెయా 2:15 ఆకోరు శ్రమలోయ నిరీక్షణ ద్వారంగా మారింది.

ఆ రోజు నా ప్రసంగంలో మదర్స్‌డే సంతోషం ఉరకలు వేసే ఉత్సాహంతో అందించగా శ్రోతలు ఉత్తేజాన్ని పొందారు. 1975 నుండి 1986 వరకు నా గుండెల్లో వేదిక చూచిన ప్రభువు నాకు జవాబిచ్చారు. నా కుమారుడు బైబీలు విసరివేసి, నీవు నాకు వద్దని వెళ్ళిన వాడా నీవే నాకు కావాలి. నేనే నీకు బహుమతి క్రీస్తు నా జీవితం మార్చాడు. ఈ సాక్షము ఎంతగొప్పది! ఆ రోజు నా ప్రసంగంలో కన్నీరు నవ్వులు, కేరింతలు నేనెన్నడూ చూడలేదు. ప్రతి తల్లీ నాతో ఆనందించింది.

లారీ ఆ నెల ఉత్తరంలో తన సాక్ష్యాన్ని వివరించాడు. అతని మాటలు ప్రచురించాను. SPATULA మినిస్ట్రీలో యీ అనుభవం మైలురాయిగా చరిత్రలో నిలి- చింది. ప్రభువునందు ప్రియులారా, నా తల్లితో పాటు మీరంతా నా కోసం ప్రార్థించారు. నీవు నమ్మకంగా నా పట్ల చూపిన ప్రేమకై వందనాలు. నాలో గణనీయమైన ఈ మార్పునుబట్టి మీ కందరికీ ఆశ్చర్యం కల్గిస్తుంది. యూత్‌సెమినార్‌కు వెళ్ళిన తర్వాత (Bill Gothard) బిల్ అనే భక్తుడు క్రీస్తులో విజేతలుగా వుండగలమని ఎంత పాపి అయినా, అపవిత్రత నుండి బాగుచేయగల శక్తి క్రీస్తుకుందని నా జీవితమే ప్రత్యక్ష సాక్ష్యము. నన్ను నేను తిరిగి పునరుద్దీకరించిన రక్షణానుభవంలో కొద్దికాలంలో ఎంతో మార్పు చూచాను. యిదంతా దేవుని కృపకై నిజమైన కృతజ్ఞతో నిండివున్నాను. నేనిక నుండి క్రీస్తు కొరకై జీవిస్తానని ఆయనతో నిబంధన చేసికున్నాను. నా జీవితం ప్రభువు కొరకే అంకితమిచ్చాను. నేను గతంలో ఎన్నో స్థలాల్లో ప్రసంగాలు చేసిన ప్రాంతాల్లో దైవ జనులనుండి ప్రియ తోటి స్నేహితుల నుండి నాకు ప్రశంసల పరంపరంగా సంతోషము తెలియజేస్తూ సందేశాలు పంపారు. ప్రముఖ దైవజనుడైన డాక్టరు జేమ్స్‌డబ్‌సన్ గారు

అభినందనలు వ్రాసారు. ముఖ్యమైన పత్రికల వారు నా కుమారుని రాకను గూర్చి వార్తగా ప్రచురించారు.

Focus on family అనే రేడియోలో నా సాక్షం కొరకు కోరారు. నా సాక్ష్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రచురించారు. నా కుమారుడు కూడా నాతో కలిసి సాక్షము తెలిపాడు. అనేక ప్రసారారల్లో అనేకులు విన్నారు. మా బంధము తిరిగి స్థిరపడింది. క్షమాపణలో గొప్ప శాంతి దాగిఉంది. అది గొప్ప అనుభవం అని నా కుమారుడు ఒప్పుకున్నాడు. నా జీవితంలో నేను పూర్తిగా ఆధారపడినది బైబీలు వాక్యము మాత్రమే.

కీర్తనలు 34:18 "మహాసమాజంలో నేను నిన్ను స్తుతించెదను. మహాజనులలో నిన్ను స్తుతించెదను. ఈ వాక్యం నా పట్ల నెరవేరింది. ప్రతి ఒక్కరికి కొన్ని అపజయాలు తప్పవు. అపజయంతో నలిగిపోయిన వారిని విజేతలుగా మార్చేది దైవశక్తి. గత పాప జ్ఞాపకాలలో నుండి సంపూర్ణ విడుదల పొందు ధన్యత క్రైస్తవ విశ్వాసంలో క్రీస్తు అపారశక్తి మాత్రమే. ప్రతి పాపిని క్రీస్తు రక్షించి తిరిగి చేర్చుకొంటారు. నా సాక్ష్యమునకు బలము కల్గింది. మరింత సమర్ధతతో నేను అతి ఆనందంగా నా జీవితంలో నా ప్రసంగ వేదికపై గొప్ప సందేశాన్నందించే ధన్యత లభించింది.

ప్రతి తల్లిదండ్రులు గ్రహించవలసిన సత్యమేమనగా, ప్రపంచానికి తెల్పేదేమనగా, దేవుడు యిచ్చేది గొప్ప విడుదల మాత్రమే. మరణం కాదు. మరణాన్ని జయించిన క్రీస్తు మనల్ని కూడ విజేతలుగా మార్చగలరు. నా కుమారునితో సాక్ష్యముతో పాటు ఇంటర్యూ వివరాలు ప్రచురించినప్పుడు అతని జీవితంలో మార్పును గూర్చి ప్రశ్నించారు.

"నేను గతంలో అశాంతితో నున్నాను. క్రీస్తు నన్ను రక్షించారు. నా హృదయము క్రీస్తు ప్రేమతో నిండివుంది. ఇతరులందరకూ క్రీస్తు ప్రేమను ప్రకటించాలి. ప్రతి దినము క్రీస్తును గూర్చి సాక్షమివ్వాలని ఆయన నా చేయిపట్టి కర్తవ్యాన్ని బోధించి చేయి పట్టిన క్రీస్తు అంతమువరకు నన్ను సంరక్షిస్తారని నా నిరీక్షణ. నాకిప్పుడు భవిష్యత్తు ఎదుర్కొనే భయము లేదు. చెప్పనశక్యమైన ఆనందం నాలో నిండింది. నన్నీ స్థితికి నడిపించిన క్రీస్తును ప్రార్థించిన నా తల్లి దండ్రులిద్దరికీ నేనెంతో ఋణపడి యున్నాను.

ఏది ఉత్తమమో ప్రభువే నాకు బోధిస్తారు.

ఆయనను నా జీవితాంతము స్తుతి చెల్లిస్తూ నా పాపమునకు ప్రాయశ్చిత్తంగా ఆయన పాదాలపై పడి ఆరాధించగలను. నేను పొందిన యీ అనుభవంలో అనేక తల్లి దండ్రులకు ప్రత్యేక నిరీక్షణ నివ్వగలదని నా నమ్మకము ఈ సొరంగ ప్రయాణమనే జీవిత పయనంలో అంతంలో గొప్ప వెలుగుంటుంది. అది గుహలో ప్రయాణం కానేరదు గొప్ప అనుభవం!

ఈ నూతన అనుభవమే నాకు నూతన శక్తినిచ్చింది. మా సాక్ష్యము ఎందరో చదివారు. ఎందరో విన్నారు. ఎన్నో విలువైన జవాబులు విని దేవుని స్తుతిస్తున్నాను. ఒక తల్లి తన బిడ్డల జీవితాల్లో పాపంతో జీవిస్తుండగా, యీ సాక్ష్యము ద్వారా క్రీస్తును రక్షకునిగా అంగీకరించారట. పాపంతో జీవించు వారికి అవధులు లేని ప్రేమ చూపాలని ప్రతి తల్లి దండ్రులకు సలహానిస్తాను. నిరుత్సాహంతో వారిని దూరం చేసుకోరాదు.

ప్రభువు పాదాల నాశ్రయించినప్పుడు తగిన సమయంలో దేవుడే జవాబిస్తారు. పసితనంలో బిడ్డలను దుప్పటితో కప్పుతాము. కాని జీవితంలో ప్రార్థనలతో వారిని కప్పాలి. ప్రతి క్రైస్తవునికి నిరీక్షణ ఉండాలి అది ఏనాడూ విడిచిపెట్టరాదు. నీ బిడ్డ తిరిగి పాప జీవితము కోరుకుంటే ఏమి చేస్తావు? అని కొందరు ప్రశ్నించారు. నాకు దేవునిపై ప్రగాఢ విశ్వాసముంది. నా కుమారుని నిజాయితీగల సాక్ష్యంపై నమ్మకముంది. దేవుని కృపలను తలపోసికొని మనస్సారా స్తుతించగలను. ఎడారిలో పూలు పూస్తాయి. కొండ చరియల్లో అందమైన పూలుంటాయి. దేవుడు ఎండిన జీవితాల్ని పండించగలడు, పుష్పించగలడు. ఎట్టి పాపికైనా మార్పు యివ్వగల శక్తి నా రక్షకునికి ఉందని నేను సాక్ష్యమిస్తాను.

ప్రేమామయుడయిన క్రీస్తుకు నీ బాధల్ని, విచారాల్ని, నేరభావాల్ని నీ కన్నీళ్ళు, నీ గుండె కోతల్ని ఆయన పాదాలముందుంచాలి. అన్నీ ఆయనే చూచుకుంటారు. ఆయన సమస్తాన్ని మార్చగల శక్తిమంతుడు. ఈ బాధల లోయల్లోనే మంచి ఎరువుంటుంది. విలువైన పుష్పాలు వికసిస్తాయి. యినుముతో చేసిన కిరీటం మంటల్ని తాకి బంగారు కిరీటంగా మహిమ కిరీటంగా మారుతుంది. నీవు చేయలేని కష్టమైన మార్పులన్నీ దేవునికే అప్పగించాలి. విజయవంతంగా ముగించే రక్షకుడు మనకున్నాడు. ఎన్నడైనా